WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శనివారం మే 17, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 240 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ఆపరేషన్ సింధూర్‌తో భారత్ శక్తి చాటాం

*ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం చేశాం : కేంద్ర హోం మంత్రి అమిత్ షా*

వివరాలు 2లో..

# రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్



- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

**హైదరాబాద్, (నినాదం):** వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పో ల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్ లో సోలా ర్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరి నట్లు అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన

▸▸తరువాయి 2లో



వివరాలు 2లో..

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

- అసలు సినిమా చూస్తామంటే చూపిస్తాం
- ఉగ్రవాదాన్ని ఆపకపోతే తడాఖా చూపుతాం
- మరోమారు పాక్‌కు రాజ్‌నాథ్ ఘాటు హెచ్చరిక
- భుజ్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన రక్షణ మంత్రి

***దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్తాన్‌కు మాస్ వార్నింగ్ ఇచ్చారు. పాక్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆపరేషన్ సింధూర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు.***

**భుజ్, (నినాదం):** ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు చూసిందంతా ఓ ట్రైలర్ మాత్రమేనని అన్నారు. శుక్రవారం భుజ్ ఏయిర్ బేస్‌లో రాజ్‌నాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ అధికారులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ..' ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పటి వరకు చూసిందంతా ట్రైలర్ మాత్రమే. సరైన సమయం వచ్చినపుడు ప్రపంచం మొత్తానికి పూర్తి సినిమా చూపిస్తాం. పాకిస్తాన్‌ను ఇప్పుడు ప్రొబేషన్ పీరియడ్‌లో పెట్టాము. పాక్ తన బుద్ధి మార్చుకుంటే పర్లేదు. లేకపోతే కఠినమైన శిక్షలు వేస్తాం' అని అన్నారు. ఏయిర్‌ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఏయిర్‌ఫోర్స్ అధికారుల పని తీరును పొగడటానికి తనకు మాటలు సరిపోవటం లేదన్నారు. యావత్ దేశం తరపునుంచి మరోసారి ఏయిర్ ఫోర్స్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెరగనున్న రక్షణ బడ్జెట్

- *మరో 50వేల కోట్లు కేటాయించున్న కేంద్రం*
- *తాజా కేటాయింపులపై సన్నాహాలు?*



వివరాలు 2లో..

**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్-పాక్ ఉద్రిక్తతల వేళ రక్షణరంగం విషయంలో కేంద్ర ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమా చారం. ఆ రంగానికి రూ.50,000 కోట్ల మేర బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు చేపట్టవచ్చని తెలుస్తోంది. ఆపరేషన్ సింధూర్ నేప థ్యంలో ప్రభుత్వం ఈ దిశగా సన్నాహాలు చేస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.



## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

- *రాష్ట్రం దివాళా తీసిందన్నా... పట్టించుకోని భట్టి*
- *ఇద్దరి మధ్యా తారాస్థాయిలో విభేదాలు ఉన్నాయి*
- *బిజెఎల్‌పి నేత ఎలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు*

*రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు.*

2

## భక్తజన సందోహం... కాళేశ్వర క్షేత్రం...

- *పుష్కర స్నానాలకు తరలివస్తున్న భక్తులు*
- *భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వద్దు*
- *జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ*

పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రం సరస్వతీ పుష్కరాల సందర్భంగా భక్తజన సంద్రంగా మారింది. రెండవ రోజు శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సరస్వతీ నదిలో పుష్కర స్నానాలు ఆచరించారు.

వివరాలు 3లో..



## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం

- ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):** భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.



2

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

లిక్కర్ స్కామ్‌లో ఇద్దరు పెద్దల అరెస్ట్



2

## ఖర్గేను దళిత ప్రధాని చేస్తామని అనగలరా ?

- రాహుల్ చెబితే బిసి గణన అనడంలో అర్థం
- ఖర్గే కులగణన చేయాలని చెప్పలేదా
- రాహుల్‌నే ఎందుకు ప్రధాని చేస్తామంటున్నారు
- రేవంత్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్, (నినాదం):** బీఆర్ఎస్ పగ్గాలు దళితునికి ఇవ్వాలంటున్న రేవంత్ రెడ్డి.. ఖర్గేను ప్రధాని చేస్తామని ఎందుకు అనడం లేదని.. రాహుల్ గాంధీనే పిఎం చేస్తామని ఎందుకు అంటున్నారని

▸▸తరువాయి 2లో



## భారత్ సింధూర్ ఆపరేషన్ భేష్

- పాక్‌లో ఎక్కడైనా దాడిచేయగల సమర్థత
- అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్



2

## రక్షణ బలగాలకు ఆత్మస్థైర్యం

- ఆలయాల్లో పూజలు..సర్వమత ప్రార్థనలు
- జనసేనాని పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి (నినాదం):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి యావత్ దేశాన్ని కదిలించిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యా ణ్ తెలిపారు. జాతీయ భద్రత కోసం జనసేన ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామ ని అన్నారు. సైనిక బలగాలకు ఆధ్యాత్మిక సంఘీభావం ప్రకటిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేది కగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. ఇలాంటి సమయంలో ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మూలాలపై, వారికి సహకరిస్తున్న

▸▸తరువాయి 2లో



## దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే... అదే చివరి రోజు

జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపు

- ఆపరేషన్ సింధూర్‌తో పాక్‌కు గుణపాఠం చెప్పాం
- విజయవాడ తిరంగా ర్యాలీలో సీఎం చంద్రబాబు
- పాక్ తీరుతో భారత్ ప్రశాంతంగా ఉండలేకపోతోంది: పవన్



**విజయవాడ, (నినాదం):** తీవ్రవాదం రూపంలో ఎవరూ దేశంలో అడుగు పెట్టినా వారికదే చివరిరోజు అవుతందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హెచ్చరించారు. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతమాత కీర్తి ప్రతాపాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ చేపట్టామని చంద్రబాబునాయుడు తెలిపారు. విజయవాడలో శుక్రవారం భారీ తిరంగా ర్యాలీ జరిగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద తిరంగా ర్యాలీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, కార్యకర్తలు, విజయవాడ నగరవాసులు భారీగా పాల్గొన్నారు.

2



## కమిషన్లతో నడిచింది కెసిఆర్ ప్రభుత్వమే

**కేటీఆర్‌కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడు : మండిపడ్డ మంత్రి సీతక్క**

**హైదరాబాద్, (నినాదం):** కమిషన్లతో నడిచిన ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీది అని మంత్రి సీతక్క ఆరోపించారు. కేటీఆర్ కు అధికారం పోయాక పిచ్చోడు అయిపోయాడని ఆమె మండిపడ్డారు. శుక్రవారం నాడిక్కడ ఆమె మాట్లాడుతూ.. చెల్లి కవిత రేపో మాపో రాజీనామా చేస్తదని తెలుస్తుందని అన్నారు. కమిషన్లకి కక్కుర్తి పడ్డది కేటీఆర్.. బీఆర్ఎస్ కమిషన్ల ప్రభుత్వం అన్నారు. కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం మాది అని ఆమె అన్నారు. ఇక, సుందరి మణుల్లో ఒకరికో ఒక్క అమ్మాయి అలా చేస్తే దాన్ని ప్రభుత్వానికి అంట గట్టడం అవివేకం, దుర్మార్గం అని ఆగ్రహం వ్యక్తం చేసింది. కేటీఆర్ అబద్ధాలు చెప్పి కాలం వెల్లదిస్తున్నారు..గత ప్రభుత్వం తప్పుడు నిర్ణయాలతో భూములు మారిపోయాయని మంత్రి సీతక్క ఆరోపించారు. అయితే, ధరణిలో మోఖ మీద ఉన్న రైతులకు కాకుండా వేరే వాళ్ళకి భూములు పట్టాలు చేశారని సీతక్క అన్నారు. భూమి న్యాయంగా ఎవ్వరికి దక్కాలో వారికే దక్కేందుకు తీసుకొచ్చిందే భూ భారతి లక్ష్యం.. భూ స్వాములకు తిరిగి భూములు తీసుకోవడం కోసం ధరణి పని చేసింది.. జూన్ 2వ తేదీ నుంచి రైతుల కనీళ్లు తుడిచేది భూ భారతి అమలు చేస్తున్నాం.. ఇక, రాజకీయ జోక్యం లేకుండా



2

## ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు

- రైతులు దిగులు చెందాల్సిన పనిలేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

**రాజన్న సిరిసిల్ల(నినాదం):** తెలంగాణ ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలుకి సంబంధించి రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడైనా ఏదైనా మస్య ఉంటే తెలియచేయాలని అన్నారు. జిల్లాలోని వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో సివిల్ సప్లయ్, వరి ధాన్యం కొనుగోలుపై మంత్రులు, సీఎస్, జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో జరుగుతున్న వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



2

## రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్‌పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టుకుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సిటీలో పూర్తి భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, సెక్రటేరియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడిరచారు.

## భారత్ సిందూర్ ఆపరేషన్ భేష్

న్యూయార్క్ : ఉగ్రవాదాన్ని పోత్సహిస్తున్న పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను అమెరికా రక్షణ రంగ నిపుణుడు జాన్ స్పెన్సర్ సమర్థించారు. పాక్‌పై భారత్ దాడి, రక్షణాత్మక ఆధిపత్యాన్ని ప్రదర్శించిందన్నారు. ఈ ఆపరేషన్‌తో పాకిస్థాన్‌లోని ఏ ప్రదేశంలోనైనా ఎప్పుడైనా దాడి చేయగలమన్న సందేశాన్ని దాయాదికి పంపిందన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడేకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో జాన్ స్పెన్సర్ మాట్లాడుతూ.. భారత రక్షణ వ్యవస్థలతో పోలిస్తే చైనా, పాక్ ఎయిర్ డిఫెన్స్ చాలా బలహీనమని అభిప్రాయపడ్డారు. భారత్ సామర్థం ముందు అవి ఎందుకూ పనికిరావన్నారు. 'అటు- దాడికి అవసరమైన దూకుడును, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని భారత్ చూపించింది. పాక్ డ్రోన్ దాడులు, హై-స్పీడ్ క్షిపణులను ఎదుర్కోవడంతో సహా తనను తాను విజయవంతంగా రక్షించుకోవడంలో భారత్ విజయవంతమైంది. పాక్‌ను ఎప్పుడైనా, ఎక్కడైనా దెబ్బ కొట్టగలమని నిరూపించింది. భారత్‌పై దాడికి చైనా వైమానిక రక్షణ వ్యవస్థను పాక్ ఉపయోగించింది. అవి ఘోరంగా విఫలమయ్యాయి. భారత సామర్థం ముందు అవి నిలువలేకపోయాయి. భారతదేశ అధునాతన సైనిక సామర్థ్యానికి బ్రహ్మోస్ క్షిపణి నిదర్శనం. చైనా, పాక్ వైమానిక రక్షణ వ్యవస్థలను బ్రహ్మోస్ ధ్వంసం చేసేసింది' అంటూ భారత్ సామర్థ్యాన్ని కీర్తించారు. కాగా, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్‌తో గట్టి బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. దీనికి ప్రతిదాడిగా మే 10న భారత సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని ఇస్లామాబాద్ డ్రోన్, క్షిపణి దాడులకు యత్నించింది. దీంతో భారత్ పాక్ భూభాగంలోని 11 వైమానిక స్థావరాలపై దాడి చేసింది. ఈ దాడులకు భారత్ 'బ్రహ్మోస్' క్షిపణులను వాడిరది.

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు. ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేద్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థైర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

### దేశంలోకి ఉగ్రవాదులు అడుగిడితే...

## అదే చివరి రోజు

జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీకి నగరవాసులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఆరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలకు దేశం సిద్ధమని ప్రపంచంలోని ఉగ్రవాదులకు హెచ్చరిక కావాలని సీఎం చంద్రబాబు అన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశంలో పాకిస్థాన్ వల్ల ఎప్పుడు ప్రశాంతత చూడలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారతదేశం అభివృద్ధి చెందుతుంటే పాకిస్థాన్ చూసి ఓర్వలేక పోతుందని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంత ప్రశాంతంగా ఉన్నామంటే బోర్డర్‌లో దేశాన్ని కాపాడుతున్న సైనికులతోనేనని తెలిపారు. దేశం కోసం పోరాడిన మురళీనాయక్ లాంటి సైనికులు దేశానికి నిజమైన నాయకులని చెప్పారు. చనిపోతే సైనికుడిగా దేశం కోసం పోరాడిన మురళీ నాయక్‌లాగా చనిపోవాలని అన్నారు. సెలబ్రిటీస్ నుంచి దేశభక్తి ఆశించవద్దని... సినిమా హీరోలంతా దేశాన్ని నడిపేవారు కాదని అన్నారు. వాళ్లంతా ఎంటర్-టైన్ చేసేవాళ్లు మాత్రమేనని చెప్పారు. శాంతి వచనాలు ఇక పని చేయవని అన్నారు. పాకిస్థాన్ వాళ్లు తమ దేశంలోకి వచ్చి కొడితే ... వాళ్ల సరిహద్దు దాటి వారి ఇళ్లల్లోకి వచ్చి తాము కొడతామని పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. భారతదేశానికి తమ ఐక్యమత్యాన్ని చాటేందుకు తిరంగా యాత్రకు ప్రజలు భారీగా తరలి వచ్చారని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. 2014 సంవత్సరం నుంచి సమర్థవంతమైన నాయకత్వం దేశానికి లభించిందని గుర్తుచేశారు. దేశ భద్రతకు ఆటంకం కలిగిస్తే.. ఎదురుదాడి చాలా తీవ్రంగా ఉంటు-ందని హెచ్చరించారు. ఇటీ-వల మన వాళ్లను ఉగ్రవాదులు పొట్టన పెట్టు-కున్న ఘటనకు పాకిస్థాన్‌కు జవాబు ధీటు-గా ఇచ్చామని దగ్గుబాటి పురంధేశ్వరి ఉద్ఘాటించారు. మన పౌరులపై పాకిస్థాన్ దాడులు చేస్తే.. వారి స్థావరాలను ధ్వంసం చేశాం. సరిహద్దుల్లో వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశప్రజలకు రక్షణ వలయంగా నిలబడుతున్న సైనికులకు, ప్రధాని మోదీకి సంఫీుభావంగా ఈ తిరంగా యాత్ర చేపట్టాం. ఈ యాత్రకు అందరూ స్వచ్ఛందంగా వచ్చారు. మన రాష్ట్రానికి చెందిన ముద్దుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో ధీ-టైన సమాధానం ఇచ్చారు. ఉగ్రవాదం .. చర్చలు సమాంతరంగా వెళ్లలేవు.. ఉగ్రవాదం .. వాణిజ్యం సమాంతరంగా వెళ్లకూడదని మోదీ స్పష్టంగా చెప్పారు. నీరు, రక్తం కూడా సమాంతరంగా పారలేవనే ధృడమైన అభిప్రాయాలను ప్రధాని మోదీ సందేశాన్ని పొరుగు దేశానికి ఇచ్చారు. పాకిస్థాన్ నేడు తోకముడిచి మన ప్రభుత్వానికి సింధూ జలాలను వదలాలని లేఖ రాసింది. మన దేశం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటు-న్న నేపథ్యంలో సైనికులకు అండగా ఉంటూ మన ప్రజలంతా సంఫీుభావం తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో సైనికులకు, మోదీకి ప్రజలంతా అండగా ఉండాలని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.

# ఇప్పటి వరకు ట్రైలర్ మాత్రమే చూపాం

పాకిస్తాన్ గడ్డమీద ఉన్న 9 ఉగ్రవాద స్థావరాలను మీరు ఎలా ధ్వంసం చేశారో ప్రపంచం మొత్తం చూసింది. తర్వాత కూడా వారి ఏయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. భారత్ యుద్ధ నియమాలు, టెక్నాలజీ మారిందని ప్రపంచానికి మీరు చాటి చెప్పారు. ధైర్య, సాహసాలకు ఇండియన్ ఏయిర్‌ఫోర్స్ ప్రతీకగా నిలిచింది. ఏయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్‌కు నా కృతజ్ఞతలు. అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు' అంటూ పొగడ్తల వర్షం కురిపించారు.గురువారం జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా పాకిస్తాన్‌పై ఫైర్ అయ్యారు. పాకిస్తాన్ దగ్గర ఉన్న అణు బాంబులను లాక్కోవాలని ఇంటర్ నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీకి విజ్ఞప్తి చేశారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచిపెట్టేసిందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాక్ చర్యలను భారత్ పరిశీలిస్తుందని.. తేడా వస్తే చర్యలు మరింత కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. గుజరాత్‌లోని భుజ్ వైమానిక దళ సైనికులతో సమావేశమైన కేంద్ర మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి వచ్చిన నిధులలో ఎక్కువ భాగాన్ని పాకిస్థాన్ తన దేశంలో ఉగ్రవాద మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తుందన్నారు. అప్పు చేసి మరీ దాయాది దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టు-కొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని కోరారు. భవిష్యత్తులోనూ ఆ దేశానికి ఎలాంటి సహాయం అందించొద్దని కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో పాక్‌కు భారత్ అర్ధరాత్రి ఉదయపు వెలుగు ఎలా ఉంటు-ందో చూపించిందని.. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని రాజ్‌నాథ్ అన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు. భుజ్ వైమానిక స్థావరం అనేక పాకిస్థాన్ డ్రోన్‌లను కూల్చడాన్ని ప్రస్తావిస్తూ..సైన్యాన్ని ప్రశంసించారు. 1965లోనూ పాకిస్థాన్‌పై మన విజయానికి భుజ్ సాక్షిగా నిలిచిందని గుర్తు చేశారు. ఇదిలావుంటే ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) ఆ దేశానికి మంజూరయ్యాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు నష్టపరిహారం ఇవ్వనున్నట్లు- ప్రకటించారు. భారత్ చేసిన వైమానిక దాడుల్లో 14 మంది మసూద్ కుటుబసభ్యులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని ఆ దేశ ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో కేవలం మసూద్ కుటుబానికి రూ.14 కోట్లు చెల్లించే అవకాశం ఉంది. అదనంగా భారత్ దాడుల్లో ధ్వంసమైన ఇళ్లను పునర్నిర్మిస్తామని పాక్ ప్రధాని హామీ ఇచ్చారు.

# ఖర్గేను దళిత ప్రధాని చేస్తామని అనగలరా

బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రశ్నించారు. రాహుల్ నాయకత్వంలో పని చేద్దామని రేవంత్ అంటారే తప్ప ఖర్గే నాయకత్వం గురించి మాట్లాడతారా అని అడిగారు. ఖర్గే దళితుడు కనుకనే ఆయనకు విలువ ఇవ్వడం లేదని అన్నారు. కులగణన రాహుల్ చెబితే చేశామని అంటాడు తప్ప ఖర్గే సూచనలతో అని ఎపుడైనా రేవంత్ అన్నాడా అని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు కుల గణన ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండిరచారు. తమ నేతలను బిల్లా రంగా అని సంబోధించడం ద్వారా రేవంత్ రెడ్డి సీఎం పదవి స్థాయిని తగ్గించారని ఆరోపించారు. బిల్లా రంగాల చేష్టలు రేవంత్ రెడ్డివే అని విమర్శించారు. బిల్లా రంగాల స్థాయిని కూడా రేవంత్ రెడ్డి ఎప్పుడో దాటిపోయారని.. చార్లెస్ శోభరాజ్‌ను మించిపోయారని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కొప్పుల ఈశ్వర్ మీడియాతో మాట్లాడుతూ.. పాలన చేతగాక పనికిరాని మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజకీ య పార్టీల నాయకత్వం అనేది వాటి అంతర్గత వ్యవహారమని కొప్పుల ఈశ్వర్ అన్నారు. మహేశ్ కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా మమ్మల్ని అడిగి చేశారా అని నిలదీశారు. ఆయన్ను ఎందుకు పీసీసీ అధ్యక్షుడిని చేశారు.. ఆ పదవి దళితుడికి ఎందుకు ఇవ్వలేదని మేమైనా అడిగామా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పని చేసే పార్టీ అని.. ఎవరైతే తెలంగాణ ప్రజలకు ఎక్కువ మేలు జరుగుతుందో వారినే బీఆర్ఎస్ ఎంచుకుంటు-ందని స్పష్టం చేశారు. 2014కి ముందు దళిత ముఖ్యమంత్రి అని అన్నారని.. అప్పటికీ మేం అధికారంలోకి రాలేదని.. విజయ రామారావును బీర్ఎస్ లీడర్‌గా నియమించారని గుర్తుచేశారు. వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్నిఅభివృద్ధి చేసే విజన్‌ను సిద్దం చేసుకున్న కేసీఆర్ సీఎం అయితేనే మంచిది అనుకుని పార్టీ తెలంగాణ ముక్త కంఠంతో నిర్ణయం తీసుకుందని తెలిపారు. అందుకే దళితుడు సీఎం కాలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా వచ్చిన రాష్ట్రం కనుక కేసీఆర్ తప్ప ఎవ్వరు సీఎం అయినా రాష్ట్రానికి నష్టం జరిగేదని కొప్పుల ఈశ్వర్ తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయినంక రాష్ట్ర పరిస్థితి ఏమైందో చూస్తునే ఉన్నామని అన్నారు. ఖర్గే ఏఐసీసీ డమ్మీ అధ్యక్షుడు అని.. నడిపేదంతా రాహుల్ గాంధీ అని జనానికి తెలియదా అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ జపం తప్ప ఇంకేమైనా ఉందా అని ప్రశ్నించారు. రాహుల్, ప్రియాంకలకు ఏ హోదా ఉన్నదని గత ఎన్నికల్లో డిక్లరేషన్లను వారితో రేవంత్ రెడ్డి ప్రకటింపజేశారని అడిగారు. హామీల అమలుకు తమది గ్యారంటీ అని వాళ్ళు ఎలా చెప్పారని కొప్పుల ప్రశ్నించారు.

# ఆపరేషన్ సిందూర్‌తో భారత్ శక్తి చాటాం

**న్యూఢిల్లీ, (నినాదం):** ఇటీవలి ఆపరేషన్ సిందూర్ భారతదేశపు త్రివిధ దళాల శక్తి సంపన్నతను ప్రపంచానికి చాటి చెప్పిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ప్రధాని మోడీ స్థిరమైన రాజకీయ సంకల్పం, మరోవైపు పలు కీలక సంస్థల నిర్దిష్ట ఇంటలిజెన్స్ సమాచార క్రోడీకరణ, దేశ సాయుధ బలగాల పోరాట పటిమ, ఈ మూడు అంశాలు భారత్ అంటే ఏమిటీ,మన శక్తి ఏపాటిది? అనే కీలక విషయాలను వెల్లడిరచిందని వివరించారు. దేశ రాజధానిలో శుక్రవారం అధునాతన మల్టి ఏజెన్సీ సెంటర్ ప్రారంభం తరువాతి సభలో ఆయన మాట్లాడారు. ఎప్పటికప్పుడు ఇంటలిజెన్స్ సమాచార సేకరణ , పలు సంస్థల మధ్య పంపిణీ, సముచిత సమన్వయం నిర్వహణకు ఈ కీలక కేంద్రం ఏర్పాటు జరిగింది. ఓ ధృఢమైన నాయకత్వం, గురి తప్పని సమాచార సేకరణ, నిరుపమాన దాడుల శక్తియుక్తులు ఇప్పుడు దేశాన్ని మరింత శక్తివంతం చేశాయని అమిత్ షా ఈ సందర్భంగా తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత చోటుచేసుకున్న మన అత్యంత కీలకమైన ఆపరేషన్ సిదూర ప్రధాని మోడీ చెక్కుచెదరని రాజకీయ చిత్తశుద్ధికి, మొక్కవోని ధక్షతకు నిదర్శనం అయిందని పేర్కొన్నారు.

ఇక్కడ ప్రారంభం అయిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశ ఇంటలిజెన్స్ బ్యూరో పరిధిలో పనిచేస్తుంది. 26/11 ముంబై దాడుల తరువాతి క్రమంలో దేశంలో పలు స్థాయిల నిఘా సమాచార వ్యవస్థల మధ్య సత్వర సమగ్ర రీతి సమన్వయానికి ఈ మల్టీ ఏజెన్సీ సెంటర్ ఏర్పాటు జరిగింది. సకాలంలో సమాచారం సేకరించడం తరువాతి క్రమంలో పలు సంస్థల సమన్వయంతో తీసుకోవల్సిన చర్యల గురించి ఆలోచించి తాత్సారం లేకుండా స్పందించడం ఈ ఏజెన్సీ ముఖ్య ఉద్ధేశం అన్నారు.

### కమిషన్లతో నడిచింది

## కెసిఆర్ ప్రభుత్వమే

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు.. ఐటిడిఎల పరిధిలో ఉన్న వాళ్ళకు స్పెషల్ గా ఇండ్లు ఇస్తాం.. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసమే ఇందిరమ్మ ఇండ్లు.. ప్రజా ప్రతినిధులు అర్హత లేని వారు ఉంటే చెప్పండి తొలగించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మంత్రి అన్నారు. ఈ లిస్టులో రాకపోతే తరువాత వచ్చే లిస్టులో ఉంటదని మంత్రి సీతక్క వెల్లడిరచింది. ఇక, భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడత పెంచికల్ పెట్ లో నిర్వహించడం జరుగుతుందని మంత్రి సీతక్క అన్నారు. 12 ఏళ్ల నుంచి ఎదుర్కొంటున్న చిక్కు ముడులను తీయడానికి భూ భారతి చట్టం తీసుకొచ్చాం.. కాస్తూ కాలం తీసేయడంతో రైతులు ఆత్మహత్యలు, అధికారులపై దాడులు జరిగాయి.. కేసీఆర్ మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. రాహుల్ గాంధీ కూడా ధరణిని తీసేస్తామని అన్నారు.. రైతు హక్కులు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.. పోడు చేస్తున్న రైతులకు గిరి వికాసం క్రింద సోలార్ ను అందించి భూమి సస్యశ్యామలం చేయాలని కోరారు.. ప్రతి నియోజకవర్గంలో3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం.. ఐటిడిఏ నుంచి కూడా ఆదివాసులకు అందించేందుకు చర్యలు చేపట్టాం.. ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు రైతులకు సహకరించాలి, ఎలాటి ఇబ్బందులు పెటటొదని పేర్కొన్నారు. కొత్త అడవిని కొట్టవద్దు. దాని కోసం అవగాహన కల్పిస్తామని సీతక్క చెప్పుకొచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లకు పక్కాగా ఏర్పాట్లు



రాష్ట్ర వ్యాప్తంగా సన్న వడ్లు, దొడ్డ వడ్లు కొనుగోలు చేస్తుంది అన్నారు. సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీఎస్ తో పాటు- అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ జరిగిందని పేర్కొన్నారు. అయితే, అధిక తూకం లేకుండా, ధాన్యం తరలింపుకు రవాణా ఇబ్బందులు రాకుండా.. చర్యలు తీసుకోవడంతో పాటు- పేమెంట్ ఆలస్యం కాకుండా వెంట వెంటనే రైతుల ఖాతాల్లో పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రైతులకు ఏమైనా ఇబ్బంది కలిగితే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫిర్యాదు చేయండి అని సూచించారు. కానీ, రైతులు ధాన్యాన్ని బయట అమ్ముకోవద్దు అని కోరారు. ఈసారి రికార్డు స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది.. పంట ఎండి పోయిందనే అవకాశం లేకుండా విద్యుత్ ఇబ్బందులు లేకుండా, నీటిని వాడుకుంటూ పంటలు కాపాడుకున్నాం అన్నారు. ఎందుకంటే, మాది రైతుల ప్రభుత్వం అని మంత్రి పొన్నం చెప్పుకొచ్చారు.


# పాక్ పరిస్థితే ఎపికి దాపురిస్తోంది

### ఏడాదిగా ప్రభుత్వ హనీమూన్ ముగిసింది - మాజీమంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగర్ :

ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా.. పాకిస్తాన్ అయిపోతుంది అంటూ మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు.. సంపద సృష్టిస్తామని అన్నారు కదా.. ఇప్పుడు ఏమి అయ్యిందని ప్రశ్నించారు.. ఇక, వరి ధాన్యం సేకరించడంలో ప్రభుత్వం ఫెయిల్ అని ఫైర్ అయ్యారు.. ఏడాదిగా ప్రభుత్వం హనిమూన్ చేసింది.. ఇచ్చిన ఒక మాట కూడ నిలబెట్టు-కోలేదు.. సూపర్ సిక్స్ ఏం అయ్యిందని నిలదీశారు.. అయితే, ప్రతి పక్షంగా ప్రభుత్వం మెడలు వంచి ఒత్తిడి తెస్తాం అన్నారు.. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించకపోవడానికి మీరు ఎవరు? 40 శాతం ప్రజలు మాకు ఓటు వేశారన్నారు.. మరోవైపు.. ఎక్కడ చూసిన అవినీతి కనిపిస్తుంది.. రైతుల సమస్యల పట్ల వైసీపీ క్షేత్ర స్థాయిలో పోరాటం చేస్తుంది..

జగన్ కూడా రైతులు దగ్గరకు వస్తారు.. ఆక్వా ,పొగాకు రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు. జూన్‌లోపు మండల స్థాయి, జులై లోపు మండల స్థాయి కమిటీలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం.. జూన్ 1 నుంచి 50 రోజులు లోపు ఐదు జిల్లా పార్టీ సమావేశాలు ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నాం అన్నారు బొత్స.. ఇక, సీజ్ ద షిప్ అన్నారు.. అదంతా ఆమ్యామ్యా అయిపోయిందా? అని సె-టైర్లు వేశారు.. ఒక్క గింజ కూడా బయటకు వెళ్లదు అన్నారు.. మరి ఏమైంది అని ప్రశ్నించారు. ఇక, ఎకరం 99 పైసలు ఇవ్వడం దేశంలో ఎక్కడైనా ఉందా..?పోలీసులతో ప్రభుత్వాలు నడుపుతానంటే కలకలం జరగదు.. మీరు ఏ విచారణ అయిన చేసుకోండి..



నీతి నిజాయితీగా చేసుకోండి అని సూచించారు.. ధాన్యం కొనుగోలు విషయంలో సివిల్ స్లపై మంత్రి చెప్తున్న మాటలు బూటకం అన్నారు.. జిల్లా నుంచి గెలిచి డిప్యూటీ- సీఎం అవ్వడం పవన్ కల్యాణ్ అదృష్టంగా పేర్కొన్న ఆయన.. పవన్ కల్యాణ్ రైతులు దగ్గరకి రాకపోవడం రైతులు దురదృష్టకరం అన్నారు.. మీ తాబేదారులు కి బకాయిలు ఇచ్చుకో మాకు అభ్యంతరం లేదు.. కేంద్రంలో మీ ప్రభుత్వమే ఉంది కదా.. చిత్త శుద్ధి లేదా? అని నిలదీశారు.. సో కాల్డ్ కేంద్ర మంత్రి ఉద్దానం కి ఏమి చేశాడు? అని ప్రశ్నించారు. సీపీఎస్ రద్దు అన్నారు.. ఏం అయ్యింది.. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అడుగుతున్నారు అని వ్యాఖ్యానించారు ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ..

### ఆపరేషన్ సిందూర్‌తో

## పెరగనున్న రక్షణ బడ్జెట్

ఈ ఏడాది రక్షణశాఖ కేటాయింపులు రూ.6.81 లక్షల కోట్లుగా ఉన్నాయి. తాజాగా పెంపునకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించే అవకాశాలున్నాయి. దాంతో రక్షణశాఖకు కేటాయించిన నిధులు రూ.7 లక్షల కోట్లు దాటుతాయని ఆ వర్గాలు తెలిపాయి. ఇండియన్ ఆర్మీ వరుస విజయాలు సాధించిన నేపథ్యంలో.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రక్షణ శాఖకు మరో 50 వేల కోట్ల రూపాయల నిధుల్ని కేటాయించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత భారత్ ఏ విధంగా స్పందిస్తుందా.. అని ప్రతీ భారత పౌరుడితో పాటు ప్రపంచం మొత్తం ఎంతో ఆత్రుతగా ఎదురు చూసింది. ఎవ్వరూ ఊహించని విధంగా ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది. పాకిస్తాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదులపై దాడులు చేసింది. వంద మంది ఉగ్రవాదులు ఈ దాడుల్లో చనిపోయారు. తర్వాత రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధంలో కూడా భారత్ తన సత్తా ఏంటో చూపించింది. పాకిస్తాన్‌లోని ఏయిర్‌బేస్‌లు, ఆర్మీ పోస్టులను ధ్వంసం చేసింది. 2025.. 2026 సంవత్సరానికి గాను భారత ప్రభుత్వం రక్షణ శాఖకు 6.81 లక్షల కోట్లను కేటాయించింది. గత సంవత్సరం కంటే ఇది చాలా ఎక్కువ. 2024..2025 సంవత్సరానికి గానూ కేంద్రం 6.22 కోట్లను కేటాయించింది. 2025..2026 సంవత్సరానికి ఆ నిధుల్ని 9.2 శాతం పెంచేసింది. వచ్చే బడ్జెట్.. అంటే 2026, 2027 సంవత్సరానికి గాను 6.81 లక్షల కోట్లకు మరో 50 వేల కోట్లు వచ్చి చేరే అవకాశం ఉంది. మొత్తంగా రక్షణ శాఖ బడ్జెట్ ఏకంగా 7 లక్షల కోట్లకు పైకే చేరుతుంది. ఇందుకు సంబంధించిన ఫైల్ వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందనుంది. ఏడు లక్షల కోట్ల బడ్జెట్ మొత్తాన్ని రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, ఆయుధాల కొనుగోళ్లు, ఇతర అవసరమైన వస్తువుల కొనుగోలుకు వాడనున్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రక్షణ శాఖపై ఎక్కువగా శ్రద్ధ చూపుతున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే ఏకంగా రూ. 2.29 లక్షల కోట్లను కేటాయించారు. చైనా, పాకిస్తాన్ నుంచి భద్రతా సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో రక్షణరంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరానికి కేంద్రం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రభుత్వం పెంచిన సంగతి తెలిసిందే. రూ.50వేల కోట్ల అనుబంధ బడ్జెట్‌లో నిధులను పరిశోధన, ఆయుధాలు, అవసరమైన పరికరాల కొనుగోలుకు ఉపయోగించే అవకాశాలున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో డిఫెన్స్ కేటాయింపులు రూ.2.29 లక్షల కోట్లుగా ఉన్నాయి. మొత్తం వార్షిక పద్దులో 13 శాతం రక్షణకే కేటాయించారు.

## రక్షణ బలగాలకు ఆత్మస్థయిర్యం

పాకిస్థాన్ ఆర్మీపై దాడులు చేసి ఉగ్రమూకలను అంతం చేసి తిరుగులేని ధైర్య సాహసాలను భారత బలగాలు ప్రదర్శించాయని పవన్ కల్యాణ్ చెప్పారు. భారత్‌కు రక్షణ కవచంలా నిలిచిన మన భద్రతా దళాలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న భారతదేశానికి, మన రక్షణ బలగాల రక్షణ కోసం పూజలు చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. తమిళనాడులోని దేవసేనాని సుబ్రహ్మణ్య స్వామి వారి 6 షష్ఠ షణ్ముఖ ఆలయాల్లో, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని 4 సుబ్రహ్మణ్య స్వామి ఆలయాల్లో, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ వారి ఆలయంలో, అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి ఆలయంలో, ఇతర ఆలయాలు, మసీదుల్లో, చర్చిల్లో సర్వమత ప్రార్థనలు చేస్తున్నామని వెల్లడిరచారు. ఈ క్రమంలో జనసేన నేతలకు, జనసైనికులను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. మతాలకు అతీతంగా ఈ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్న నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. భారత సార్వభౌమాధికారాన్ని కాపాడుకునేందుకు, ఉగ్రవాదాన్ని తుద ముట్టించేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా, బలంగా నిలబడుదాం, భారత దేశపు ఐక్యతను చాటి చెబుదామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

హైదరాబాద్:మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విభేదాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు. ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అను కూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖ లు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు పోతుందనే భయం రేవంత్‌కు ఉంద ని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ, ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూస్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## మద్యం కుంభకోణంలో కీలక పరిణామం

విజయవాడ, (నినాదం):రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కామ్‌లో అరెస్టులు కొనసాగుతోన్నాయి. తాజాగా ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డితోపాటు- మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డిని సిట్ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వీరిద్దరిని అరెస్ట్ చేసినట్లు సిట్ అధికారులు అధికారింగా ప్రకటించారు. వరుసగా మూడు రోజుల పాటు వీరిని సిట్ అధికారులు విచారించి... అనంతరం అరెస్ట్ చేశారు. మరోవైపు మందస్తు బెయిల్ కోసం వీరు సుప్రీంకోర్టును ఆశ్రయించి పిటిషన్ దాఖలు చేశారు. వీరి పిటిషను సుప్రీంకోర్టు డిస్మిస్ చేయడంతో.. వీరి అరెస్ట్ అనివార్యమైంది. ఈ క్రమంలో వైకాపా హయాం నాటి మద్యం కుంభకోణం కేసులో ఒకేసారి రెండు పెద్ద వికెట్లు- పడ్డాయి. సుదీర్ఘ విచారణ తర్వాత నాటి సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. 3 రోజుల పాటు- ప్రశ్నించిన సిట్ బృందం మద్యం కేసులో వీరి పాత్రపై స్పష్టత తీసుకున్న తర్వాత ఇద్దరినీ అరెస్టు చేసినట్టు సాయంత్రం ప్రకటించింది. ఉదయం నుంచి 9గంటల పాటు- ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని సిట్ విచారించింది. వీరిద్దరూ ఏ31, ఏ32 నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి మే 16 వరకు తదుపరి చర్యలు చేపట్టవద్దని ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, విచారణకు హాజరుకావాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డిని విజయవాడలోని సిట్ కార్యాలయంలో అధికారులు 3 రోజులుగా విచారించారు. వైకాపా హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణంలో.. నాటి సీఎంవో కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను ఇటీవల సిట్ నిందితులుగా చేర్చింది. ఈ కేసులో ఏ 33 నిందితుడుగా ఉన్న గోవిందప్ప మంగళవారం అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డికి సుప్రీం ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టేసింది. పిటిషనర్లకు వ్యతిరేకంగా అన్ని సాక్ష్యాలు ఉన్నాయని తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉన్నందున ముందస్తు బెయిల్ ఇవ్వలేమని పేర్కొంది. వీరికి గతంలో ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించింది. ఈ తీర్పును ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం విచారణ జరిపింది.

## Unity Small Finance Bank Limited

కార్పొరేట్ కార్యాలయము: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

### స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. చాపర్తి నరేష్ 2. చాపర్తి నర్సయ్య 3. చాపర్తి విజయ & 4. చాపర్తి సంధ్య<br>రుణ ఖాతా నంబర్: - USFBHYDLOAN000005012434<br>స్వాధీనత రకం: లాంఛనప్రాయముగా స్వాధీనత తేదీ: 14-05-2025 | డిమాండ్ నోటీసు తేదీ 10.02.2025. మొత్తం 03/02/2025 నాటికి రూ. 52,14,356.38/- (రూపాయలు యాభై రెండు లక్షలు పద్నాలుగు వేల మూడు వందల యాభై ఆరు మరియు పైసలు ముప్పై ఎనిమిది మాత్రమే) + వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. |

తనఖా పెట్టిన/సెక్యూర్డ్ ఆస్తి(లు) యొక్క వివరణ: తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరణ షెడ్యూల్-1:- సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని గ్రామ పంచాయతీ చింతలపల్లి బోర్డు పరిధిలో వరంగల్ జిల్లా, సంగెం మండలం, చింతలపల్లి రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 840.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 300.66 చ.గ.లు (లేదా) 251.38 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-31 (పాతది), 3-37 (కొత్తది) గల ఆర్.సి.సి. రూఫ్ ఇంటి ఖాళీ ప్రదేశము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: దాసరి బుచ్చయ్య ఇల్లు మరియు ఖాళీ స్థలం. పశ్చిమం: సిహెచ్. విజయ భూమి. ఉత్తరం: సిహెచ్. విజయ భూమి. దక్షిణం: 10 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు.

తనఖా పెట్టిన షెడ్యూల్ ఆస్తి యొక్క వివరణ-2: సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) అధికార పరిధి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలోని జిడబ్ల్యుఎంసి వరంగల్ రిధిలో వరంగల్ జిల్లా, గీసుగొండ మండలం, మొగిలిచెర్ల రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 268.00 చ.అ.ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా, 153.50 చ.గ.లు (లేదా) 128.34 చ.మీ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 48-2-63 పార్ట్ (పాతది), 48-2-63/1 (కొత్తది) గల ఆర్.సి.సి. రూఫ్ ఇంటి ఖాళీ ప్రదేశము గల స్థిరాస్తి యావత్తు. సరిహద్దులు (తనఖా పత్రం ప్రకారం): తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: గనిపాక బాబు ఇంటి నెం.48-2-65. ఉత్తరం: గనిపాక రాజేందర్ ఇంటి నెం.48-2-63 భాగం. దక్షిణం: 12 అడుగుల వెడల్పు రోడ్డు

తేది: 17/05/2025, ప్రదేశం: తెలంగాణ — సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



## చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీస్: చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ది యాక్ట్) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (ది సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి **60 రోజులలోగా** సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరారు. డిమాండ్ నోటీసు(ల)ను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు & సహ రుణగ్రహీత/ల పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు చెల్లించవల్సిన బకాయి మొత్తం | ఆస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం.(లు): HL02KHL000017685<br>1. శ్రీ/శ్రీమతి శ్రీరాముల అజయ్ కుమార్<br>2. శ్రీ/శ్రీమతి లింగయ్య శ్రీరాముల<br>ఇరువురి నివాసం: ఇం.నం. 1-9-35/48/49/1, ఎఫ్‌సిఐ బైపాస్, వి నగర్, ఖమ్మం, ఖమ్మం, తెలంగాణ - 507003 మరియు ప్లాట్ నెం. 12 & 13 భాగం, సర్వే నెం. 61/ఎ2/2, 61/ ఎ2/1, 61/ఎఎ2/3, 61/ఎఎ2/2, 61/ఎఎ2/1, 61/ఎ/1/4, 61/ఎ2/3 ఏదులాపురం జిపి & రెవెన్యూ యేదులాపురం, ఖమ్మం హెచ్‌పి పెట్రోల్ బంక్ ఖమ్మం - 507003. | Rs. 30,00,000/- | 13.05.2025<br>09.05.2025 నాటికి రూ. 31,37,594/- (రూపాయలు ముప్పై ఒక లక్షల ముప్పై ఏడు వేల ఐదు వందల తొంభై నాలుగు మాత్రమే) | ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, ఈదులాపురం గ్రామం వద్ద ఉన్న 220.00 చ.గ.ల విస్తీర్ణము, ప్లాట్ నెం. 12 భాగము & 13, సర్వే నెం.61/అ/1/4, 61/అ2/1, 61/అ2/2, 61/అ2/3, 61/ఆ2/1, 61/ఆ2/2, 61/ఆ2/3 లోని ఖాళీ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 21 & 20, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 12 భాగము, దక్షిణం: ప్లాట్ నెం. 13 భాగము. |
| 2 | రుణ ఖాతా నెం.(లు): HL21HBD000106936 | Rs. 35,00,000/- | 13.05.2025<br>09.05.2025 నాటికి రూ. 36,08,622/- | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ ... |
| 3 | రుణ ఖాతా నెం.(లు): HL05WGL000062684 | Rs. 20,00,000/- | 13.05.2025<br>09.05.2025 నాటికి రూ. 20,83,988/- | |
| 4 | రుణ ఖాతా నెం.(లు): HL01HBD000030619 | Rs. 30,00,000/- | 13.05.2025<br>09.05.2025 నాటికి రూ. 27,06,866/- | |
| 5 | రుణ ఖాతా నెం.(లు): HL11BIR000044254 & HL10BIR000017935 | | 13.05.2025<br>12.05.2025 నాటికి రూ. 30,93,170/- | |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏదేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.

ప్రదేశం: ఖమ్మం, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, వరంగల్, యాదాద్రి భువనగిరి, తెలంగాణ
తేది: 13.05.2025
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున



## SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

SMFG Grihashakti — Nayi Asha. Naya Vishwas.

కార్పొరేట్ కార్యాలయం : 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. రిజిస్టర్డ్ కార్యాలయం: కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లె రోడ్, పోరూర్, చెన్నై-600116, టిఎన్.


### స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు **"SMHFC"**గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు రుణ ఖాతా సం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 606139510813404<br>1) కొనుబండ రాజు తండ్రి కొనుబండ భుజంగం<br>2) కావేటి లావణ్య తండ్రి కావేటి బుచ్చయ్య<br>3) గొంది భుజంగం తండ్రి గొంది దుర్గయ్య<br>4) కొనుబండ స్వామి తండ్రి గొంది దుర్గయ్య<br>5) కొనుబండ సౌందర్య తండ్రి కొనుబండ స్వామి<br>6) మధుర వాటర్ ప్లాంట్ యజమాని కొనుబండ రాజు | తెలంగాణ రాష్ట్రం, జిల్లా మెదక్, చేగుంట గ్రామం మరియు మండలం, వార్డు నెం.8 వద్ద గల 97.22 చ.గ.లు లేదా 81.29 చ.మీ.లకు సమానమైన 875 చ.అ.ల మొత్తం బిల్టప్ ఏరియా కలిగి గ్రౌండ్ ఫ్లోర్‌తో కూడిన ఆర్‌సిసి రూఫ్ ఇంటి నెం.8-61/11, ప్లాట్ నెం.15లో సర్వే నెం.25/3, 26/1 మరియు 72/1 గల ఆస్తి యావత్తు. సరిహద్దులు : ఉత్తరం :ప్లాట్ నెం.16, దక్షిణం : ప్లాట్ నెం.14, తూర్పు : 18' వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.6. | 27.02.2025<br>08.02.2025 నాటికి రూ.15,51,811.14 (రూపాయలు పదిహేను లక్షల యాభై ఒక్క వేల ఎనిమిది వందల పదకొండు మరియు పైసలు పద్నాలుగు మాత్రమే) వడ్డీతో. | 14.05.2025 |
| 2 | LAN :- 605607510445129 & 605639510748115<br>1) ముదురకోల కేశవరాజు తండ్రి ముదురకోల వీరస్వామి<br>2) ముదురకోల పద్మ భర్త ముదురకోల కేశవ రాజు<br>3) ముదురకోల సరోజన<br>4) శిలోహ్ జనరల్ అండ్ కిచెన్ వేర్ ప్రొప్రైటర్ ముదురకోల కేశవ రాజు | రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధి మరియు సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఫోర్ట్) పరిధిలోకి వచ్చే గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ సిటీ మరియు అర్బన్ జిల్లా, శివానగర్, రోడ్ నెం.5, గణపతినగర్ కాలనీలో గల 482.00 చ.అ.ల ప్లింత్ ఏరియాచే కవర్ చేయబడి 62.70 చ.మీ.లకు సమానమైన 75 చ.గ.ల విస్తీర్ణం డబ్ల్యుఎంసి ఇం.నెం.16-10-74 (ఇల్లు 24 సం॥రాలది) కలిగిన ఆర్‌సిసి రూఫ్ కట్టడం గల ఇంటి యావత్తు సరిహద్దులు : తూర్పు: ఇతరుల ఖాళీ ప్లాట్, పడమర : ప్రస్తుతం మున్సిపల్ రోడ్, ఉత్తరం : ఎం. నాగరాజుకు చెందిన ఇం.నెం.16-10-74/ఎ, దక్షిణం : ప్రస్తుతం మున్సిపల్ రోడ్. | 27.02.2025<br>27.02.2025 నాటికి రూ.7,60,677.18 (రూపాయలు ఏడు లక్షల అరవై వేల ఆరు వందల డెబ్బై ఏడు మరియు పైసలు పద్దెనిమిది మాత్రమే) వడ్డీతో. | 14.05.2025 |

ప్రదేశం: మెదక్, వరంగల్, తెలంగాణ
తేది : 14.05.2025
సం/- అధీకృత అధికారి
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్


# కార్పొరేషన్ పరిధిలో గుర్తుతెలియని మృత శిశువు లభ్యం



**జవహర్ నగర్ మే 16 ( నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్లో అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువు మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఈరోజు పుట్టిన శిశువు మృతదేహం చనిపోయి ఉన్నాడని ఏరియా పెట్రోల్ సిబ్బందికి స్థానికులు సమాచారం అందించగా అక్కడికి ఏరియా పెట్రో కార్ విచారించగా అక్కడ ఈరోజే పుట్టినరోజు చనిపోయి ఉన్నాడు. వెంటనే ఆ బాబును అంబులెన్స్ లో గాంధీ హాస్పిటల్ మార్చురికి తరలించారు. ఈ మేరకు సిబ్బంది ద్వారా ఫిర్యాదు స్వీకరించి కేసును దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.




# భక్తజన సందోహం..
# కాళేశ్వర క్షేత్రం

- పుష్కర స్నానాలకు తరలివస్తున్న భక్తులు


భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్ మే 16, ( నినాదం న్యూస్ ): పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రం సరస్వతీ పుష్కరాల సందర్భంగా భక్తజన సంద్రంగా మారింది. రెండవ రోజు శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సరస్వతీ నదిలో పుష్కర స్నానాలు ఆచరించారు. ఉదయం నుండే కాళేశ్వరం క్షేత్రానికి చేరుకున్న భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించి నదిలో జ్యోతులను వెలిగించి నది అమ్మ ఒడిలో తమను చల్లగా కాపాడాలంటూ భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో తమ మొక్కులను చెల్లించుకుంటున్నారు భక్తుల రాకతో ఆధ్యాత్మిక చైతన్యం అనిపించింది. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగానివ్వద్దు**
**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



సరస్వతి పుష్కరాలు వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. రెండవ రోజు కాళేశ్వరం జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వస్తున్న భక్తులను సౌకర్యాల గురించి అడిగి రాసుకున్నారు. కాళేశ్వర క్షేత్రంలో ఏర్పాటుచేసిన స్టాళ్లు, టెంట్ సిటీ సరస్వతి ఘాట్, షవర్లు, మరుగుదొడ్లు, పనితీరులను పరిశీలించారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ఖైదీలు తయారు చేసిన హ్యాండ్ మేడ్ వస్తువుల స్టాళ్లు పరిశీలించి వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రివేణి సంగమం వద్ద భక్తులకు మంచినీటి సరఫరాకు చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఆర్డబ్ల్యాఎస్ ఈ ఈకి ఆదేశించారు. పుణ్య స్థానాలకు వస్తున్న భక్తులను పలకరించిన కలెక్టర్ భక్తుల ఇబ్బందులను అడిగి తెలుసుకోగా భక్తుల అవసరాలకు తగ్గట్టుగా ఏర్పాటు చేయాలని, నదిలో పిండ ప్రధాన కార్యక్రమాలకు కేటాయించిన చోటులోనే పిండ ప్రదానాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వ్యర్థాలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్ లోనే చేయాలని త్రివేణి సంఘంలో వేయవద్దని భక్తులు నది పవిత్రతను కాపాడాలని కోరారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సరస్వతి గట్టు వద్ద ఏర్పాటుచేసిన సెల్ఫీ స్టాల్ లో భక్తులతో ఫోటో దిగారు.

**భక్తులకు సేవలు అందిస్తున్న 108**



సరస్వతి పుష్కరాల్లో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వస్తున్న భక్తులకు ఏవైనా ఇబ్బందులు జరుగుతే వెంటనే 108 అంబులెన్స్ ద్వారా సేవలు అందిస్తున్నారు. 108 బై క్ అంబులెన్స్ సైతం భక్తులకు ఇలాంటి ఇబ్బందులు జరిగిన తక్షణ మె స్పందించి చికిత్స అందిస్తున్నారు.


**స్టాళ్ల ప్రారంభోత్సవం**

జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖైదీలు తయారుచేసిన హ్యాండ్ మేడ్ వస్తువుల స్టాళ్లను జైల్ల శాఖ డిఐజి సౌమ్య మిశ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వ్యాపారస్తులను పలకరిస్తూ వ్యాపారాలు ఎలా సాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పరిశ్రమల శాఖ జీఎం సిద్దార్థ, డి ఆర్ డి ఓ నరేష్, మహాదేవపూర్ డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# స్కూల్ బస్సులకు తప్పనిసరిగా
# ఫిట్నెస్‌లు చేయించుకోవాలి

- బస్సులలో అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి.
- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని



**కోదాడ,మే 16(నినాదం న్యూస్):** కోదాడ పరిధిలోనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల బస్సులపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి కోదాడ పరిధిలోని స్కూల్స్ ఇన్చార్జిలు,యాజమాన్యాలు పాల్గొన్నారు.అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని మాట్లాడుతూ... స్కూల్ బస్సులకు తప్పనిసరిగా అన్ని కాగితాలు ఉండాలి వాటి ఫిట్నెస్ లు కూడా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు.స్కూల్ బస్సులో పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఫస్ట్ ఎయిడ్ కిట్టు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.సీనియర్ డ్రైవర్లను లైసెన్స్ ఉన్న డ్రైవర్లని బస్సులకి అపాయింట్ చేసుకోవాలని అన్నారు.లేనిపక్షంలో అలాంటి బస్సులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్స్ యాజమాన్యాలు,ఇన్చార్జిలు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు


## HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, తమిళనాడు. ఇ-మెయిల్: auction@hindujahousingfinanace.com

అనుబంధం-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము)

### ఇ-వేలం సహిత అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన (అనుబంధం- IV-A) (రూల్ 8 (6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271, నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన బకాయిల మొత్తం రూ.40,07,916/- రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

**ఆస్తి తనిఖీ తేదీ: 16-జూన్-2025. బయానా చివరి తేదీ: 23-జూన్-2025న సా.5 గం.ల వరకు.**
**ఇ-వేలం తేదీ/సమయం: 25-జూన్-2025 -1100 గంటలు-1300 గంటలు. బిడ్ పెరుగుదల మొత్తం: రూ. 10,000/-**

1 AP/WGL/KRNR/A000000209 & AP/WGL/KRNR/A000000389 & CO/CPC/CPOF/A000002130. 1 శ్రీ సిరెల్ అద్రూస్ లీనా 2. శ్రీ సిరెల్ అద్రూస్ డానీ. ఇం.నెం. 8-7-141/ఎ, కోతిరాంపూర్, కరీంనగర్, అర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, భారతదేశం - 505001 & మరియు: ఇం.నెం. 8-7-141, కోతిరాంపూర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505001. స్వాధీనత తేదీ: 04-41-2024.

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| 31/07/2024 & రూ.13,60,487/- 11-05-2025 నాటికి బకాయి మొత్తం: రూ.12,80,106/- | రూ.26,37,080/- | రూ.2,63,708/- |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జిల్లా మరియు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం అధికార పరిధి క్రింద కరీంనగర్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ టౌన్, కోతిరాంపూర్ లొకాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 411లోని మొత్తం 122.55 చ.గ.లు లేదా 102.9 చ.మీ.ల విస్తీర్ణముతో 200.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన మునిసిపల్ డోర్ నెం.8-7-14(పాతది)8-7-141/ఎ(కొత్తది) గల ఆర్‌సిసి రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: జంకా యెల్లవ్వ యొక్క ఇంటి నెం.8-7-142. పశ్చిమం: 40 అడుగుల వెడల్పు రోడ్డు. ఉత్తరం: బందా ఇలయ్య యొక్క ఇంటి నెం.8-7-144. దక్షిణం: 2వ పార్టీ షెడ్యూల్-బి మరియు 3వ పార్టీ షెడ్యూల్-సి.

2 AP/WGL/KRNR/A000000029. 1 శ్రీ గంగినేని సుధ 2. శ్రీ సుధాకర్ గంగినేని. ఇం.నెం. 5-2-104, బొక్కలగడ్డ, హన్మకొండ, అర్బన్, వరంగల్, తెలంగాణ భారతదేశం - 506001 & ఇంకా ఇక్కడ: ఇం.నెం. 5-4-107 & 108/1 కొత్తూరు, హన్మకొండ వరంగల్.506001 కొత్తూరు, చేపల మార్కెట్ దగ్గర, అర్బన్, వరంగల్, తెలంగాణ, భారతదేశం- 506001. స్వాధీనత తేదీ: 12-09-2024

| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | రిజర్వ్ ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| 05-06-2024 & రూ. 10,05,963/- 11-05-2025 నాటికి బకాయి మొత్తం: రూ.11,41,427/- | రూ.27,34,710/- | రూ.2,73,471/- |

ప్రదేశం: తెలంగాణ, తేది: 17.05.2025. — సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# అకాల వర్షాలతో కుదేలు !

ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్ధం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండిరచిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు. రైతులు మిల్లుల వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని కోరగా కొందరు నిరాకరించారు. ఓ వైపు మబ్బులు కమ్ముకొస్తున్న వేళ ఉదయం నుంచి సాయంత్రం వరకు చూసి ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో చేసేదేమీ లేక జిల్లాల్లో వేరుశనగ రైతులు మళ్లీ బస్తాల్లో నింపుకొని ఇళ్లకు తీసుకెళ్లారు. పంట పండిరచడం ఒక ఎత్తయితే పంట అమ్ముకోవడం మరో ఎత్తవుతున్నది. మార్కెట్‌లో వేరుశనగను ఎవరూ ఖరీదు చేయకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. మిల్లుల వద్దకు వెళ్లి అడిగితే తక్కువ ధరకు కొంటామంటున్నరు. ఎకరానికి 10 క్వింటాళ్లకు పైగా దిగుబడి రావాల్సి ఉండగా, 5 క్వింటాళ్లే వచ్చింది. దిగుబడి తగ్గి నష్టపోగా, ధర లేకపోవడం, వ్యాపారులు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవడంతో సాగు చేయడం భారంగా మారుతోంది. పెట్టిన పెట్టుబడి రాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. మద్దతు ధర చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైంది. ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అకాల వర్షానికి వడ్ల బస్తాలు తడిసి ముద్దయ్యాయని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ధాన్యం తూకం

సంపాదకీయం



వేయకుండా, తూకం వేసిన ధాన్యం తరలించకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి ధాన్యం తడుస్తున్నదని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటాల సంఖ్య పెంచి లారీల కొరత తీరుస్తామని హామీ ఇవ్వాలని కోరుతున్నారు. తామే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం పది రోజుల నుంచి తూకం చేయడం లేదు. సొసైటీ వాళ్లను అడిగితే రైస్‌మిల్లర్లు వద్దని చెబుతున్నారని సమాధానం ఇస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసి మా రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ధాన్యం కొనకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడిసింది. మొలకలు వస్తున్నాయి. అధికారులు స్పందించి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాల్సి ఉంది. ఇకపోతే ఇటీవల కురిసిన అకాల వర్షం రైతులకు అపార నష్టం మిగిల్చింది. పలు గ్రామాల రైతులు విక్రయానికి తీసుకొచ్చిన జొన్నలతోపాటు తూకం వేసిన జొన్న బస్తాలు వర్షానికి తడిసి ముద్దయ్యాయి. జొన్నలను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చామని, తూకం వేసిన అనంతరం లారీల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని రైతులు తెలిపారు. జొన్న బస్తాలను తరలించేందుకు ఒక్కో బస్తాకి రూ.10-రూ.20 తీసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రం అంతటా ఇదే దుస్థితి నెలకొంది. వెంటనే ధాన్యం కొనుగోళ్లు చేపట్టి రైతులకు ఊరట కల్పించాల్సి ఉంది. ఇకపోతే గత నాలుగేళ్లుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అల్లాడుతున్న రైతన్నలకు వాతావరణశాఖ శుభవార్త అందజేసింది. ఈ ఏడాది ముందుగానే నైరుతి రుతుపవనాలు కేరళను తాకే అవకాశం ఉంది. మే 27ననే నైరుతి రుతుపవనాలు రానున్నట్లు వాతావరణ శాఖ వెల్లడిరచింది.. వాతావరణశాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కన్నా ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రుతుపవనాల సీజన్‌లో 106 శాతం వర్షపాతం నమోదు కావచ్చని అంచనా వేసింది. ఆగస్టు- సెప్టెంబరు నాటికి ఎక్కువ వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడిరచింది. వాయవ్య, తూర్పు, ఈశాన్య రాష్టాల్లోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. గతేడాది నైరుతి రుతుపవనాలు రాక ఆలస్యం కావడంతోపాటు..దేశంలోనూ వివిధ ప్రాంతాలకు ఆలస్యంగా విస్తరించడంతో తొలకరి జల్లుల కోసం రైతులు కళ్లు కాయలు కాసే వరకు ఎదురు చూశారు. పైగా నైరుతి రుతుపవనాల ప్రభావం కూడా తొలినాళ్లలో పెద్దగా లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండుతున్న ఎండాకాలం ప్రజలందరికీ వాతావరణశాఖ చల్లటి కబురు పంపింది. నైరుతి రుతుపవనాలు ఇప్పటికే అండమాన్‌ను తాకాయి. ఇప్పటికే వర్షాలు లేక జలాశయాలన్నీ ఖాళీ అయ్యాయి. రుతుపవనాలు రాకతో విస్తరంగా వర్షాలు కురవనున్నాయి. సరైన సమయంలో రుతుపవనాలు పలకరిస్తే....సకాలంలో పంటలు వేయడం వల్ల ఆ తర్వాత వచ్చే తుపాన్‌లు, వరదల నుంచి పంటను కాపాడుకునే అవకాశం ఉంది. వాతావరణశాఖ తెలిపిన చల్లని కబురుతో రైతుల ముఖంలో వెలుగులు నిండాయి. ఇప్పటికే పంటపొలాలను సిద్ధం చేసుకుని వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. మనదేశంలో నైరుతి రుతుపవనాల వల్లే విస్తరంగా వర్షాలు కురుస్తాయి. వర్షాధార పంటలకూ ఇవే ఆధారం. దేశంలో జూన్, జులై నెలలో పడే వర్షాలే అత్యంత కీలకం. సాధారణంగా నైరుతి రుతుపవనాలు కొంచెం అటు, ఇటుగా జూన్ తొలివారంలోనే దేశంలోకి ప్రవేశిస్తాయి. గతేడాది జూన్ 8న రాగా...ఈసారి వారం రోజులు ముందుగానే పలకరించనున్నాయి. ఒకసారి కేరళలోకి ప్రవేశించిన తర్వాత వారం పదిరోజుల్లోనే దేశవ్యాప్తంగా విస్తరిస్తాయి. తెలంగాణ ఏపీ భూభాగంపైకి విస్తరించి సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాయి. వర్షాధార పంటలపైనే ఆధారపడే తెలుగు రాష్ట్రాల ప్రజలకు నైరుతి రుతుపవనాల రాక ఎంతో కీలకం. అనుకున్న సమయం కన్నా ఆలస్యం కావడం వల్ల తొలి నాళ్లలో వర్షాలు లేక ఇబ్బందిపడిన రైతులు... ఆ తర్వాత పంటలు చేతికొచ్చే సమయంలో కుంభవృష్టితో మరోసారి నష్టపోయారు.ఈసారి సకాలంలో వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ కబురుతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి.

## బిజెపి అన్ని విధాలుగా బలంగా ఉంది

### ఇండియా బ్లాక్ బలపడితేనే ఎదుర్కో గలం- మాజీ మంత్రి చిదంబరం వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, (నినాదం):**
భారతీయ జనతాపార్టీ అన్ని విధాలుగా బలంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం కొనియాడారు. అదే సమయంలో విపక్ష ఇండియా బ్లాక్ భవిష్యత్తుపై అనుమానం వ్యక్తంచేశారు. కూటమిలో అనిశ్చితి నెలకొన్న విషయం వాస్తవమేనని అంగీకరించారు. అయితే ఇండియా బ్లాక్ బలంగా ఉంటనే బిజెపికి చెక్ పెట్టడం సాధ్యమని అన్నారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో చిదంబరం మాట్లాడుతూ.. ఇండియా బ్లాక్ చెక్కుచెదరకుండా ఉంటే చాలా సంతోషం. కానీ అది బలహీనంగా కనిపిస్తోంది. కానీ అది పుంజుకోవడానికి సమయం ఉంది. అదే భాజపా విషయాని కొస్తే.. వ్యవస్థీకృతంగా బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ కూటమి బలంగా ఉండాల్సిందేనంటూ.. అందులోని పార్టీలో మరింత పారదర్శకంగా నిలబడాల్సి ఉందన్నారు. నా అనుభవం, చరిత్ర చూస్తే.. ప్రతి విభాగంలోనూ పటిష్టంగా ఉన్న భాజపా లాంటి పార్టీ మరొకటి లేదు. ప్రతి వ్యవస్థను నియంత్రించగల, స్వాధీనం చేసుకోగల శక్తి కలిగిఉంది. అలాగే దానిని సవాలు చేయాలంటే.. విపక్ష కూటమి అన్ని విభాగాలను మెరుగుపరచుకోవాలి. ఈ పరిస్థితుల్లో 2029 ఎన్నికలు అత్యంత కీలకమని చిదంబరం అభిప్రాయపడ్డారు. దీనిపై భాజపా స్పందించింది. వరుస ఓటములు కాంగ్రెస్‌ను బాధించాయని ఆ పార్టీ నేత అమిత్ మాలవీయ ఎద్దేవా చేశారు. చిదంబరం అంచనా ప్రకారం.. విపక్ష కూటమిలో అనిశ్చితి ఉంది. భాజపా బలమైన పార్టీ. కాంగ్రెస్‌కు భవిష్యత్తు లేదని రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితులకు కూడా తెలుసని మరో నేత ప్రదీప్ బండారీ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ ఎప్పటికీ ఇక కోలుకోలేదన్నారు. అది నిలబడడం అన్నది కల్ల అన్నారు.





# పాక్‌తో దూరంగా తాలిబన్ ప్రభుత్వం

### జైశంకర్‌తో విదేశాంగ మంత్రి చర్చలు - కలసివస్తున్న అంతర్జాతీయ పరిణామాలు

**న్యూఢిల్లీ, (నినాదం):**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తాలిబన్ ప్రభుత్వం ఖండిరచిన సంగతి తెలిసిందే. అయితే, 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాక్ సంచలన ఆరోపణలు చేసింది. భారత్ ప్రయోగించిన ఓ క్షిపణి అఫ్గాన్ భూభాగంలో పడినట్లు తప్పుడు ప్రచారం చేసింది. దీన్ని కాబూల్ ఖండిరచింది. తమకు ఎలాంటి హాని జరగలేదని, అదంతా అవాస్తవమేనని తాలిబన్ రక్షణశాఖ ప్రతినిధి వెల్లడిరచారు. అటు న్యూదిల్లీ కూడా పాక్ ప్రచారాన్ని తిప్పికొట్టింది. ఈక్రమంలో తాజాగా అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంలో తాత్కాలిక విదేశాంగ మంత్రిగా ఉన్న ఆమిర్‌ఖాన్ ముత్తాఖీతో.. భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడిని తాలిబన్లు ఖండిరచడాన్ని జైశంకర్ స్వాగతించారు. ఈవిషయాన్ని కేంద్రమంత్రి 'ఎక్స్' వేదికగా వెల్లడిరచారు. తాలిబన్ ప్రభుత్వంతో న్యూదిల్లీ మంత్రిత్వ స్థాయి చర్చలు జరపడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. అఫ్గాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి ఆమిర్ ఖాన్‌తో మంచి సంభాషణ జరిగింది. పహల్గాం ఉగ్రదాడిని ఆయన ఖండిరచడం హర్షణీయం. భారత్-అఫ్గానిస్థాన్ మధ్య విభేదాలు సృష్టించేందుకు ఇటీవల అవాస్తవ, నిరాధార ప్రచారం జరిగింది. దాన్ని ఆయన తోసిపుచ్చడాన్ని స్వాగతిస్తున్నా. అఫ్గాన్ ప్రజలతో మా స్నేహబంధాన్ని కొనసాగిస్తాం. వారి అభివృద్ధికి నిరంతర మద్దతు అందిస్తాం. ఇరు దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశంపై మేం చర్చలు జరిపామని జైశంకర్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. 2021 ఆగస్టులో అఫ్గాన్‌లో తాలిబన్ పాలన ఏర్పడిన సంగతి తెలిసిందే. ఆ ప్రభుత్వాన్ని భారత్ అధికారికంగా గుర్తించనప్పటికీ దౌత్య సంబంధాలు మాత్రం కొనసాగిస్తోంది. ఈ ఏడాది జనవరిలో దుబాయ్ వేదికగా ఇరు దేశాల మధ్య ఉన్నత స్థాయి చర్చలు జరిగాయి. మరోవైపు, అఫ్గాన్‌లో అల్‌ఖైదా, ఐసిస్, తెహ్రీక్ ఇ



తాలిబన్ పాకిస్థాన్ వంటి ఉగ్రమురాల ఉనికిపై న్యూదిల్లీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తాలిబన్ మంత్రితో జైశంకర్ చర్చలు జరపడం తాజా పరిస్థితుల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. పాక్ ఒంటరి అయ్యిందనడానికి ఇది కూడా కీలక పరిణామంగా చూడాలి

# సోలార్ విద్యుత్‌దే భవిష్యత్

### ఎపిలో ఉత్పత్తితో దేశమంతటికి సరఫరా - గుత్తిలో రెన్యూ ఎనర్జీకి శంకుస్థాపన - చంద్రబాబు బ్రాండ్‌తోనే ఎపికి పరిశ్రమల రాక - మంత్రి నారా లోకేశ్ వెల్లడి

అనంతపురం : మన నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా.. భారతదేశానికి మొత్తం సరఫరా చేస్తామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు ఉద్యమం అని పేర్కొన్నారు. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం అని, ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ప్జాజెక్ట్ రూపకల్పన చేశామని చెప్పారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు తీసుకొస్తామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. అనంతపురం జిల్లా గుత్తి మండలం బేతపల్లిలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్..సోలార్ ప్రాజెక్టుకు నారా లోకేశ్ భూమిపూజ చేశారు. 2,300 ఎకరాల్లో రూ.22వేల కోట్లతో దీనిని ఏర్పాటు చేస్తున్నారు. ఎపిలో పలు సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని మంత్రి లోకేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. రెన్యూ సంస్థ చైర్మన్, సీఈఓ సుమంత్ సిన్హా, తదితర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ .... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. వివిధ సంస్థలు పెట్టుబడి పెట్టడానికి సిఎం చంద్రబాబు బ్రాండే కారణమని చెప్పారు. రాయలసీమలో రెన్యూ విద్యుత్ కాంప్లెక్స్ ఏర్పాటుతో 10 వేల మందికి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. నేలపై ఉత్పత్తయ్యే విద్యుత్ రాష్ట్రానికే కాకుండా ... దేశ అవసరాలకు కూడా ఉపయోగ పడనుందని తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులతో విద్యుత్ ఛార్జీలు తగ్గించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామని లోకేష్ వెల్లడిరచారు. గత ప్రభుత్వం రోడ్లపై గుంతలను కూడా పూడ్చలేకపోయిందని విమర్శించారు. ఒక్క పెట్టుబడి కూడా తీసుకురాలేకపోయారని అన్నారు. ప్రస్తుతం టాటా ఎనర్జీ, టీసీఎస్ సహా అనేక సంస్థలు పెట్టు-బడులు పెడుతున్నాయని లోకేష్ వివరించారు. డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ పోస్టులను వచ్చే నెలలో భర్తీ చేస్తామని లోకేష్ వివరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రా(ని)కి ఒక్క ప్రాజెక్టు కూడా రాలేదు. ఈ సోలార్ ప్రాజెక్ట్ ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గుతాయి. మన ఆంధ్ర రాష్ట్రం నుంచి భారతదేశానికి మొత్తం మనమే విద్యుత్ సరఫరా చేస్తాం. గడచిన ఐదు సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రంలో ఒక్క రోడ్డు వేయలేదు, రోడ్డుపై ఉన్న గుంతలను కూడా పూడ్చలేదు. రెన్యువబుల్ ఎనర్జీ పరిశ్రమ మాత్రమే కాదు.. ఉద్యమం. భారత క్లీన్ ఎనర్జీ విప్లవానికి శంకుస్థాపన చేశాం. ఏపీ క్లీన్ ఎనర్జీ పాలసీకి అనుగుణంగా ఎ`జాజెక్ట్ రూపకల్పన చేశాం. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణే మా నినాదం. అనంతపురానికి కియా మోటార్ల పరిశ్రమ తెచ్చాం. మేక్ ఇన్ ఇండియా ద్వారా రాష్ట్రా(ని)కి మరిన్ని పెట్టు-బడులు తీసుకొస్తాం. వైసీపీ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల కాలంలో సర్వనాశనం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భారీ విక్టరీ సాధించిన తర్వాత రాష్ట్రం పురోగతి సాధించిందని అన్నారు. రాయలసీమ ప్రకాశం జిల్లాలో సోలార్ గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దుతాం. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీని కూడా రాయలసీమకు తీసుకొస్తాం. ఎన్డీఏ కూటమి 11 నెలలోనే సంక్షేమ పథకాలతో పాటు- అభివృద్ధిలో ముందుకు వెళుతున్నాం. ప్రజలు ఆశీస్సులు ఉంటే రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పునర్విభజన చేసిన తర్వాత రాజధాని ఎక్కడో తెలియదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అమరావతిగా తీర్చిదిద్దుతున్నారు. 2019 నుంచి 24 వరకు వైసీపీ ప్రభుత్వం సర్వనాశనం చేశారని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు.



# జీవనశైలి రుగ్మతగా రక్తపోటు

హైపర్‌టెన్షన్ లేదా రక్తపోటు లేదా బ్లడ్ ప్రెజర్ (బిపీ) అనేది అత్యంత ప్రమాదకర సైలెంట్ కిల్లర్ రుగ్మత. రక్తపోటు వల్ల హృదయనాళ సమస్యలు బయటపడి స్ట్రోక్, గుండె వైఫల్యం లేదా హార్ట్ ఫెయిల్యూర్, మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ లాంటి సమస్యలు ఉత్పన్న అవుతాయి. ఎలాంటి రోగ లక్షణాలు లేదా హెచ్చరికలు చూపకుండా నిశ్శబ్దంగా ప్రవేశించి ప్రమాదకర పరిస్థితులలోకి నెడుతుంది. రక్తనాళాల గోడలపై అధిక రక్త పీడనం కలిగిస్తూ హైపర్‌టెన్షన్ రుగ్మతకు దారి తీస్తుంది. ఎలాంటి చికిత్స తీసుకోని యెడల తీవ్రమైన గుండె జబ్బులు, కిడ్నీ ఫెయిల్యూర్, స్ట్రోక్, హార్ట్ అటాక్, కార్డుయోవాస్కులార్ సమస్యలు ఉత్పన్నం అవుతాయి. అత్యంత ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటైన హైపర్‌టెన్షన్ రుగ్మతకు ముందు జాగ్రత్తలు తీసుకునే వీలుంది. వయస్సుతో పాటు పెరిగే రక్తపోటు అన్ని సామాజిక-ఆర్థిక వర్గాలు, అన్ని రకాల ఆదాయ వ్యక్తులను పీడించవచ్చు. 2025 చివరకు ప్రపంచవ్యాప్తంగా 20 శాతం వరకు హైపర్‌టెన్షన్ రోగులు పెరిగి దాదాపు 1.50 బిలియన్ ప్రజలను ఇబ్బంది పెట్టవచ్చు. వయోవృద్ధులు, వయోజనుల్లో దాదాపు 45 శాతం మానవాళి రక్తపోటు బారిన పడవచ్చని అంచనా వేస్తున్నారు.

**ప్రపంచ రక్తపోటు దినం:**
రక్తపోటు సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్త తీసుకున్న వారు హైపర్‌టెన్షన్ రుగ్మతకు దూరంగా ఉంటారు. ముందు జాగ్రత్తలను నిర్లక్ష్యం చేసిన వారిలో ఈ రుగ్మత ప్రారంభమై జీవితకాలం మనల్ని పట్టి పీడిస్తుంది. రక్తపోటు లేదా హైపర్‌టెన్షన్ రుగ్మత పట్ల ప్రజ్ఞలో అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 17 మే రోజున "ప్రపంచ రక్తపోటు దినం" పాటించుట ఆనవాయితీగా మారింది. రక్తపోటు రాకుండా తీసుకోవలసిన అవసరం, రక్తపోటు రుగ్మతతో బాధపడుతున్న ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్తపోటు రాకుండా తీసుకోవలసా జీవనశైలి మార్పులను వైద్య శాఖతో పాటు నిపుణులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి. రక్తపోటు నివారణ, రోగ నిర్ధారణ, తరుచుగా బిపీ చెక్ చేసుకోవడం, తగు చికిత్సలను ప్రజలకు అవగాహన కల్పించాలి. సిస్టోలిక్ బిపీ 130 ఎంఎల్ దాటడం, డయాస్టోలిక్ బిపీ 80 ఎంఎల్ కన్న అధికంగా ఉండడం హైపర్‌టెన్షన్ రుగ్మతకు సూచనగా నిర్ధారిస్తారు.

**ప్రపంచ రక్తపోటు దినం-2025 ఇతివృత్తం:**
ప్రపంచ రక్తపోటు దినం-2025 ఇతివృత్తంగా "బిపీని చెక్ చేయించుకొండి, నియంత్రించండి, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించండి" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. తరుచుగా బిపీ పరీక్ష చేయించుకొని వైద్యుల సలహాలు పాటించడం, జీవనశైలిని తగు రీతిలో మార్చుకోవడం వల్ల రక్తపోటు రాకుండా జీవితం సాఫీగా సాగుతుంది. దాదాపు 50 శాతం వరకు వ్యక్తుల్లో బయట సాధారణంగా ఉండే బిపీ రీడింగు ఆసుపత్రిలో వైద్యులు పరీక్ష చేయించుకున్నపుడు ఒత్తిడి లేదా ఆందోళనలు పెరిగి అధిక బిపీని చూపిస్తుంది. దీనినే 'వైట్ కోట్ హైపర్‌టెన్షన్'గా నామకరణం చేస్తారు.

**బిపీ అదుపుకు లేదా నివారణకు మార్గాలు:**
బిపీ రాకుండా ఉండడానికి లేదా/మరియు బిపీ పెరగకుండా ఉండడానికి తగు సూచనలు పాటిస్తే జీవితం సాఫీగా సాగుతుంది. ప్రతి రోజు శారీరక వ్యాయామం చేయడం, కార్బోహైడ్రేట్లు/షుగర్స్‌ను తగ్గిం చడం, అధిక పొటాషియం ఉన్న ఆహారం తీసుకోవడంతో పాటు సోడియంను తగ్గించడం, ప్రాసెస్డ్ ప్యాకేజ్ ఫుడ్స్‌ను పూర్తిగా తగ్గిం చడం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం, ఆల్కహాల్ సేవనాన్ని మానడం, అధిక ఒత్తిడిని నివారించడం, తగు సమయం నిద్ర పోవడం, విశ్రాంతి తీసుకోవడం, ఉల్లిపాయలను అధికంగా తీసుకోవడం, ప్రోటీన్లు అధికంగా ఉన్న పోషకాహారాన్ని తీసుకోవడం, కెఫీన్ అధికంగా ఉన్న టీ/కాఫీలను తగ్గించడం లాంటి జీవనశైలి మార్పులు బిపీ రుగ్మతను దూరం చేయడం లేదా బిపీ ఉన్న వారికి ఆరోగ్య కుదుటపడడం జరుగుతుంది. మంచి ఆహారపు అలవాట్లు, నిత్య వ్యాయా మాలు, పొగ/ఆల్కహాల్ దురలవాట్లకు దూరంగా ఉండడం, ఒత్తిడి పెరగకుండా జాగ్రత్త పడడం, సరైన సమయం నిద్ర పోవడం, తరు చుగా బిపీ పరీక్షలను చేయించుకోవడం, బిపీ ఉన్న వారు వైద్యుల సూచనలు పాటించడం, లాంటి జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అని అందరూ తెలుసుకోవాలి. రక్తపోటు పెరిగితే గుండె, కిడ్నీలు, నేత్రాలు, మెదడు లాంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని, చివరకు అకస్మాత్తుగా ప్రాణాలు కూడా పోతాయని మరువరాదు. మన బిపీ మన చేతుల్లోనే ఉంటుంది. ఒక్కసారి అధిక బిపీ నిర్ధారణ అయితే జీవితకాలం నియంత్రణలో ఉంచుకోవడానికి ఔషధాలు వాడాల్సి ఉంటుంది. బిపీ రుగ్మత రావద్దు, వస్తే జీవితాంతం మన వెంటే వస్తూ, మనకు నిత్య వేదనలను మిగుల్చుతుందని తెలుసుకోవాలి. దీపం (ఆరోగ్యం) ఉన్నప్పుడే ఇల్లు (దేహాన్ని) చక్క పెట్టుకొంది. బిపీ హద్దు లు దాటితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# ప్రపంచ దూరప్రసార మరియు సమాచార సొసైటీ దినోత్సవం

ప్రపంచ దేశాలన్నీ వేగంగా డిజిటల్ మార్గంలో ప్రయాణిస్తున్న ఈ యుగంలో, సమాచార సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్నాయి. వ్యక్తిగత జీవితం నుంచి ప్రభుత్వ పరిపాలన వరకు, వ్యవసాయం నుంచి అంతర్జాతీయ సంబంధాల వరకు – ప్రతి రంగంలో టెలికమ్యూనికేషన్, ఇంటర్నెట్, డిజిటల్ పరికరాల వినియోగం అపారంగా పెరిగింది. ఇదే పాఠాన్ని ప్రపంచానికి గుర్తు చేసే సందర్భమే ప్రపంచ దూరప్రసార మరియు సమాచార సొసైటీ దినోత్సవం. ప్రతి సంవత్సరం మే 17న జరుపుకునే ఈ దినోత్సవం, డిజిటల్ సమానత్వాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలందరికీ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 1865 మే 17న 'అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ యూనియన్' స్థాపన జరగడం ద్వారా ఈ రంగానికి శాస్త్రీయ, పరిపాలనా వ్యాసంగం ప్రారంభమైంది. 1969లో దినోత్సవాన్ని గుర్తిస్తూ 'వరల్డ్ టెలికమ్యూనికేషన్ డే' ప్రారంభించారు. అనంతరం, 2005లో ట్యూనిస్‌లో జరిగిన ప్రపంచ సమాచార సొసైటీ ఉమ్మడి సమావేశం లో సమాచార సమాజ అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దీంతో టెలికం రంగాన్ని మాత్రమే కాక, మొత్తం సమాచార సాంకేతిక పరిజ్ఞానం, దాని ప్రాభవాన్ని వ్యాప్తి చేయాలన్న దృష్టితో ఈ దినోత్సవానికి అనే నూతన రూపం ఇచ్చారు. 2006లో ఐక్యరాజ్య సమితి అధికారికంగా ఈ పేరుతో ఈ దినోత్సవాన్ని గుర్తించింది. ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశం... ప్రపంచ వ్యాప్తంగా సమాచార సాంకేతికతలపై అవగాహన కల్పించడం, వాటిని సమర్థవంతంగా వినియోగించే విధానాలను ప్రోత్సహించడం. ఈ క్రమంలో, ICTల యొక్క సామర్థ్యాన్ని వినియోగించి – ప్రజాస్వామ్యం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, పర్యావరణ పరిరక్షణ, సహజ విపత్తుల నిర్వహణ మొదలైన అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవచ్చు. ముఖ్యంగా, పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న డిజిటల్ విభజనను తొలగించి, ప్రతీ ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవ సందేశం.

# టీకా సృష్టికర్త ఎడ్వర్ట్ జెన్నర్

వివిధ వ్యాధులు సోకకుండా కాపాడు కోవడానికి, రోగ నివారణ కోసం వ్యాక్సిన్లు తీసుకోవడం సర్వ సాధారణ మై పోయింది. కుక్క కాటు, క్షయ, కలరా, కామెర్లు, మలేరియా, కేన్సర్ల వంటి వ్యాధులకు పూర్వం సరైన మందులు లేవు. ప్రధానంగా మానవాళి మనుగడకు పెను సవాలుగా నిలిచిన మశూచి వ్యాధి ప్రపంచ మంతా భయంకరంగా వ్యాపించి ఉండేది. ఇంగ్లండ్‌కు చెందిన ఎడ్వర్డ్ జెన్నర్ మహనీయుడు స్మాల్‌ఫాక్స్ వ్యాధి సోకకుండా ఉండటానికి వ్యాధి నిరోధక 'వాక్సినేషన్' మందు కనిపెట్టి మానవాళికి ఎంతో మేలు చేశాడు. వ్యాక్సిన్ అనే పదం 'వాకా' నుంచి వచ్చింది. వాకా అంటే ఆవు అని అర్థం. స్మాల్‌పాక్స్ (మశూచి) క్రీ.పూ 3వ శతాబ్దం నుంచి మానవ చరిత్రలో ఈ వ్యాధి ప్రస్తావన కనిపిస్తుంది. 18వ శతాబ్ది నాటికి కాలనైజేషన్ కారణంగా ప్రపంచమంతా విస్తరించింది. దీనివల్ల కలిగే మరణాలు భారీగా ఉండేవి. మశూచి అంటు వ్యాధి. అయితే, దీనికి వ్యాక్సిన్ కనిపెట్టింది మాత్రం 1796వ సంవత్సరంలోనే బ్రిటన్ కు చెందిన డాక్టర్ ఎడ్వర్డ్ జెన్నర్ మశూచికి వ్యాక్సిన్ కనిపెట్టారు. ఒక వ్యాధికి అడ్డుకట్ట వేయడానికి తయారు చేసిన తొలి వ్యాక్సిన్ ఇదే. దీని వల్లే మశూచి మరణాల సంఖ్య గణనీయంగా తగ్గాయి. ప్రపంచ వ్యాప్తంగా ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి రావడంతో 1980 నాటికి మశూచి అంతమైనట్లు అప్పటి వరల్డ్ హెల్త్ అసెంబ్లీ ప్రకటించింది. జెన్నర్ ఒక ఆంగ్ల వైద్యుడు, మశూచి వ్యాక్సినేషన్ మార్గదర్శకుడు, రోగనిరోధక శాస్త్ర పితామహుడు. ఎడ్వర్డ్ జెన్నర్ 1749 మే 17న గ్లౌసెస్టర్‌షైర్ లోని బర్కిలీలో జన్మించాడు. 14 సంవత్సరాల వయస్సులో, స్థానిక సర్జన్ వద్ద, తరువాత లండన్‌లో శిక్షణ పొందాడు. 1772లో, అతను బర్కిలీకి తిరిగి వచ్చాడు. అతని కెరీర్‌లో ఎక్కువ భాగం తన స్థానిక పట్టణంలో వైద్యుడిగా గడిపాడు.1796లో, అతను ఎనిమిదేళ్ల జేమ్స్ ఫిప్స్‌పై ఇప్పుడు ప్రసిద్ధి చెందిన ప్రయోగాన్ని చేశాడు. జెన్నర్ కౌపాక్స్ స్ఫోటము నుండి తీసిన చీమును బాలుడి చేతిపై ఒక కోతలోకి చొప్పిం చాడు. తన ప్రయోగాన్ని వివరిస్తూ 1797లో రాయల్ సొసైటీకి ఒక పత్రాన్ని సమర్పిం చాడు, జెన్నర్ తన స్వంత 11నెలల కొడుకుతో సహా ఇతర పిల్లలపై ప్రయోగాలు చేశాడు. 1798లో, ఫలితాలు చివరకు ప్రచురించ బడ్డాయి. మశూచి 16, 17 శతాబ్దంలో కొన్ని లక్షల మంది చావుకు కారణం అయిన వ్యాధి. ఎడ్వర్డ్ జెన్నర్ డాక్టర్ అయ్యాక గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేయడం ప్రారంభించాడు. మశూచి బాగా ప్రభలుతున్న కాలంలో డైరీ ఫారం లో పనిచేస్తూ కౌ ఫాక్స్ వ్యాధి వచ్చిన రైతులకు మశూచి సోకడంలేదని ఆయన గమనించాడు. పశువుల నుంచి మనుషులకు సంక్రమించే కౌఫాక్స్‌తో బాధపడుతున్న ఒక వ్యక్తి అతను పనిచేసే డాక్టర్ దగ్గరకు వచ్చాడు. కౌఫాక్స్ సోకిన వ్యక్తులు స్మాల్‌ఫాక్స్ బారిన పడక పోవడాన్ని ఎడ్వర్డ్ గమనించాడు.ఈ పరిశీలనే స్మాల్‌ఫాక్స్‌కు వ్యాక్సిన్ తయారుచేసేలా తోడ్పడింది. మొట్టమొదట వ్యాక్సిన్ తయారుచేసిన పరిశోధకుడిగా చరిత్రలో నిలిచిపోయేలా చేసింది. ఎడ్వర్ట్ జెన్నర్‌కు ఫాదర్ ఆఫ్ ఇమ్యునాలజీ అని పేరుంది. తన ఫ్రెండ్ అనుమతితో ఆయన కొడుకు అయిన జేమ్స్ మీద 1796 మే 14 న ఒక ప్రయోగం చేసాడు. కౌ ఫాక్స్ సోకిన వ్యక్తి శరీరం మీద వచ్చే బొబ్బ నుంచి వచ్చే స్రావాన్ని జేమ్స్ కి రాసేసి కౌ ఫాక్స్ వచ్చేలా చేశాడు. 6వారాల తర్వాత జేమ్స్ ని మశూచి కి గురిచేయగా, ఎటువంటి మసూచి లక్షణాలు కనిపించలేదు. ఇదే మశూచి వాక్సిన్ కనుగొనడానికి జరిగిన ప్రయత్నం. వ్యాక్సిన్‌లోని పరిణామాలపై పరిశోధన, సలహాలు ఇవ్వడంలో ఎక్కువ సమయం గడిపాడు. జెన్నర్ అనేక ఇతర రంగాలలో పరిశోధన చేసాడు. శిలాజ సేకరణ, ఉద్యాన వనాలపై కూడా ఆసక్తిని పెంచు కున్నాడు. వ్యాధి నివారణలో మానవాళికి మహోపకారం చేసిన జెన్నర్ 1823 జనవరి 26న మరణించాడు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

**InCred Financial Services Limited**
**(Formerly Known KKR India Financial Services Ltd)**

InCred finance

నమోదిత కార్యాలయం: యూనిట్ నెం. 1203, 12వ అంతస్తు, బి వింగ్, ది క్యాపిటల్, ప్లాట్ నెం. సి-70, జి బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400 051.

**స్వాధీనతా ప్రకటన** అనుబంధం-4 (రూల్8(1))
సంబంధితులందరికీ స్థిరాస్తి భౌతిక స్వాధీనతా ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యాక్ట్ (54 ఆఫ్ 2002) (SARFAESI Act) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ Incred Financial Services Ltd (గతంలో కెకెఆర్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌గా పిలువబడేది) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుచే **రుణ ఖాతా నెం.LNHYD31523-246346258** కు సంబంధించి 16.12.2025 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి **రుణగ్రహీత రాజారాం రేడియేటర్స్ ప్రతినిధిగా యజమాని శ్రీ సుధీర్ అనుమాస మరియు సుధీర్ అనుమాస, అనుమాస శ్రీవల్లి సహ-రుణగ్రహీతలను** నోటీసులో తెలిపిన **తేది.13.12.2024 నాటికి రూ.31,80,247.82 (రూపాయలు ముప్పై ఒక్క లక్షల ఎనభై వేల రెండు వందల నలభై ఏడు మరియు పైసలు ఎనభై రెండు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీనుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణగ్రహీత మరియు పైన తెలిపిన వ్యక్తులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14 క్రింద వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొంటూ గౌరవ చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, నేరేడ్‌మెట్ వారు **Crl Mp No.54/2025 తేది.24.03.2025** ప్రకారం ఉత్తర్వు జారీ చేశారు మరియు దిగువ తెలిపిన ప్రదేశం వద్ద సెక్యూర్డు ఆస్తిని భౌతికము స్వాధీనము చేసుకొనుటకు వారంట్ అమలు చేయుటకు **కె.గౌరీనాథ్, అడ్వకేట్ కమిషనర్‌ను** నియమించారు. అడ్వకేట్ కమిషనర్ **తేది.15.05.2025న** దిగువ వివరించిన సెక్యూర్డు ఆస్తిని భౌతికముగా స్వాధీనం చేసుకొన్నారు మరియు ఆ ఆస్తిని Incred Financial Services Ltd యొక్క అధీకృత అధికారికి అప్పచెప్పారు. తదుపరి బకాయి మొత్తాలు రాబట్టుకొనుటకు బహిరంగ వేలం ద్వారా సదరు ఆస్తిని విక్రయించుటకు Incred Financial Services Ltd ప్రాసెస్‌లో ఉన్నదని ప్రత్యేకంగా పైన తెలిపిన వ్యక్తులకు మరియు రుణగ్రహీతకు, సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ఏదేని కోర్టు / ట్రిబ్యునల్ ద్వారా జారీ చేసిన ఎటువంటి స్టే / ఇంజక్షన్ ఆర్డర్ ఏమీ లేదు మరియు తాకట్టు రుణభారాలు కూడా లేకుండా ఆస్తి క్లియర్ టైటిల్‌తో ఉంది. సదరు ఆస్తిలో ఆసక్తిగల వ్యక్తులు వార్తా పత్రికలో Incred Financial Services Ltd ప్రకటన ఇవ్వడం ద్వారా వేలంలో పాల్గొనవచ్చును.

**స్థిరాస్తి వివరణ : తెలంగాణ రాష్ట్రం 501301, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, చీర్యాల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీలో గల సర్వే నెం.లు 180, 184, 185 మరియు 186లో భాగంగా ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లో 900 చ.అ.ల ఆర్‌సిసి బిల్టప్ ఏరియాతో133 చ.గ.లు లేదా 111.18 చ.మీ.ల విస్తీర్ణం ఇం.నెం.4-115/8-10 తో ప్లాట్ నెం.43 భాగం (తూర్పు భాగం)పై నివాసిత ఇల్లు యావత్తు. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.42, పడమర: ప్లాట్ నెం.43 భాగం, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 34 భాగం.**

ప్రదేశము: తెలంగాణ, తేది: 17.05.2025
సం/- అధీకృత అధికారి, ఇన్‌క్రెడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
(పూర్వపు కెకెఆర్ ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ గా పిలువబడేది)


# భూభారతి చట్టం దేశానికే ఆదర్శం

- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కొమురం భీం ఆసిఫాబాద్ (ప్రతినిధి, మే 16 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భూభారతి చట్టంలో పైలట్ మండలంగా ఎంపిక చేసిన జిల్లాలోని పెంచికల్ పేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తనసరి అనసూయ (సీతక్క), ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మేధావుల సూచనలు, 18 రాష్ట్రాల్లోని భూ చట్టాలపై అధ్యయనం చేసి న్యాయనిపుణుల సలహాలు, ప్రజల అభిప్రాయాలతో రూపొందించిన భూభారతి చట్టంలోని అంశాలు ప్రతి రైతు సమస్యకు పరిష్కార మార్గం చూపుతుందన్నారు. జూన్ 2వ తేదీ నాటికి పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న మండలాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ధరణి లో గల లోపాలు, సమస్యల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, భూ సమస్యల పరిష్కారం కొరకే ధరణి పోర్టల్ ను రద్దుచేసి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చట్టం అమలులో రెవెన్యూ శాఖ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. జూన్ 2వ తేదీ నాటికి 10 వేల 956 గ్రామాలలో గ్రామ పాలన అధికారుల వ్యవస్థ ప్రారంభిస్తామని తెలిపారు. రెగ్యులర్ సర్వేయర్లు కాకుండా ఇంకా 5 వేల మంది లైసెన్స్ సర్వేయర్లను 3 నెలల పాటు శిక్షణ అందించి నియమిస్తామన్నారు. రానున్న రోజులలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని, అధికారులు సమన్వయంతో అర్హుల జాబితా రూపొందించడం జరిగిందన్నారు. అటవీశాఖ అధికారులు పోడు సాగు చేసే వారి పట్ల అత్యుత్సాహం ప్రదర్శించకూడదని, పంట సాగుకు అడ్డు పడకూడదన్నారు. జిల్లాలోని రైతుల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ భూమితోనే మానవ జీవితం ముడిపడి ఉందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రాష్ట్రంలో భూ సమస్యలు పెరిగాయని, గత ప్రభుత్వంలో భూమి లేకుండా పట్టాలు చేశారని, అసలు పట్టాదారుకు భూమి దక్కకుండా పోయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా సాదా బైనమాల పరిష్కారానికి మార్గం లభిస్తుందని, ప్రతి రైతు భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విట్టల్ మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, పోడు సాగు చేసుకునే వారికి అటవీ అధికారులు అడ్డు పడకూడదని తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అధికారులు నిబంధనల ప్రకారం తమ వంతు ప్రోత్సాహం అందించాలని తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రాష్ట్రంలో భూభారతి చట్టం ల్యాండ్ మార్క్ గా నిలుస్తుందని తెలిపారు. ధరణి వ్యవస్థలోని లోపాలతో భూ సమస్యలు తలెత్తాయని అన్నారు. భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాల ద్వారా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, న్యాయస్థానాలకు వెళ్లే అవసరం ఉండదని, మండల తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ స్థాయిలలో భూ సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ భూభారతి చట్టంలో జిల్లాలోని పెంచికల్ పేట మండలం పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందని, జిల్లాలోని 15 మండలాలలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించి చట్టంలోని అంశాలు, హక్కులను వివరించడం జరిగిందని తెలిపారు. సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ప్రాణహిత నది ప్రవహిస్తున్న సాగునీటికి ఉపయోగం లేకుండా ఉందని, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు నిర్మాణం కొరకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సర్వేలు నిర్వహించి నిర్మాణాలు చేపట్టి ఈ ప్రాంత భూములకు సాగునీటిని అందించాలని కోరారు. ఈ ప్రాంతంలో ఎక్కువమంది రైతులు ఆదివాసీలేనని, వారు పోడు వ్యవసాయ సాగు చేస్తున్నారని, అటవీశాఖ అధికారులు పోడు సాగును అడ్డుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన భారతి చట్టంలో పేద రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. అంతకుముందు నిర్మల్ నుండి హెలికాప్టర్ ద్వారా వచ్చిన రాష్ట్ర మంత్రులను హెలిప్యాడ్ వద్ద జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.


**బ్యాంక్ ఆఫ్ బరోడా / बैंक ऑफ़ बड़ौदा / Bank of Baroda** **మెహిదీపట్నం బ్రాంచ్,** 12-2-460/1/జి, జీవన్ కళ్యాణ్ నగర్, అంబా థియేటర్ దగ్గర, మెహిదీపట్నం, హైదరాబాద్- 500028, ఫోన్: 040-23421651, 23421652, ఇ-మెయిల్: mehdip@bankofbaroda.com

**రుణగ్రహీతకు నోటీసు**
**(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)**

**దిగువవారికి:**
**1. మెస్సర్స్ భవాని డైరీ,** ఇం.నెం. 3-27, శివాలయం వీధి, మక్త అనంతారం గ్రా॥, బిబి నగర్ మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, పిన్-508126, మొబైల్: 9032820184, **2. శ్రీమతి దార్నేబోయిన భవాని,** ఇం.నెం. 3-27, శివాలయం వీధి, మక్త అనంతారం గ్రా॥, బిబి నగర్ మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, పిన్-508126, మొబైల్: 9032820184, **3. శ్రీ దార్నేబోయిన దశరథ,** ఇం.నెం. 2-24, మక్త అనంతారం గ్రా॥, బిబి నగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, పిన్-508126, మొబైల్: 9032820184.

**విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "చట్టము"గా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
**ఖాతా యొక్క పేరు: మెస్సర్స్ భవాని డైరీ**
**సర్/మేడమ్,**
**మెహిదీపట్నం బ్రాంచ్ వద్ద మీరు పొందిన రుణ సదుపాయముల గురించి.**

1. మంజూరు నిబంధనలు మరియు వివిధ రుణ సదుపాయాల మంజూరును తెలియజేస్తూ మా లెటర్ నెం. **BOB/MEHDIP/ADV/2022/22 తేది: 17.03.2022** లను మేము రిఫర్ చేస్తున్నాము. పై మంజూరు దృష్ట్యా దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన తరువాత మీరు రుణ సదుపాయాలను పొందినారు మరియు వినియోగించడం ప్రారంభించినారు. వివిధ రుణ క్రెడిట్ సదుపాయ రుణఖాతాలలో ప్రస్తుత బకాయి మొత్తం మరియు సదరు రుణము కొరకు కల్పించబడిన సెక్యూరిటీ ఇంటరెస్టులు దిగువ విధంగా ఉన్నవి.

| సదుపాయ రకం మరియు స్వభావము | పరిమితి | వడ్డీ రేటు | 24.04.2025 నాటికి బకాయి మొత్తం (24.04.2025 వరకు వడ్డీతో కలుపుకొని) |
|---|---|---|---|
| టర్మ్ రుణము 29920600003645 | రూ. 49,97,000/- | 11.35% | రూ. 23,08,309.06 |
| ఓవర్ డ్రాఫ్ట్ 29920400000487 | రూ. 5,00,000/- | 11.25% | రూ. 5,11,861.45 |
| మొత్తం | రూ. 54,97,000/- | | రూ. 28,20,170.51 |

**భద్రతా ఒప్పందం క్రింద గల సెక్యూరిటీల సంక్షిప్త వివరణ:** తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, బిబి నగర్ మం॥, మక్త అనంతారం గ్రా॥ వద్ద సర్వే నెం. 201ఎ/1 & 201ఎ/1/1లో ఎ. 0.09 గుం॥లు లేదా 1089 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన వ్యవసాయేతర భూమి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: దశరథ్ కు చెందిన భూమి & రోడ్డు, పడమర: డి వెంకటేష్ కు చెందిన భూమి, ఉత్తరం: ముదిరాజు సొసైటీకి చెందిన భూమి & మట్టి రోడ్డు, దక్షిణం: దశరథ్ కు చెందిన భూమి.

2. మీరు 30.01.2025 మరియు ఆ తర్వాత చెల్లించవలసిన టర్మ్ లోన్ వాయిదాల చెల్లింపులో విఫలమైనారు.
3. మీరు విఫలమైన కారణముగా మీ రుణ ఖాతా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం **21.04.2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.** పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్లు చేసినప్పటికీ గడువు మీరిన రుణములు మరియు దానిపై వడ్డీతో కలుపుకొని చెల్లించుటలో మీరు విఫలమైనారు.
4. పై పేరా 1లో తెలిపిన వివిధ సెక్యూరిటీల ద్వారా తగువిధముగా సెక్యూర్ చేయబడిన రుణ సదుపాయాలకు సంబంధించి మీ రుణ బాధ్యతలను తీర్చుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (2) క్రింద ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా పై పేరా 1లో తెలిపిన విధముగా బ్యాంక్‌కు రావలిసిన బకాయి మొత్తం **రూ. 28,20,170.51 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఇరవై వేల నూట డెబ్బై మరియు పైసలు యాభై ఒక్కటీ మాత్రమే)** + వడ్డీ + ఇతర ఛార్జీలు, **రికవరీలు ఏవైన ఉంటే అవి తీసివేయగా** మీ రుణ బాధ్యతలను పూర్తిగా చెల్లించి విడిపించుకోవల్సిందిగా మిమ్మల్ని కోరుతూ మేము మీకు ఈ నోటీసు జారీ చేయడమైనది. తదుపరిగా మేము ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా చెల్లింపు తేదీ వరకు అయ్యే వడ్డీతో పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనట్లయితే, సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను మేము వినియోగించుకొనగలమని గమనించగలరు.
5. పూర్తి చెల్లింపు వరకు ఒక్కొక్క రుణ సదుపాయం కొరకు పై పేరా 1లో తెలిపిన రేట్ల వంతున వడ్డీ లెక్కించబడునని గమనించగలరు.
6. సదరు చట్టములోని సబ్ సెక్షన్ 13 ప్రకారం మా ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్ర (సాధారణ కార్యకలాపాలు మినహా) రూపములో పై పేరా 1లో రిఫర్ చేసిన సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేనిని బదిలీ చేయుట నుండి మీరు నిషేధించబడినారని గమనించగలరు. సదరు చట్టములోని సెక్షన్ 13(13)లో తెలిపిన పై నిబంధనలను అనుసరించుటలో విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుందని మేము తెలియజేస్తున్నాము.
7. మేము తదుపరిగా మీకు తెలియజేయునది ఏమనగా సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రకారం బహిరంగ వేలం/కొటేషన్లు/టెండరు కోరుట/ప్రైవేట్ ఒప్పందం కొరకు ప్రకటన ప్రచురణ తేదీ కంటే ముందుగా ఏ సమయంలోనైనా బ్యాంక్‌చే వెచ్చించిన అన్ని వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవచ్చును. పైన తెలిపిన విధముగా నోటీసు ప్రచురణ తరువాత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునే హక్కు మీకు లభించదని గమనించగలరు.
8. ఈ డిమాండ్ నోటీసు నిష్పక్షపాతముగా జారీ చేయడమైనది మరియు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడం, మీ నుండి మాకు రావాల్సిన రుణ బకాయిలు వసూలు కొరకు మాకు ఉన్న ఇతర హక్కులు లేదా నివారణలకు భంగం కలిగించదు మరియు వాటిని వదులుకున్నట్లుగా భావించరాదు, వాటిలో మాకు రావాల్సిన మొత్తాలకు సంబంధించి మరిన్ని డిమాండ్లు చేసే హక్కు కూడా ఉంటుందని గమనించగలరు.

**హామీదారుకు నోటీసు**
**(SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (2) క్రింద)**

**దిగువవారికి:**
**శ్రీ దార్నేబోయిన దశరథ్,** ఇం.నెం. 2-24, మక్త అనంతారం గ్రా॥, బిబి నగర్ మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, పిన్-508126, మొబైల్: 9032820184.
**విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకపై "చట్టము"గా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**
**సర్/మేడమ్,**
**విషయము: మెస్సర్స్ భవాని డైరీ కి మంజూరు చేయబడిన రుణ సదుపాయములకు మీ హామీ గురించి.**

1. మీకు తెలిసినట్లుగా, **17.03.2022** తేదీన ఇచ్చిన హామీ ప్రకారం, సదరు హామీ డాక్యుమెంట్‌లో మరింత స్పష్టముగా పేర్కొన్న విధముగా **రూ. 54,97,000/-** మరియు దానిపై వడ్డీతో కలిపి క్రెడిట్ పరిమితి కొరకు మీరు **మెస్సర్స్ భవాని డైరీ** ద్వారా మాకు చెల్లించవలసిన లేదా వెచ్చించిన అన్ని డబ్బుల డిమాండ్‌పై చెల్లింపు చేయుటకు మరియు ఆ తరువాత ఏ సమయములోనైన రుణ బాధ్యతలను విడిపించుకొనుటకు మీరు హామీగా ఉన్నారు. మీరు బాధ్యతను సెక్యూర్ చేయుటకు మీరు మాకు ఈ క్రింద సెక్యూరిటీలను కూడా అందించారు.
తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, బిబి నగర్ మం॥, మక్తఅనంతారం గ్రా॥ వద్ద సర్వే నెం. 201ఎ/1 & 201ఎ/1/1లో ఎ. 0.09 గుం॥లు లేదా 1089 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన వ్యవసాయేతర భూమి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** దశరథ్ కు చెందిన భూమి & రోడ్డు, **పడమర:** డి వెంకటేష్ కు చెందిన భూమి, **ఉత్తరం:** ముదిరాజు సొసైటీకి చెందిన భూమి & మట్టి రోడ్డు, **దక్షిణం:** దశరథ్ కు చెందిన భూమి.
2. రుణగ్రహీత తన బాధ్యతల చెల్లింపుతో విఫలమైనారు మరియు తత్ఫలితంగా అతని ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారని మేము మీకు తెలియజేయడమైనది. మేము పలుమార్లు అభ్యర్థనలు మరియు డిమాండ్‌లు పంపినప్పటికీ రుణగ్రహీత వాటిపై వడ్డీతో సహా గడువు ముగిసిన రుణాలను తిరిగి చెల్లించలేదు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **30.04.2025న** రుణగ్రహీతకు బకాయిలను క్లియర్ చేయమని నోటీసు పంపబడింది. కాని రుణగ్రహీత విఫలమైనారు, రుణగ్రహీత చెల్లించుటలో విఫలమైనందున గ్యారెంటీ పరంగా మీరు మాకు రుణం/క్రెడిట్ సౌకర్యాల బకాయి మొత్తాన్ని **తేది: 24.04.2025** నాటికి **రూ. 28,20,170.51 (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ఇరవై వేల నూట డెబ్బై మరియు పైసలు యాభై ఒక్కటి మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఛార్జీలు, రికవరీలు ఏవైన ఉంటే అవి తీసివేయగా** చెల్లించాల్సి ఉంటుందని మేము ఇందుమూలంగా మీకు తెలియజేయుచున్నాము మరియు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు మీకు తెలియజేసిన సదరు మొత్తాన్ని చెల్లించాలని కోరుతున్నాము. రుణగ్రహీతకు పంపిన **30.04.2025** నాటి నోటీసులోని పేరా 1లో పేర్కొన్న రేట్ల వద్ద వడ్డీ జమచేయబడుతూ ఉంటుందని గమనించగలరు (కాపీ జతపరచబడింది).
3. రుణగ్రహీత రుణాలు మరియు అడ్వాన్సుల చెల్లింపుకు మీ హామీ బాధ్యతలను నెరవేర్చేందుకు మీరు అందించిన సెక్యూరిటీలకు సంబంధించి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద 60 రోజుల నోటీసుగా ఈ నోటీసు పరిగణించబడుతుందని మేము మీకు తెలియజేస్తున్నాము. చెల్లింపు తేదీ వరకు వడ్డీతో సహా పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైతే, పేర్కొన్న సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (4) క్రింద ఉన్న అన్ని లేదా ఏవైన హక్కులను వినియోగించుకోవడానికి మేము హక్కును కలిగి ఉంటామని మేము మీకు ఈ నోటీసు ద్వారా తెలియజేస్తున్నాము. దీనిని గమనించగలరు.

తేది: 17.05.2025
ప్రదేశం: హైదరాబాద్
(అజయ్ కుమార్ కె), చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా.



**HDFC BANK**
**హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్**
బ్రాంచ్: బ్లాక్-బి, 3వ అంతస్తు, మీనాక్షి టెక్ పార్క్, గచ్చిబౌలి, హైదరాబాద్-500081.
టెలి: 18002100018 / 040-66588491, CIN L65920MH1994PLC080618 వెబ్‌సైట్: www.hdfcbank.com

**డిమాండ్ నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 (చట్టము) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్-13(2) క్రింద**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** (తేది: 17 మార్చి, 2023 నాటి గౌ॥ ఎన్‌సిఎల్‌టి-ముంబయి వారి ఉత్తర్వు ద్వారా ఆమోదం పొందిన విలీన పథకం క్రింద **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో** పూర్వపు హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ వారు విలీనమైనారు) **(హెచ్‌డిఎఫ్‌సి)** యొక్క అధీకృత అధికారి అయిన క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము క్రింద తెలియజేసినట్లు సంబంధిత నోటీసు/లుల తేది నుండి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసు/లలలో తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ తేలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) లను కోరడమైనది. వివరములు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది. ఈ క్రింది సంతకందారు సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) తెలియబర్చిన ఆఖరి చిరునామాల యొక్క ప్రాంగణంలో ఈ నోటీసులను అతికించడమైనది. అంతేగాక సదరు నోటీసుల కాపీలు ఈ క్రింది సంతకందారు వద్ద లభ్యమగును మరియు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) సంబంధిత సదరు కాపీలు కావల్సిన వారు ఈ క్రింది సంతకందారు నుండి ఏదైనా పని దినములలో కార్యాలయ పని వేళలయందు పొందవచ్చును.
ఇందుకు సంబంధించి సదరు రుణగ్రహీత(లు) అమలు చేయబడిన రుణ ఒప్పందము మరియు ఇతర డాక్యుమెంట్లు/వ్రాసిన దాని ప్రకారము ఏవైనా ఉన్నచో వీటితో చదువబడే బకాయి మొత్తము చెల్లింపు తేదీ మరియు/లేదా రాబట్టుకొను వరకు కాలమ్ (సి) నందు దిగువ తెలియజేయబడిన సంబంధిత తేదీల నుండి సదరు డిమాండ్ నోటీసులలో వివరించబడిన ప్రకారము సాలుకు 18% చొప్పున తదుపరి వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లతో క్రింద తెలియజేయబడిన మొత్తములను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా **హెచ్‌డిఎఫ్‌సికి** చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) కు మరొక పర్యాయము ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. సదరు రుణగ్రహీత(లు)చే వరుసగా **హెచ్‌డిఎఫ్‌సికి** దిగువ సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి(లు) రుణం తిరిగి చెల్లించుటకు తగిన విధంగా సెక్యూరిటీగా తనఖా పెట్టబడినవి.
మీ సెక్యూర్డ్ ఆస్తి/లను విడిపించుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి చట్టము యొక్క సెక్షన్ 13 నందలి ఉపసెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) దృష్టికి తేవడమైనది.

| క్ర సం. | రుణగ్రహీత(లు) పేరు | మొత్తము రావలసిన బకాయిలు | డిమాండ్ నోటీసు తేదీ | సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(లు) యొక్క వివరణ |
|---|---|---|---|---|
| (a) | (b) | (C) | (d) | (e) |
| 1 | శ్రీ వీరుభొట్ల వంశీ కృష్ణ (రుణగ్రహీత) శ్రీమతి వీరుభొట్ల కామేశ్వర శర్మ (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 37,88,200.88/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందలు మరియు పైసలు ఎనభై ఎనిమిది మాత్రమే) | 25-మార్చి -2025 | రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం, గాజులరామారం గ్రామం వద్ద శ్రీవెన్ ఎన్‌క్లేవ్ (ఏ వార్డు లేదా బ్లాకుల క్రింద కవర్ చేయబడలేదు) లోని సర్వే నెం.లు 199/ఎ, 201/ఎ, 202, 203, 204, 215/ఎ, 216 & 217లలో ప్లాట్ నెం.లు 147, 148, 149 మరియు ISO లపై గల "క్రైట్ లైఫ్" లో (మొత్తం 1016.66 చ.గ.లకుగాను) 38.00 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 80 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1285 చ.అ.ల (కామన్ ఏరియా కలుపుకొని) కట్టుబడి ప్రదేశముతో (3వ అంతస్తులో) ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. భూమి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.లు 146 & 151, దక్షిణం: ప్లాట్ నెం.లు 148/ఎ & 149/ఎ, తూర్పు: 40'-0" వెడల్పు రోడ్డు, పడమర: 40'-0" వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం. 302 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఫ్లాట్ నెం. 301, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశము. |
| 2 | శ్రీమతి పమేన లావణ్య (రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 20,64,180.56/- (రూపాయలు ఇరవై లక్షల అరవై నాలుగు వేల నూట ఎనభై మరియు పైసలు యాభై ఆరు మాత్రమే) | 25-మార్చి -2025 | రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ గ్రామం పంచాయతీ, దమ్మాయిగూడ, నాగారం గ్రామం శివారు వద్ద సర్వే నెం. 564లో 100.0 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 72 భాగము (పడమటి భాగము) లో (800.0 చ.అ.ల ప్లింత్ ఏరియాతో కలుపుకొని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి కలిగిన) నివాస ఇండిపెండెంట్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 69, తూర్పు: ప్లాట్ నెం. 72 భాగము, పడమర: ప్లాట్ నెం. 73. |
| 3 | శ్రీ బొంగు శ్రీనివాస్ రెడ్డి (రుణగ్రహీత) శ్రీమతి మూర్తి శిరీష (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 28,39,967.27/- (రూపాయలు ఇరవై ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల అరవై ఏడు మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే) | 25-మార్చి -2025 | సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8871/2019, తేది: 26.03.2019లో మరింత వివరముగా తెలిపినట్లు రంగారెడ్డి జిల్లా గుండ్లకుంట, హాజీపల్లి గ్రామం, ఫరూఖ్‌నగర్, రాఘవేంద్ర కాలనీ వద్ద 127.77 చ.గ.లలో 951.75 చ.గ.ల కట్టుబడి ప్రదేశముతో ఎస్ నెం. 2 రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 360లో ఇ.నెం. 360తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 361, దక్షిణం: ప్లాట్ నెం. 359, తూర్పు: 25'-0" రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 350. |
| 4 | శ్రీ కె. కిరణ్ కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి కొలుపుల విజయలక్ష్మీ (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 19,07,068.47/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ఏడు వేల అరవై ఎనిమిది మరియు పైసలు నలభై ఏడు మాత్రమే) | 25-మార్చి -2025 | **ఆస్తి షెడ్యూల్-1:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, నూతనముగా ఏర్పడిన అల్వాల్ మండలం, రంగారెడ్డి జిల్లా, పూర్వపు మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద అల్వాల్, దమ్మాయిగూడ గ్రామం వద్ద బ్లాక్ నెం. 6 & వార్డు నెం. 1 క్రింద కవర్‌చేయబడి సర్వే నెం.లు I/V భాగము & 2 భాగములో ఎ. 2-00 గుంటలు లేదా తత్సమానమైన 9680 చ.గ.లు లేదా 8092 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి & 30' వెడల్పు అప్రోచ్ రోడ్డు, దక్షిణం: ప్రతిపాదించిన 60' వెడల్పు రోడ్డు, తూర్పు: భూమి భాగము మరియు రైల్వే ట్రాక్, పడమర: పొరుగువారి భూమి మరియు 30' అప్రోచ్ రోడ్డు. **ఆస్తి షెడ్యూల్-2:** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, నూతనముగా ఏర్పడిన అల్వాల్ మండలం, రంగారెడ్డి జిల్లా, పూర్వపు మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద అల్వాల్, దమ్మాయిగూడ గ్రామం వద్ద బ్లాక్ నెం. 6 & వార్డు నెం. 1 క్రింద కవర్‌చేయబడి సర్వే నెం.లు 110 భాగము & 2 భాగములపై నిర్మించిన "సిఎస్ఆర్ క్వాలిటీ సిగ్నేచర్" అనుపేరు గల భవన కాంప్లెక్స్‌లో (9680 చ.గ.లకు గాను) 56.00 చ.గ.లు లేదా 46.81 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 100.00 చ.అ.లతో పార్కింగ్ ఏరియాలో (అనగా సెల్లార్/స్టిల్ట్) ఒక కార్ పార్కింగ్ ఏరియా రిజర్వు చేయబడి 1170.00 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో (కామన్ ఏరియా కలుపుకొని) బ్లాక్-ఎలో 3వ అంతస్తులో రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 319 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశము, దక్షిణం: ఖాళీ ప్రదేశము మరియు లిఫ్ట్, తూర్పు: ఖాళీ ప్రదేశము, పడమర: కారిడార్. |
| 5 | శ్రీ గోవర్ధన్ యెద్ల రావు (రుణగ్రహీత) శ్రీమతి శ్రీ దుర్గా దీప్తి వై. (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 40,56,481.81/- (రూపాయలు నలభై లక్షల యాభై ఆరు వేల నాలుగు వందల ఎనభై ఒకటి మరియు పైసలు ఎనభై ఒకటి మాత్రమే) | 25-మార్చి -2025 | రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, మచ్చబొల్లారం అక్బర్ ఝా గ్రామం వద్ద వార్డు నెం. 2 క్రింద కవర్ చేయబడి సర్వే నెం. 15 భాగములో 150.00 చ.అ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 14పై నిర్మించిన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 13, దక్షిణం: ప్లాట్ నెం. 15, తూర్పు: ప్లాట్ నెం. 33, పడమర: 30' వెడల్పు రోడ్డు. |
| 6 | మిస్ శ్రీలేఖ బేగరి (రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 53,88,420.48/- (రూపాయలు యాభై మూడు లక్షల ఎనభై ఎనిమిది వేల నాలుగు వందల ఇరవై మరియు పైసలు నలభై ఎనిమిది మాత్రమే) | 25-మార్చి -2025 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం, ప్రస్తుత సంగారెడ్డి మున్సిపాలిటీ, మల్కాపూర్ గ్రామం & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం.లు 224/1 & 225లో 140 చ.గ.లు లేదా 117 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 199/భాగములో 1260 చ.అ.ల ప్లింత్ ఏరియా కట్టుబడి ప్రదేశముతో ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేబడి నిర్మించిన గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 176, తూర్పు: ప్లాట్ నెం. 199/ భాగము, పడమర: ఇతరుల భూమి. |
| 7 | శ్రీ గజే కుమార్ (రుణగ్రహీత) శ్రీమతి గజే రాజేశ్వరి (సహ-రుణగ్రహీత) శ్రీ గజే రాంచందర్ (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 34,52,972.90/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల యాభై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు మరియు పైసలు తొంభై మాత్రమే) | 25-మార్చి -2025 | ఉప జిల్లా మంచిర్యాల, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్ మరియు ఆదిలాబాద్ జిల్లా, మంచిర్యాల రెవెన్యూ మండలం, తీగలపాడు గ్రామ పంచాయతీ పరిధిలో తీగలపాడు గ్రామ కోడ్ నెం. 97 వద్ద సర్వే నెం. 23లో 302.5 చ.గ.లు = 252.92 చ.మీ.ల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ప్లాట్ యావదాస్తి. ఈ భూమి ఇ.నెం. 8-21 దగ్గరగా కలదు. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: బాలరాజు గృహము, దక్షిణం: ఇ.నెం. 8-21తో గాజె శంకర్, |
| 8 | శ్రీ లకిడే రాజేష్ (రుణగ్రహీత) శ్రీమతి పేర్వారం కల్పన (సహ-రుణగ్రహీత) శ్రీ లకిడే శివాజీ (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 32,53,925.70/- (రూపాయలు ముప్పై రెండు లక్షల యాభై మూడు వేల తొమ్మిది వందల ఇరవై ఐదు మరియు పైసలు డెబ్బై మాత్రమే) | 25-మార్చి -2025 | వరంగల్ అర్బన్ జిల్లా, హన్మకొండ మండలం, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామం వద్ద సర్వే నెం. 23/3 (పాత నెం. 900)లో భాగముగా 172.00 చ.గ.లు లేదా 143.79 చ.మీ.ల విస్తీర్ణముతో గల ప్లాట్ నం. 19లో 981.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగి జిడబ్ల్యుఎంసి ఇ.నెం. 31-3-1525/3తో గల నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 18, ఉత్తరం: శ్రీనివాస్‌కు చెందిన గృహము, దక్షిణం: ప్లాట్ నెం. 20. |
| 9 | శ్రీ కొండబత్తిని రవితేజ (రుణగ్రహీత) శ్రీమతి బోగ శ్రీజ (సహ-రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 64,59,944.08/- (రూపాయలు అరవై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై నాలుగు మరియు పైసలు ఎనిమిది మాత్రమే) | 25-మార్చి -2025 | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్‌ఓ) అధికార పరిధిలో రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అర్బన్ పరిధిలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద వరంగల్ అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మండలం, భీమారం గ్రామం వద్ద సర్వే నెం. 159/1/1లో 200.00 చ.గ.లు తత్సమానమైన 167.22 చ.మీ.ల విస్తీర్ణము గల రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 30 భాగముతో గల యావదాస్తి. సదరు ప్లాట్‌లో ఎటువంటి నిర్మాణములు లేదా గృహము లేదు. సరిహద్దులు: తూర్పు: వి. ఐలయ్య యొక్క ప్లాట్ నెం. 30 భాగము, పడమర: 40'-00 వెడల్పు రోడ్డు, ఉత్తరం: 20'-00 వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇ.నెం. 55-4-70తో సఫీక్ సుల్తానా గృహము. |
| 10 | శ్రీ భూక్య రవి (రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 30,80,490.31/- (రూపాయలు ముప్పై లక్షల ఎనభై వేల నాలుగు వందల తొంభై మరియు పైసలు ముప్పై ఒకటి మాత్రమే) | 25-మార్చి -2025 | ఎస్ఆర్‌ఓ. కామారెడ్డి వద్ద నమోదైన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 11916/2019, తేది: 23.11.2019లో మరింత వివరముగా తెలిపినట్లు కామారెడ్డి, కామారెడ్డి హెచ్‌ఓ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మొత్తం 674.82 చ.గ.లకు గాను 112.05 చ.గ.ల విస్తీర్ణముతో సీరియల్ వార్డు నెం. 1, ఎల్‌పి నెం. 70/84, లే-అవుట్ బ్లాక్ నెం. 5లో ఎస్ నెం. 47/1లో రెసిడెన్షియల్ ప్లాట్ నెం. 49, ఇ.నెం. పి.49తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎస్. సుదర్శన్ యొక్క ప్లాట్ నెం. 58, తూర్పు: ప్లాట్ నెం. 50లో పొరుగువారు, పడమర: పొరుగువారి ప్లాట్ నెం. 40లోని మిగులు పోర్షన్. |
| 11 | శ్రీ మొహమ్మద్ అజీముద్దీన్ దబీర్ (రుణగ్రహీత) | 28-ఫిబ్రవరి-2025* నాటికి మొత్తం బకాయి రూ. 51,84,139.02/- (రూపాయలు యాభై ఒక్క లక్షల ఎనభై నాలుగు వేల నూట ముప్పై తొమ్మిది మరియు పైసలు రెండు మాత్రమే) | 25-మార్చి -2025 | రిజిస్ట్రేషన్ జిల్లా మరియు ఉప జిల్లా కరీంనగర్ అధికార పరిధిలో కరీంనగర్ జిల్లా, కరీంనగర్ రూరల్ మండలం, బొమ్మకల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ లోని మహాలక్ష్మీ లొకాలిటీలో సర్వే నెం. 44లో 153.33 చ.గ.లు లేదా 128.79 చ.మీ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 210 (భాగము)లో 710.00 చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో ఆర్‌సిసి రూఫ్ కలిగి సగం పూర్తి అయిన గృహము (ఇ.నెం. ఇంకనూ కేటాయించలేదు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 210లోని మిగులు భూమి, పడమర: ఓపెన్ ప్లాట్ నెం. 211, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం. 195. |

*సాలుకు 18% చొప్పున వర్తించు భవిష్య వడ్డీతో, అనుషంగిక ఖర్చులు, ధరలు మరియు ఛార్జీలు మొదలగునవి నేటి వరకు చెల్లింపు తేది మరియు/లేదా తీరేవరకు చెల్లించవలెను.
సదరు రుణగ్రహీతలు ఒకవేళ **హెచ్‌డిఎఫ్‌సికి** పైన తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనట్లయితే అప్పుడు **హెచ్‌డిఎఫ్‌సి** వారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద వర్తించు రూల్స్ ప్రకారము సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారి స్వంత బాధ్యతపై ధరలతో కూడిన పర్యవసానముతో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు)పై ముందుకు సాగెదరు.
కావున సదరు రుణగ్రహీత(లు)/చట్టబద్ధవారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి (లు) వారు సదరు చట్టం క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) **హెచ్‌డిఎఫ్‌సి** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా ఏవిధమైన అమ్మకము లేదా లీజు లేదా మరే ఇతర విధములైన బదిలీలు చేయుటకు నిషేధించడమైనది. ఎవరైనా వ్యక్తి సదరు చట్టము లేదా రూల్స్‌ను ఉల్లంఘించినట్లయితే అట్టివారు చట్టంలోని తెలిపిన రూల్స్ ప్రకారము కారాగారము మరియు/లేదా జరిమానాకు శిక్షార్హులు.

తేది: 16-మే-2025
ప్రదేశం: హైదరాబాద్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరఫున
సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డ్ కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి-400020


# ప్రజాస్వామ్య పోరాటంతోనే మళ్లీ వెలుగులు

- 40ఏండ్లు అవకాశం ఇస్తే ఏం చేసిండ్లో ఆలోచించాలే
- పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్‌పార్టీ బోర్డులు పెడుతాం
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని మే 16 (నినాదం న్యూస్):** ప్రజాస్వామ్య పోరాటంతోనే మంథని నియోజవకర్గానికి మళ్లీ వెలుగులు రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. గురువారం కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టారు. ముందుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఆలయం లో పూజలు నిర్వహించి ,కేక్ కట్ చేసిన అనంతరం ప్రజాస్వామ్య పోరాట లోగో ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజాస్వామ్య పోరాటానికి రొంపికుంట గ్రామం నుంచే శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. అయితే 2009లో తాను నియోజకవర్గ ప్రజలకు తెలియకపోయినా ఆనాడు ఎమ్మెల్యేగా పోటీ చేస్తే 52వేల ఓట్లు వచ్చాయన్నారు.నియోజకవర్గంలో చీకటి పాలనను అంతం చేయడానికి 2007లో తాను అడుగులు వేశానని, ఆనాడు అనేక నిర్బంధాలు, కష్టలు ఎదురైనా అనేక మంది తన అడుగులో అడుగులు వేస్తూ ముందుకు వచ్చారన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించకపోతే చీకటి పాలనను అంతం చేయలేమన్నారు. మన ఓటుతో ఆ కుటుంబానికి మేలు జరుగుతుందే తప్ప మనకు ఏమీ జరుగడం లేదన్నారు. ఇంత సమీపంలోనే ఉన్న రొంపికుంట గ్రామానికే మేలు జరుగకపోతే వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ, అగ్రవర్ణాల్లోని పేదలకు ఏ విధంగా మేలు జరుగుతుందని ఆలోచన చేయాలన్నారు. ఓటు వేసే ముందు ఆలోచన చేయాలని, ఆలోచించకుండా ఓట్లు వేస్తే ప్రమాదమని ముందే చెప్పినా ఫలితం దక్కలేదన్నారు. కేవలం ఓట్లు వస్తే నోట్ల కట్టలతో వచ్చి గెలిచి మళ్లీ నోట్లు సంపాదించుకునే ఆలోచనలోనే ఉన్నారే కానీ ఇక్కడ ప్రజలకు మేలు చేయాలని చూడటం లేదని, 16నెలలు గడిచినా రొంపికుంటలో 16పైసల పని జరుగలేదని ఆయన అన్నారు. అంతేకాకుండా రొంపికుంట గ్రామంలో ఉన్నత విద్యను అభ్యసించిన ఏ ఒక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించారా అని ఆయన ప్రశ్నించారు. 2009 నుంచి 2023వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మైనస్ ఇచ్చి ఆ కుటుంబానికి మద్దతు తెలిపిన రొంపికుంట గ్రామంలో మొదలైన ప్రజాస్వామ్య పోరాటం అసెంబ్లీ ఎన్నికల వరకు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో మంథని ఎమ్మెల్యే తానే మానిఫెస్టో కమిటి చైర్మన్ అని అన్ని హమీలు అమలు చేస్తామని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. కాపు సామాజిక వర్గం నుంచి తాను ఎదగానని, ఆ కాపుదనపోళ్ల కాడికి పోయి వారిని మభ్యపెట్టాడని ఆయన గుర్తు చేశారు. మానీఫెస్టోలో చెప్పిన పథకాలను అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తూ ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు పెట్టారని, మహాముత్తారం, రామగిరి, మంథని, కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదు అయ్యాయని, మరికొందరు నాయకులపై రౌడీషీట్లు ఓపెన్ చేశారన్నారు.తాను ఏం చేశానని కేసులు పెట్టారని పోలీసులను ప్రశ్నించారు. పదేళ్ల కాలంలో ఎవరిపైనా తాము కేసులు నమోదు చేయలేదని, ఎవరు ధర్నా చేసినా ఆందోళనలు చేసినా కేసులు పెట్టించలేదన్నారు.కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆనాడు పోలీసులు పని చేస్తలేరని, కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రచారం చేసి బదనాం చేశారన్నారు. కానీ ఈనాడు నియోజకవర్గంలో పోలీస్‌స్టేషన్‌లు పని చేయడం లేదని, గోదావరిఖని ఏసీపీ కార్యాలయం నుంచే నడుస్తున్నాయన్నారు. ఏసీపీ ఆఫీస్‌లో నోట్ల సంచులు ముడితేనే పోస్టింగ్‌లు ఇస్తున్నారని, మాజీ ఎమ్మెల్యేపై కేసులు పెట్టేందుకే ఇక్కడ పోస్టింగ్‌లు ఇప్పిస్తున్నారని ఆయన వివరించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసులే అక్రమ కేసులు పెడితే ఎలా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు పద్దతి మార్చుకోకపోతే పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలని బోర్డులు పెట్టాల్సి వస్తుందని, ఆ పరిస్థితిని తీసుకురానిచ్చుకోవద్దన్నారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉండే మంథని ఎమ్మెల్యే ఏ ఒక్క పథకంలో మార్పు తీసుకురాలేదని, ఆనాడు చెప్పివన్నీ అధికారం కోసం ఆడిన అబద్దాలేన్నారు.

### పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన

# యువకుడు అరెస్టు



**చెన్నూర్ మే 16 (నినాదం న్యూస్) :** పెళ్లి చేసుకుంటానని ఓ మహిళను నమ్మించి మోసం చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం జైపూర్ మండలం కాన్కూరు గ్రామానికి చెందిన ఒక అమ్మాయిని. హైదరాబాదులోని మెహిదీపట్నంకి చెందిన ఆకాష్ గుప్త అనే అబ్బాయి ఇంస్టాగ్రామ్ లో అమ్మాయితో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి హైదరాబాద్ కి తీసుకెళ్లి పెళ్లి చేసుకుంటానని అని చెప్పి అమ్మాయి యొక్క బంగారాన్ని తాకట్టు పెట్టి 17,500 రూపాయలు తీసుకొన్నాడు. ఆ తర్వాత పెళ్లి చేసుకోమని అమ్మాయి అడిగితే ఇప్పుడు తన ఇంట్లో ఒప్పుకోవడం లేదని చెప్పాడు. మాయమాటలు చెప్పి ఆ అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసిన ఆ వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామని జైపూర్ ఎస్ ఐ శ్రీధర్ తెలిపారు

### వల్లభనేని వంశీపై

# మరో కేసు

**విజయవాడ, మే 16(నినాదం న్యూస్):** వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై మరో కేసు నమోదైంది. గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని వంశీపై కేసు నమోదైంది. మైనింగ్ ఏడీ గన్నవరం పోలీసు స్టేషన్‌లో వంశీపై ఫిర్యాదు చేశారు. అక్రమ తవ్వకాలపై నివేదికను ఆయన పోలీసులకు అందించారు. 2019-2024 సమయంలో వంశీ, ఆయన వర్గం అక్రమాలపై పాల్పడినట్టు- నివేదికలో పేర్కొన్నారు. 100 కోట్ల పైన అక్రమాలకు పాల్పడ్డారని వంశీపై మైనింగ్ ఏడీ ఫిర్యాదు చేశారు. మైనింగ్ ఏడీ ఫిర్యాదు మేరకు గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. వంశీ సహా 8 మందిపై కేసు నమోదైంది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వల్లభనేని వంశీ ఇప్పటికే విజయవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈరోజు బెయిల్ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో తీర్పు రానుంది. ఈ కేసులో బెయిల్ వచ్చినా.. నకిలీ ఇళ్ల పట్టాల కేసులో నూజివీడు మేజిస్ట్రేట్ కోర్టు రిమాండ్ విధిస్తే వంశీకి మరలా జైలు తప్పదు. ఇది చాలదన్నట్టు- నేడు మరో కేసు నమోదయింది.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



వైరా, మే 16 (నినాదం న్యూస్): వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంతటోలు బడ్జెట్లో ఉన్న ప్రజా సంక్షేమ ఎక్కడ కుంటు పడకూడదని ఉద్దేశంతో ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను కల్పించంగా వారికి అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అనేటి చర్యలు తీసుకొని ఈనాడు ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించ చేటమే కాకుండా ఏదైతే హామీ ఇచ్చిందో హామీ ప్రకారం నిరుపేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ వారి కుటుంబంలో వివాహంలో హార్దిక నిబంధన ఉండకూడదని ఆడకూతురి వివాహానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్థిక సహాయం కింద ఈఆర్థిక సహాయానికి ప్రభుత్వం అందించడం జరిగింది. ఈప్రభుత్వాన్ని రేవంత్‌రెడ్డి నాయకత్వం మీరంతా ఆశీర్వదించాలని మీ అందరిని కోరుకుంటున్నాను. ఈ ఆర్థిక సహాయాన్ని మీ ఆర్థిక వ్యక్తులు బాటుకు ఎంతగానో దోహదపడు తుందని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ ఆడ కూతురు వివాహ కానుక ప్రభుత్వ అందించడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కొన్ని ఆడారు. అదే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులు ఉద్దేశించి ఈనాడు ఎందరో వైద్య నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారా వారు ఆర్థిక అవసరాల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఎంతో కొంత వారు వైద్య చికిత్సల కొరకు సహాయం అందం వాళ్ళనే సదుద్దేశంతో ఈరోజు వారికి సీఎం సహాయ నిధి కింద రోగులకు హాస్పటల్ వైద్య ఖర్చుల నిమిత్తం అందించడం జరుగుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం అందించటం చాలా మంచి ఆలోచనని వారి ఆరోగ్య అవసరాలను తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా ముందుంటుందని ఇలా వైద్యానికి ఆర్థిక సాయం చేయడం రాష్ట్ర ప్రభుత్వం చేయడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మచ్చ బుజ్జి,శీలం చంద్రశేఖర్ రెడ్డి, చింతనిప్పు మాధవరావు, ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు,శీలం నాగిరెడ్డి, షేక్ సైదా, తేమ్మల సత్యం, శ్రీరాము నేని తిరుపతి రావు, నర్వనేని అశోక్, కట్ల సంతోష్, కొలికొండ వీరభద్రం, జబ్బాజి నాగ రాజు, మోరంపూడి మధు, నాగనబోయిన కృష్ణ, పఠాన్ జాన్, తడిక మళ్ళ నాగేశ్వరాలు, కొరివి కాటమరాజు, తెల్లూరి వీరయ్య, ఎంఆర్ఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి

### వైరా ఎస్సై రామారావు



వైరా మే 16 (నినాదం న్యూస్) యువత గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వైరా ఎస్సై వి రామారావు యువతకు సూచించారు. శుక్రవారం ఎస్సై రామారావు మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యులలో లేదా బంధువులలో, స్నేహితులలో ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు అయినట్లయితే అలాంటి వారి వివరాలను పోలీసులకు అందించాలని ఆయన సూచించారు. గంజాయి పెంచిన, ఇతర నిషేధిత మత్తు పదార్థాలు పెంచిన, రవాణా చేసిన అలాంటి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని సూచించారు. యువత గంజాయికి బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవటంతో మత్తుకు అలవాటు కావడంతో జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు కుటుంబ సభ్యులు మానసిక క్షోభకు గురవుతున్నారని తెలిపారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని, గంజాయి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూల కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .అదేవిధంగా తెలియని వ్యక్తులు మీకు ఏమైనా పట్టుకోమని ఇస్తే వాటిని పట్టుకోవద్దని ఎస్సై రామారావు సూచించారు.

పందిళ్ళపల్లి మత్స్య సహకార సొసైటీ

## అక్రమాలను అరికట్టాలి

**సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలి**
**కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న మత్స్య శాఖ ఏడి**
**విలేకరుల సమావేశంలో బాధితులు**



**ఖమ్మం, మే16(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో గత 12 ఏండ్లుగా జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, వారసత్వ సభ్యత్వం పేరుతో వసూళ్లకు పాల్పడిన సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీని రద్దు చేయాలని బాధితులు సింగారపు వీరమల్లు, సింగారపు వీరభద్రం, లింగం సైదులు అన్నారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడుతూ... పందిళ్ళపల్లి (పెద్దచెరువు) మత్స్య సహకార సొసైటీలో సుమారు 149 మంది సభ్యులు ఉన్నా రన్నారు. సొసైటీ అధ్యక్ష కార్యదర్శులుగా లింగబోయిన వెంకటే శ్వర్లు(బుజ్జి), షేక్ సైజాని, 9మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీ 149 మంది సభ్యులలో సుమారు 48 మంది తండ్రులు చనిపోతే వారసత్వంగా వారి కొడుకులకు సభ్యత్వం పేరుతో రూ. 6వేల నుండి ఎక్కువ మొత్తంలో వసూలు చేసి సభ్యత్వం ఇవ్వ కుండా మత్స్య శాఖ ఏడికి ఇతరులకు ఇచ్చామని 12 ఏళ్లుగా కాలయాపన చేస్తూ మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై మత్స్య శాఖ ఏడికి మూడుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. గ్రీవెన్స్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేశామని, కలెక్టర్ ఆదేశాలు కూడా మత్స్యశాఖ ఏడి బేఖాతర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారసత్వ సభ్యత్వంపేరుతో నాలుగైదు లక్ష లు, అదేవిధంగా కొత్త సభ్యుల పేరుతో 50మంది దగ్గర రూ.50 వేలను పందిళ్ళపల్లి మత్స్య శాఖ సహకార సొసైటీ, మత్స్యశాఖ ఏడి సహకారంతోనే ఈ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపిం చారు.గతంలో అక్రమాలకు పాల్పడిన ఏడి సస్పెండ్ అయిన అది. కారులకు బుద్ధి రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికా రులు విచారణ జరిపి న్యాయంచేయాలని బాధితులు వేడుకున్నారు.

## నేడు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె రన్



**నిజామాబాద్ ప్రతినిధి, మే 16 (నినాదం న్యూస్) :** హైపర్ టెన్షన్ పై అవగాహన కోసం నిజామాబాద్ నగరంలోని మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు మెడికవర్ ఆసుపత్రి ఇంటర్వేషనల్ కార్డియాలజిస్టు డా. సందీప్ రావు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మే 17న ప్రపంచ హైపర్ టెన్షన్ డే (బీసీ దినోత్సవం)ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు హైపర్ టెన్షన్ డే రోజున నిజామాబాద్ నగరంలోని మెడికవర్ ఆసుపత్రి నుంచి పూలాంగ్ చౌరస్తా వరకు అక్కడి నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు 2 కెరన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డా.సందీప్ రావు మాట్లాడుతూ నేటి పరిస్థితుల్లో హైపర్ టెన్షన్ అనేది అందరిలో కనిపించే సాధారణ సమస్య అని దానిని గుర్తిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకునే అవకాశం ఉందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహించిన సర్వేలో ప్రతి వంద మందిలో బీపీ ఉన్నట్లు, 50 మంది మాత్రమే తెలుసని అన్నారు. సాధారణంగా బీపీ అనేది కొందరే పరీక్షించుకోవాలని ప్రజల్లో అపోహ ఉందని పేర్కొన్నారు. 35 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బీపీని పరీక్షించుకోవచ్చని అన్నారు. వంద మందిలో 50 మందికి మాత్రమే తమకు బీపీ ఉందని గుర్తించగా వారిలో 25 శాతం మందికి మాత్రమే అది కంట్రోల్ ఉంటుందని తెలిపారు. బీపీ కంట్రోల్ లో లేకపోతే గుండెపోటుతో పాటు పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ కూడా 35 ఏళ్ళ దాటిన వారు కచ్చితంగా బీపీ పరీక్షలు నిర్వహించుకోవాలి, బీపీ ఉన్న వారు కచ్చితంగా దానిని కంట్రోల్ లో ఉంచుకునేందుకు మందులు వాడాల్సిందేనని తెలిపారు. బీపీ కంట్రోల్ లో లేకపోతే ఫిజిషియన్ ను కానీ కార్డియాలజిస్టును సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 20 నిమిషాల నుంచి అరగంట పాటు వ్యాయామం చేయాలని సూచించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వారికి అవగాహన కల్పించేందుకు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహిస్తున్నామని దానిని విజయవంతం చేయాలని కోరారు.

## పెద్దగొల్లగూడెంలో ఘనంగా ముగిసిన పెద్ద కోర్రాజుల జాతర





**దమ్మపేట, మే 16(నినాదం న్యూస్):** గిరిజన సాంప్రదాయంగా వస్తున్న పెద్ద కొర్రాజుల జాతర మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో ఆదివాసి నాయకపోడు తెగవారు ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఈనెల 12న ప్రారంభమై శుక్రవారంతో ఘనంగా ముగిసింది. ప్రతి ఏటా ఐదు రోజులు పాటు నిర్వహించే జాతరలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సేవలు నిర్వహించడం జరుగుతుంది. జాతరలో భక్తులు గంపలు వెల్లదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సాంప్రదాయ ఆయుధాలు తీసుకొస్తారు. గురువారం సరువులు తీసుకొచ్చి కొలబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఉదయం నిప్పుల గుండాల్లో నడిచే కార్యక్రమాన్ని వేల మంది భక్తుల మధ్య నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతరలో డోలు చప్పుళ్ళు గణాచారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ జాతర మహోత్సవాన్ని తిలకించడానికి చుట్టుపక్కల పలు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసిపి మాతృమూర్తి దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్



**ఖమ్మం,మే 16(నినాదం న్యూస్):** మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లి బాబు యాదవ్ శుక్రవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కామేపల్లి మండలం రుక్కి తండాకి చెందిన బానోత్ రాజు నాయక్-రాణిల కూతురు సరిత - భోగేశ్వరరావు (శివకుమార్)ల వివాహ కార్యక్రమానికి సంబంధించి జరిగిన ప్రధానం కార్యక్రమంలో పాల్గొని తదనంతరం పండితాపురం గ్రామానికి చెందిన ఏసిపి బానోత్ నందిరాం ( ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఏసీపీగా పనిచేయుచున్నారు) మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) ఇటీవల వృద్ధాప్య అనారోగ్య కారణాలతో మరణించడంతో శుక్రవారం జరిగిన దశదిన కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏసీపీతోపాటు వారి సోదరులైన బానోత్ శ్రీను బానోతు రాములు, బానోత్ లచ్చిరాం కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, మేకల మల్లికార్జున్, ధరావత్ పాండ్యా, బానోతు భీముడు, శీలంపుల్లయ్య పాటిబండ్ల ప్రసాదు భూక్యా నాగేంద్రబాబు, బానోతు వీరనాగులు బానోతు ముత్తయ్య, బానోతు శ్రీను, బానోతు వీరన్న దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, గుగులోత్ రవి, ఉబ్బని సత్యం, ధాన్య, నాగార్జున, లకావత్ రాములు, బిక్షం,లాకావుత్ నరేష్ లాకావత నెహ్రూ బంధుమిత్రులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత

**ఇద్దరి అరెస్ట్... 400గ్రాముల గంజాయి సీజ్**



**నిజామాబాద్ ప్రతినిధి, మే 16 (నినాదం న్యూస్) :** నిషేధిత గంజాయి అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ సీహెచ్.విలాస్ తెలిపారు. గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు నవీపేట్ లోని రైల్వే స్టేషన్, శివాజి చౌక్ వద్ద దాడి చేసి దర్యాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం, ఖురేషీ చోటు మియా అనే ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక్కొక్కరి వద్ద నుంచి 400 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీంతో గంజాయిని సీజ్ చేసి నిందితులను తదుపరి చర్యల నిమిత్తం నిజామాబాద్ ఎస్ఎచ్ఓకు అప్పగించినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ సింధు, సిబ్బంది చంద్ర మోమన్, నీలిరాజు, కిరణ్ కుమార్, నర్సయ్య చారీ, సాగర్ రావు, సలీం, భూమేశ్వర్, గోపి, కార్తిక్, దశ పాల్గొన్నారు.

## మండల సమైక్యకు ఆర్టీసీ బస్సు



**భీమదేవరపల్లి మే 16 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తీసుకువచ్చిన ఇందిర మహిళా శక్తి పథకంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం లోని భరతమాత మండల సమాఖ్య కు ఆర్టీసీ బస్సు రావడం జరిగింది.ఆర్ టి సి బస్ కొనుగోలు కోసం ప్రభుత్వం నుండి 30,00,000 లక్షలు (అక్షరాల ముప్పై లక్షల) రూపాయాలు సి ఐ ఎఫ్ రూపంలో రావడం జరిగింది. మండల సమాఖ్య నుండి 6,00,000, లక్షల రూపాయలు కలిపి మొత్తం 36,00,000 లక్షల రూపాయలు ఎస్ బి ఐ ముల్కనూర్ బ్యాంక్ నుండి టీ జి ఎస్ ఆర్ టి సి ఖాతాకు శుక్రవారం రోజు బదిలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం దేవానంద్ ,బ్యాంక్ మేనేజర్ నాగరాజు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎం.డి శభాన , కార్యదర్శి రజిత ,కోశాధికారి హైమావతి, మండల సమాఖ్య అకౌంటెంట్ పాల్గొన్నారు.

## మృతి చెందిన పార్టీ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి అజయ్ పరామర్శ



**ఖమ్మం,మే 16(నినాదం న్యూస్):** ఇటీవల మృతి చెందిన పార్టీ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. శుక్రవారంఖమ్మం 8వ డివిజన్ గోపాలపురం బిఆర్ఎస్ యువజన నాయకుడు కొర్ర లోకేష్ ఇటీవల యాక్సిడెంట్లో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. ఆయన వెంట మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్ జె సి కృష్ణ, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## 20న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీలు



**ఖమ్మం,మే 16(నినాదం న్యూస్):** దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘా జాతీయ సమితి పిలుపులో బాగంగా ఈనెల 20 న జిల్లా వ్యాప్తంగా నిరసన ర్యాలీలనీ జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారులి. శుక్రవారం ఐఎన్టియుసి జిల్లా కార్యాలయంలో ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు అధ్యక్షతన అఖిలపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఐఎన్టియుసి, ఏఐటియుసి, సిఐటియు, టి యు సి ఐ, ఏఐకేఎస్, ఏఐకేఎస్, ఏఐయుకేఎస్, కాంగ్రెస్ కిసాన్ సెల్, బి కే యం యు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ల నాయకులు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం మూడవసారి అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా దేశంలోని కార్మికులు అన్ని వర్గాల సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ఆందోళనకరమైన పరిస్థితులు కలిగిస్తున్నాయన్నారు. మూడవసారి అధికారానికి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం అత్యధిక శాతం శ్రామిక ప్రజల జీవితాలు వారి జీవనోపాధిపై దాడిచేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడానికి దారుణంగా ప్రయత్నిస్తూ పేదరికం, ఆకలి మరియు పోషకాహార లోపం మరియు నిరుద్యోగం, ఆకాశాన్ని అంటుతున్న ధరలను పెంచి, కార్పొరేట్ మరియు పెద్ద వ్యాపార సంస్థలు లాభాలను పొందేలా అన్ని కాలాలలోనూ గరిష్ట స్థాయికి పెంచుకుంటుందన్నారు. 2017-2018 సంవత్సరం మరియు 2023 - 2024లో అధికారిక లెక్కల ప్రకారం కార్మికుల వేతనాలు తగ్గాయని నివేదిక వెల్లడిస్తుందన్నారు. దేశంలో ఒక ప్రక్క నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుంటే, ఉపాధి పెరుగుదల 1.5 శాతం మాత్రమే అంటే దేశంలో నిరుద్యోగ భూతం ఎంత దారుణంగా కరాలనృత్యం చేస్తుందో ఊహించుకోవచ్చున్నారు. పురుష కార్మికులు రోజుకు రూ.203 నుండి రూ.242 వరకే సంపాదిస్తున్నారని, మహిళలు రూ.128 నుండి రూ.159 వరకు సంపాదిస్తున్నట్లు ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయన్నారు. మరోప్రక్క కార్పొరేట్ రంగం తన లాభాలు 22.3 శాతం పెరిగాయని చెపుతూ అదే ఆర్థిక నివేదిక ప్రతిబింబిస్తుంటే ప్రభుత్వం మోసపు మాటలతో దేశం వెలిగిపోతుందని, అచ్చేదిన్ ఆయేగా అని కేంద్ర ప్రభుత్వం చెపుతుంటే, కార్మికులు, పేదలు సచ్చేదినం వస్తుందని వారు వాపోయారు. దేశంలో అసమానతలు పెరుగుతున్నాయి. 5 శాతం జనాభా కలిగిన కార్పొరేట్, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల సంపద 70, శాతం పెరుగగా, మరోప్రక్క పేద, మధ్యతరగతి కార్మికవర్గం నుండి వచ్చిన 50 శాతం మందికి, సంపదలో కేవలం 3 శాతం మాత్రమే ఉంటే కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం అసమానతలను పెంపొందిస్తుందని వారు విమర్శించారు. యూనియన్, గుర్తింపు, సామూహిక బేరసారాలు, ఆందోళనలు/పోరాటాలు, సమ్మె హక్కులతో సహా నిరసన చేసే ఏ విధమైన సామాజిక అభిప్రాయ వ్యక్తీకరణలకు సంబంధించిన అన్ని హక్కులను లాక్కోవాలని కేంద్రం చూస్తుందన్నారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయా ల్సిందేనని వారు ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు సరాల నరేష్ నాయుడు, జిల్లా నాయకులు పాలవంచ కృష్ణ,ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు టి విష్ణువర్ధన్, ఉపాధ్యక్షులు జిల్లా ఉపేందర్, టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామ య్య, కాంగ్రెస్ కిషన్ సెల్ అధ్యక్షులు ఎం. శేఖర్‌గౌడ్,ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, ఏఐకే జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, బికేఎంయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పగిడిపల్లి ఏసు,తాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎర్ర శ్రీనివాసరావులి, తదితరులు పాల్గొన్నారు.

బాలరాజుగూడెంలో రైతు ముంగిట్లో

## శాస్త్రవేత్తలు అవగాహన సదస్సు



**దమ్మపేట, మే 16(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని బాలరాజుగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ కుర్సం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అశ్వరావుపేట అగ్రికల్చర్ కాలేజీ బృందం వారిచే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించాలని తెలిపారు. ఇటీవల కాలంలో రైతులు అధిక దిగుబడి కోసం అవసరానికి మించి రసాయన ఎరువులు వాడుతున్నారని, దాని ప్రభావం వాతావరణం, రైతుల ఆరోగ్యంపై పడుతుందన్నారు. అంతే కాకుండా పెట్టుబడుల ఖర్చు పెరుగుతుందని వివరించారు. రైతులు విత్తనాలు పురుగుల ముందులు కొనుగోలు చేసేటప్పుడు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సాగునీటి పొదుపు భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పిస్తుందన్నారు. పంట మార్పిడి విధానం ద్వారా రైతులకు ఆదాయమే కాకుండా నెల పాడవకుండా ఉంటుందని తెలిపారు. సుస్థిర వ్యవసాయం వల్ల రైతులకు పెట్టుబడులు తగ్గి అధిక లాభాలు చేకూరడమే కాకుండా నెల సారవంతంగా ఉంటుందని ప్రతి ఒక్కరు సుస్థిర వ్యవసాయం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర రావు, గ్రామ రైతులు, వార్డు నెంబర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధిని అరికడదాం: డా. రేవంత్



**ఆళ్లపల్లి మే 16 నినాదం న్యూస్)** చేయి చేయి కలుపుదాం డెంగ్యూ వ్యాధిని అరికడదాం.. అని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రేవంత్ అన్నారు. శుక్రవారం జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెంగ్యూ వ్యాధి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైక్రోస్కోప్ లో కూడా కనిపించని ఆర్బో వైరస్ అనే సూక్ష్మ క్రిమి వలన వచ్చే వ్యాధి డెంగ్యూ జ్వరంమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి. సులోచన, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి, ఏఎన్ఎం సావిత్రి, స్టాఫ్ నర్స్ సునీత, హెల్త్ అసిస్టెంట్ నరేష్ పాల్గొన్నారు.

## సాయినాధుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే జారె దంపతులు



**దమ్మపేట, మే 16(నినాదం న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శుక్రవారం కుటుంబ సమేతంగా మహారాష్ట్రలోని షిర్డీ వెళ్లి సాయినాధుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు ఎలప్పుడు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, సాయిబాబా ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరినట్లు తెలిపారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ర్యాలీ



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో (నినాదం):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే సీతారాం ఆదేశాలతో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ, చికెన్ గున్యా, జికా, ఎల్లో ఫీవర్, మలేరియా లాంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఉద్యోగులు డెంగ్యూ లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారుతీవ్రమైన జ్వరం,చర్మం పై ఎర్రటి మచ్చలు,తల నొప్పి,మోకాళ్లు, కండరాల నొప్పులు,వాంతులు, విరేచనాలునోటి రక్తస్రావం, ముక్కు రక్తస్రావం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.నివారణ చర్యలలో భాగంగాఇంట్లో నిలిచిపోయిన నీటిని శుభ్రపరచడం, మస్కిటో నెట్లు ఉపయోగించడం,మస్కిటో రిపెలెంట్లను వాడడం,దోమలు నివసించే వీలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వంటి కార్యక్రమాలను ప్రజలందరూ పాటించడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ వంటి విషపూరిత జ్వరాల వ్యాప్తిని ప్రజల భాగస్వామ్యంతో అరికట్టడం సాధ్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్, వాసుదేవ్ డెమో, అశోక్ ఎంటిఏస్, మరియు డిఎంహెచ్వో సిబ్బంది పాల్గొన్నారు .

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ సర్పంచ్ హేమలత నరేందర్ రావు



**చింతపల్లి, మే 16 (నినాదం న్యూస్) :**
మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన ఉడుత దశరథ కుమారుడు రామ లింగం యాదవ్, లలిత ల వివాహం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్ రావు, మాజీ ఎంపీటీసీ కంబాలపల్లి స్వాతి యాదగిరి,లు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వారితో పాటు గుణమోని సైదులు, నాగమల్ల గిరి, తుళ్ళ రమేష్, కంబాలపల్లి జంగయ్య, మొహమ్మద్ ముబీనా, ఊజ్జిని సంతోష్ రావు బల్దూరి గోపాల్, జక్కుల కొండల్, నారీమల్ల శ్రీను, నారిమల ప్రకాష్, కంబాలపల్లి ప్రభాకర్, ఉడుత బుచ్చయ్య, జక్కుల శేఖర్, చిట్టి సిహెచ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు అంతంతమాత్రమే



**మహాదేవపూర్ మే 16, ( నినాదం న్యూస్ ):**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు సంబంధించిన అభివృద్ధి పనులు అంతంత మాత్రం గానే నిర్వహించారని బిజెపి నాయకులు ఆరోపించారు. శుక్రవారం పుష్కర స్నానం ఆచరించి శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ని దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పుష్కరాల అభివృద్ధి కోసం ప్రభుత్వం 25 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని అభివృద్ధి పనులు మాత్రం అంతంతమాత్రంగానే కొనసాగించారని 25 కోట్ల రూపాయలు ఏం చేశారని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్ ప్రయోగరాజ్ తరహాలో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నామని గొప్పలు చెప్పుకోవడమే తప్పితే ఇక్కడ చూస్తే చుట్టూ ఉన్న నాలుగు రాష్ట్రాల నుండి లక్షల్లో ప్రజలు వస్తారని వారికి సరి అయిన సౌకర్యాలు ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకే కాంట్రాక్టులు ఇచ్చి పనులు చేపించారని కనీసం భక్తులు సేద తీరడానికి టెంట్లను సైతం వేయలేదని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, నిషిధర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి, నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్ శెట్టి మనోజ్, ప్రధాన కార్యదర్శి మహేష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీధర్, తో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేటు వద్దు.. గవర్నమెంట్ ముద్దు



**మల్హర్ మే 16 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం మల్లారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తో మరియు మాజీ ఎస్ఎంసి చైర్మన్ ల తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు విద్యార్థుల తల్లిదండ్రులతో గవర్నమెంట్ స్కూల్లో కి చేర్పించాలని స్కూల్ లో మంచి విద్య మంచి భోజనం ఆట పాట అందిస్తామని అన్నారు. ప్రైవేటు వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు అని అన్నారు. ఇందులో కోట లింగయ్య,వారణాసి హరిప్రసాద్. లింగన్నపేట శ్రీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు మోటార్లను భద్రపరుచుకోవాలి

### -అనంతగిరి మండల ప్రజలకు పలు సూచనలు
### -ఎస్సై నవీన్ కుమార్



**కోదాడ(అనంతగిరి )మే 16 (నినాదం న్యూస్):**
చోరీలో జరిగే అవకాశం ఉన్నందున వేసవిలో రైతులు పంట పొలాల వద్ద ఉన్న మోటార్లు ఇతర పరికరాలను భద్రపరుచుకోవాలని అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్ మండల రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ...రైతుల వ్యవసాయ భూముల వద్ద ఉన్న మోటర్లు, ట్రాన్స్ఫా ర్మర్ల వద్ద దొంగలు కాపర్ వైర్లు చోరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. కాబట్టి స్థానిక రైతులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి తమ వ్యవసాయ మోటర్లు విద్యుత్ వైర్లు ఇతర పరికరాలు భద్రపరుచుకోవాలని ఆయన తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు తమ వ్యాపార సంస్థల్లో, తమ నివాసాలలో ఉన్న విలువైన వస్తువులను భద్రపరుచుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో ఊరు ప్రయాణాలు చేసేవారు.ఆరు బయట నిద్రించేవారు తమ యొక్క నగదును, బంగారం వెండి ఇతర విలువైన వస్తువులను జాగ్రత్తపరచుకోవాలని ఆయన సూచించారు. రైతులు వరికొయ్యలకు నిప్పు పెట్టవద్దని, నిప్పు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. రైతులు మేతకు పశువుల ను వదిలిపెట్టడం వల్ల అవి దొంగలించబడే అవకాశం ఉందని, రైతులు పశువులను రాత్రి వేళలో మేతకు వదల వద్దని వారు రైతులకు సూచించారు.

## అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టిన కారు

### -ప్రమాదంలో ఒకరు మృతి



**కోదాడ (మునగాల), మే 16(నినాదం న్యూస్):**
అదుపుతప్పి కారు డివైడర్ ను ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మిగిలిన నలుగురికి స్వల్ప గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాకత గూడెం గ్రామం వద్దగల ఫ్లైఓవర్ పై చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం...హైదరాబాద్ పట్టణంలోని సనత్ నగర్ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ కలీక్ (25) అతని స్నేహితులు మహమ్మద్ కైసర్ అలీ, అబ్దుల్లా అంజాద్ లు వారి స్నేహితుడు అయిన దిలీప్ కుమార్ కారు తీసుకొని డ్రైవర్ మహమ్మద్ యాసిన్ ఖాన్ తో హైదరాబాదు నుండి విజయవాడకు మేకలు కొనేందుకు వెళ్తున్నారు. మార్గమధ్యలో మహమ్మద్ అబ్దుల్ కలీక్ కారు తీసుకుని నడుపుతుండగా బరకత గూడెం గ్రామం ఫ్లైఓవర్ మీదకి వచ్చేసరికి మృతుడు కారును అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో కారు అదుపుతప్పి కుడివైపు డిబేడలను ఢీకొట్టడంతో, కారు తిరగల పడింది. మృతిని తలకు ఇతర చోట్ల బలమైన గాయాలు తాగడంతో కోదాడ ప్రభుత్వాసుపత్రికి 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లుగా తెలిపారు మిగిలిన వారికి స్వల్ప గాయాలయ్యాయని మృతుడు హౌస్ కీపర్ గా ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు అని తెలిపారు. మృతుని బాబాయ్ మహమ్మద్ అబ్దుల్ హబీబ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.

# ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గిరిజనుల ధర్నా





**మంగపేట, మే 16 ( నినాదం న్యూస్ ) :**
మండలంలోని గొల్లగూడెం ఇసుక క్వారీ నిర్వహణ కోసం రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మండలం లోని రాజుపేటకు చెందిన గిరిజనులు మంగపేట ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఎంపీడీఓ డౌన్ డౌన్ అంటూ మంగపేట ఎంపీడీఓకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గొల్లగూడెం ఇసుక క్వారీ నిర్వహణ కోసం రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో పెసా గ్రామ సభ నిర్వహించాల్సి ఉండగా రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో గురువారం పెసా గ్రామసభ నిర్వహిస్తున్నారన్న సమాచారం తెలియడంతో తాము రమనక్కపేటలో పెసా గ్రామ సభ జరుగుతున్న ప్రదేశంకి వెళ్లి గొల్లగూడెం ఇసుక క్వారీ నిర్వహణ కోసం రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో పెసా గ్రామ సభ నిర్వహించాల్సి ఉండగా రమణక్కపేటలో ఎలా నిర్వహిస్తారని, పెసా గ్రామాల పరిధి జాబితా ప్రకారం పెసా గ్రామ సభ నిర్వహించాలని మంగపేట ఎంపీడీఓను, ఇతర అధికారులను నిలదీయగా పెసా గ్రామ సభను వాయిదా వేస్తున్నామని తమకు హామీ ఇవ్వడంతో ఎంపీడీఓ ఇచ్చిన హామీ మేరకు తాము అక్కడ నుండి వెళ్లి పోయామన్నారు. అయితే గొల్లగూడెం ఇసుక క్వారీ నిర్వహణ కోసం రమణక్కపేటలో పెసా గ్రామ నిర్వహించామని మంగపేట ఎంపీడీఓ తెలిపినట్లు శుక్రవారం పత్రికలలో న్యూస్ రావడంతో తాము విస్తుపోయామన్నారు. ఈ విషయంపై ఎంపీడీఓ ను నిలదీయడం కోసం ఎంపీడీఓ కార్యాలయంకు రాగా ఎంపీడీఓ అందుబాటులో లేరని అన్నారు. గొల్లగూడెం ఇసుక క్వారీ నిర్వహణ కోసం రమణక్కపేటలో గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభను రద్దు చేసి రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎంపీడీఓ కార్యాలయంకు ఎదుట టెంట్ వేసి వంటావార్పు కార్యక్రమం చేపడతామని తెలిపారు. అంతే కాక ఈ విషయాన్ని రాష్ట్ర ఎస్టీ కమీషన్ కు, మహిళా కమీషన్ కు, మానవ హక్కుల కమీషన్ వరకు వెళ్లి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. అనంతరం రమణక్కపేటలో గురువారం నిర్వహించిన పెసా గ్రామ సభను రద్దు చేసి రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్ కు వినతి పత్రం అంద చేశారు.

## రెగ్యులర్ ప్రయాణికులకు ఆర్టీసి సన్మానం

**నర్సంపేట, మే 16(నినాదం):**
బస్సు లో రెగ్యులర్ గా ప్రయాణం చేస్తున్న ప్రయానీకులకు ఆర్టీసి నర్సంపేట యాజమాన్యం నర్సంపేట డిపోలో శుక్రవారం ఘనంగా సన్మానం చేసింది.నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనా లక్ష్మి ఆధ్వర్యంలో బస్సు లో ప్రయాణం చేస్తున్న నర్సంపేట పట్టణానికి చెందిన చల్ల సోమనర్సయ్య, కమలాపురం గ్రామానికి చెందిన మూత్తినేని శ్రీలత లను శాలువాలతో సన్మానం చేసి, గులాబీ పూలు అందించడం జరిగింది. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన కండక్టర్ యాదగిరి ని శాలువా తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ప్రసూనా రాణి మాట్లాడుతూ డిపో ఉద్యో గులు గేట్ మీటింగ్ తో ప్రయానీకులను చిరునవ్వు తో పలకరించడంతో పాటు, మర్యాద పూర్వకంగా ఉండాలన్నారు.




ఈ కార్యక్రమం లో డిపో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్, అసిస్టెంట్ ఇంజనీర్ ప్రభాకర్, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్ళాలి

### ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి

**నర్సంపేట, మే 16 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేసే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి అన్నారు. నల్లబెల్లి మండల కేంద్రంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నిర్మాణ, సంస్థాగత సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాదవరెడ్డి మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుండి పటిష్టపరచడం కోసమే నూతన కమిటీ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. గ్రామం, మండలం, బ్లాక్ స్థాయిలో కమిటీ లు వేయడం జరుగుతుందన్నారు. సంహోత్సరం కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను నూతనంగాఎన్నికైన కమిటీ సభ్యులు ప్రచారం చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో నూటికి తొంబై శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విదంగా నూతన కమిటీ సభ్యులు ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే మాదవరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, జిల్లా మహిళాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ణాటి పార్వతమ్మ, తోకల శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల తిరుపతి రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ రాజీవ్ యువవికాసం

- రాజీవ్ యువ వికాసం పథకంకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు
- కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ (అనంతగిరి),మే16 (నినాదం న్యూస్):**
నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కోసం ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్ ఉండాలని సోషల్ మీడియా మీడియాలో వస్తున్న ప్రచారంలో నిజం లేదని కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో నిరుద్యోగు లకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతోఅమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం మే 15 నాటికి జిల్లా సెలక్షన్ కమిటీ పరిశీలన చేసి మే 28 నాటికి అర్హుల ఎంపిక జరుగుతుం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి నియోజక వర్గాల వారిగా లబ్ధిదారులకు రుణం అందించడం జరుగుతుందన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో 57 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగఅవకాశాలు రానీ నిరు ద్యోగుల కోసమే దేశంలో ఎక్కడ లేని విధంగా 9వేల కోట్ల రూపాయ లతో నిరుద్యోగ యువత స్వయంశక్తి తో ఎదిగేలా రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయడం జరుగుతుం దన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు అమలు చేస్తున్న ఈ పథకం లబ్ధిదారులకు సిబిల్ స్కోర్ ఉండాలని చెప్తున్న మాటలు , ప్రచారాలు మండల ప్రజలు లబ్ధిదారులు నమ్మవద్దని అన్నారు. గత నాలుగేళ్లుగా ఎస్సీ, ఎస్ టి, బి, సి, మైనార్టీ ఇతర కార్పొ రేషన్ల లోన్లు పొందిన వారికి కాకుండా ఇంతవరకు ఏ రుణం పొందని అర్హులకే ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

## దుక్కి దున్నకుండ పంటల సాగు నేల ఆరోగ్యానికి మేలు

**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్):**
దుక్కి దున్నకుండా పంటల సాగు నేల ఆరోగ్యానికి మేలు అని డిడిఎం జయప్రకాష్ అన్నారు. శుక్రవారం నాబార్డు వారి ఆర్థిక సహకారంతో కృషి జమ్మికుంట కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో దుక్కి దున్నకుండా పంటల సాగు – సగుణ పునరుత్పాదక పద్ధతి ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిడియం జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు కరీంనగర్ ప్రకాష్ మాట్లాడుతూ నాబార్డ్ వారి ఆర్థిక సహాయంతో కరీంనగర్ జిల్లాలోని 3 మండలాల్లో గల 16 గ్రామాల్లోని 25 మంది రైతులతో ఒక్కొక్కరి చొప్పున 25 ఎకరాలలోని వ్యవసాయ క్షేత్రంలో దుక్కి దున్నకుండా పంటల సాగు పైన ప్రయోగాత్మకంగా పరిశీలన చేయడం జరుగుతుందని తెలియచేశారు. అలాగే వ్యవసాయం లో ఇటువంటి నూతన సాంకేతిక పద్ధతులకు నాబార్డ్ వారు ముందు ఉండి ఆర్థికంగా సహాయపడుతూ ప్రోత్సహిస్తామని అన్నారు. జిల్లా ఉద్యాన వన %ు% పట్టు పరిశ్రమ శాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సగుణ పునరుత్పాదక పద్ధతి నేల రక్షణ కి పునాది లాంటిదని పునాది బాగుంటేనే నేల నిర్మాణం, నేల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ పద్ధతి ఒక సుస్థిర వ్యవసాయ పద్ధతి అని, ఇలా దుక్కి దున్నకుండా చేయడం వల్ల నేల ఆరోగ్యం క్రమక్రమంగా బాగుపడుతుందని అంతే కాకుండా రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించవచ్చునని తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడవచ్చునని చెప్పారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆంజనేయులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ ఇటువంటి నూతన విధానాలను కలిసి కట్టుగా చేయడం వల్ల వాటిలో ఉన్న లోటు పాట్లను సులభంగా తెలుసుకోవచ్చని అలాగే సాంప్రదాయ వ్యవసాయ పద్ధతికి దుక్కి దున్నకుండా చేసే పద్ధతి కి మధ్య వ్యత్యాసాన్నీ రైతులు గమనించాలని,వాటికి సంబంధించిన సమాచారాన్ని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల నుంచి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ సగుణ పునరుత్పాదక పద్ధతి రూపకర్త చంద్ర శేఖర్ బట్సాలె గూగుల్ మీట్ ద్వారా వారి యొక్క అనుభవాలను తెలియజేశారు.దీనిని ఎం.వి.రావు తెలుగు లోకి అనువదిస్తూ రైతులకు అర్థం అయ్యేలా వివరించడం జరిగింది.కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతిలో అవసరానికి మించి నీటిని అధికంగా వాడడం వల్ల ప్రకృతికి కూడా నష్టం కలుగుతుందని ఈ సమస్యలను అధిగమించడానికి సగుణ పునరుత్పాదక పద్ధతి అనగా దుక్కి దున్నకుండా పంటల సాగు ఉపయోగపడుతుందని ఇది పర్యావరణ హితమైన పద్ధతి అని తెలిపారు. ఇది భూమిని పరిరక్షించే శూన్య సాగు విధానం అని ఈ విధానంలో కలుపు యాజమాన్యం కీలకమైందన్నారు.




## డెంగ్యూ మహమ్మారిని తరిమికొడదాం



**నూతనకల్ మే 16 (నినాదం న్యూస్):**
డెంగ్యూ మహమ్మరిని తరిమి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ లిఖిత్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ తీశారు. డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటి ఆవరణంలో దోమలు రాకుండా వారి ఇంట్లో నీరు నిల్వ ఉంటే వెంటనే ఆ నీటిని తొలగించాలని డెంగ్యూ వ్యాధి లక్షణాలు నివారణ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండేలా ఆరోగ్య సిబ్బంది ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్, పీహెచ్ఎన్ తారమ్మ, ఆశ వర్కర్లు ,ఆరోగ్య సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ ఆత్మహత్య



**నూతనకల్ మే 16( నినాదం న్యూస్):**
ఆర్ఎంపీ డాక్టర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గడ్డమీది ఆదినారాయణ(35) శుక్రవారం తెల్లవారు నాలుగు గంటల సమయంలో వంట గదిలో చున్నీతో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామస్తులు,బంధువులు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ కలహాలతోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



**మంగపేట, మే 16 ( నినాదం న్యూస్ ) :**
సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భా గంగా శుక్రవారం మంగపేటలో ఒక అదనపు ట్రాన్స్ఫా ర్మర్ ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ మంగపేట ఇన్చార్జ్ ఏఈ కృష్ణారావు తెలిపారు. మంగపేట గ్రామంలో ఇంకా నాలుగు అదనపు ట్రాన్స్ఫార్మర్ల కోసం అంచనాలు పంపించడం జరిగిందని, మంగపేటతో పాటు కమలాపూర్, మల్లూరు, రాజుపేట, దోమెడ, తిమ్మంపేట, శనగకుంట, వాడగూడెం, అకినేపల్లి మల్లారం తదితర గ్రామాల్లో అదనపు ట్రాన్స్ఫార్మర్ల కోసం అంచనాలు వేసి అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. తొందర్లోనే పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ములుగు డివిజనల్ ఇంజనీర్ పులసం నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ మంగపేట ఇన్చార్జ్ ఏఈ కృష్ణారావు, కాంట్రాక్టర్ ఆక రవి , సబ్ ఇంజనీర్ వెంకటేష్, లైన్ ఇన్స్పెక్టర్ మధు, అసిస్టెంట్ లైన్ మెన్ ఉదయ్, నరేష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇస్లాం మతంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### -జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్

జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్):
మహమ్మద్ ప్రవక్త ఇస్లాం మతంపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన జమ్మికుంట పట్టణానికి చెందిన కె ఎస్ వి బహదూర్ రావు అనే వ్యక్తిపై పోలీసులు కేసును నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొహమ్మద్ ప్రవక్త తో పాటు ఇస్లాం పట్ల విద్వేషపూరిత కథనాలను వైరల్ చేస్తూ మతాల మధ్య చిచ్చు పట్టే ప్రయత్నం చేసిన వ్యక్తిపై ముస్లిం మైనారిటీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ సీపీకి సమాచారం అందించడం జరిగింది. కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు జమ్మికుంట పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సోషల్ మీడియాలో కుల మతాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రకటనలు చేసిన పోస్టులు పెట్టిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేముందు ఆలోచించి పెట్టాలని ఏ చిన్న పొరపాటు జరిగిన చర్యలు తీవ్రంగా ఉంటాయని గ్రూప్ అడ్మిన్లు కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. సోషల్ మీడియా వేదికగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెడితే క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని ఇలాంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలందరూ కూడా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అభివృద్ధి బాటలో ప్రజల భాగస్వామ్యం అభినందనీయం

- మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్



**జవహర్ నగర్, మే 16 (నినాదం న్యూస్):** అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యం అభినందనీయమని జవహర్ నగర్ ప్రగతికి నిరంతరం కృషి చేస్తున్నామని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ జ్యోతిరావు పూలే కాలనీలో కాలనీవాసుల సొంత నిధులతో మాజీ డిప్యూటీ మేయర్ సహకారంతో శుక్రవారం రూ. పది లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ఐదవ డివిజన్ గత కార్పొరేటర్ పదవీకాలంలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో సొంత నిధులతో యుజిడి పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. కార్పొరేషన్ ను మురుగు రహిత నగరంలా తీర్చిదిద్దుతున్నామని పనులు పూర్తయిన చోట కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ సహకారంతో సిసి రోడ్ల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగన బాలరాజు పటేల్, శ్రీమన్నారాయణ, మాధవ్, చంద్రమౌళి, మహేశ్వరి, మల్లమ్మ, విజయ, సుధాకర్, రామకృష్ణ, రామ్మోహన్, శ్రీకాంత్, లక్ష్మి, కల్పన, మనమ్మ, పవన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికుల సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

- ఐఎఫ్టీయూ జాతీయ కన్వీనర్ షేక్షావలి



**జవహర్ నగర్, మే16 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా నిరసిస్తూ కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఐఎఫ్టియు జాతీయ కన్వీనర్ షేక్షావలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న నిర్వహించ నున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెను కొన్ని అనివార్య కారణాలవల్ల జూలై 9న నిర్వహిస్తు న్నందున సమ్మెను స్వాగతి స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగం నిత్యవసర ధరలు పెరుగుదలతో ప్రజలు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని కార్మికులకు శాపంగా మారిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## బహదూర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మే 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించి లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో పేద ప్రజల దగ్గర నుండి పైసలు వాసులు చెయ్యడన్ని సొసైటీ సభ్యుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ లో ఉన్న త్రాగునీటి, డ్రైనేజి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చిన నోటీసుల వల్ల ఆందోళన చెందొద్దని ఆ నోటీసులకు సరైన సమాధానం ఇస్తూ ఉత్తరాలు రాసి సంబంధిత అధికారుల ఇవ్వాలని సూచించారు. పేద ప్రజలపై మళ్ళీ ఇలాం టివి పునరావృతం చేస్తే సాహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సాదు యాదవ్, సంబంధిత ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, బహదూర్ పల్లి సీనియర్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ సొసైటీ సభ్యులు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ళ నకిలీ పత్తివిత్తనాలు పట్టివేత

- విక్రయదారులపై కేసునమోదు
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ, సీఐ, ఎస్సైలు



**కొడంగల్, మే16 (నినాదం న్యూస్) :** 20 క్వింటాళ్ళ నకిలీ పత్తివిత్తనాలు పట్టి వేసి,అక్రమ విక్రయ దారులపై కేసునమోదు చేసినట్లు పరిగి డిఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి లు తెలిపారు. కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణి జి.తులసి తన సిబ్బందితో కలిసి అంగడిరాయిచూరు గ్రామంలో తనిఖీలు నిర్వహించగా నకిలీ పత్తివిత్తనాలు పట్టుబడ్డట్లు వారు పేర్కొన్నారు. కర్ణాటక ప్రాంతానికి చెందిన ఈ.కొండప్ప నాయుడు, నారాయణ పేట్ జిల్లా లోని కొత్తపల్లి మండలానికి చెందిన ఎం. వెంకటయ్య లు అంగడిరాయిచూరు గ్రామానికి చెందిన ఎం.పెద్దమల్లప్ప ఇంట్లో 35 బస్తాల నకిలీ పత్తివిత్తనాలు నిల్వ ఉంచినట్లు వ్యవసాయ అధికారిణి ఫిర్యాదు మేరకు తమ సిబ్బంది తో వెళ్ళి నిల్వ ఉంచిన నకిలీ పత్తివిత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. నిల్వ ఉంచిన 35 ప్లాస్టిక్ బస్తాలలో 20 క్వింటాళ్ళ విత్తనాలు ఉన్నాయని, వీటి విలువ సుమారు 40లక్షల రూపాయలు ఉన్నట్లు తెలిపారు. నిల్వ ఉంచిన బస్తలపై ప్రభుత్వ అనుమతి గాని, ముద్రణ తేదీ, వాడుక సమయం లాంటి ఎలాంటి సమాచారం లేనందున నకిలీ విత్తనాలుగా గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమ నకిలీ పత్తివిత్తనాల అమ్మకానికి పాల్పడిన కొండప్ప నాయుడు, వెంకటయ్య లపై పలు సెక్షన్ల కింద కేసునమోదు చేసినట్లు వారు తెలిపారు.

**దళారులను నమ్మి మోసపోవద్దు : డిఎస్పీ ఎన్.శ్రీనివాస్**




తొలకరికి సిద్ధమవుతున్న రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచిం చారు. ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణా లలో మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామా లలో అమాయక రైతులను మోసం చేసి నాణ్యత లేని కల్తీ విత్తనాలు అమ్మేందుకు విక్రయదారులు తిరుగుతుంటారనీ, ఇలాంటి వారిని నమ్మరాదనీ, నమ్మి మోసపోరాదనీ సూచించారు. కొడంగల్ సిఐ. శ్రీధర్ రెడ్డి, ఎస్సై జి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు

# ముస్లింలకు హజ్ ఒక పవిత్రమైన తీర్థయాత్ర

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్ ) :** ముస్లింలకు హజ్ ఒక పవిత్రమైన తీర్థయాత్ర అని, సంపూర్ణంగా హజ్ యాత్రలో ఆ అల్లా దయ అందరిపై ఉండాలని కోరుకుంటున్నానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం చందానగర్ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి నివాసంలో హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పూలమాలలు నమాజ్ రుమాలతో, శాలవతో సత్కరించారు. హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికులకు ప్రయాణం సురక్షితంగా సఫలంగా సాగాలని ఆకాంక్షిస్తూ వారికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికులకు ప్రయాణం సురక్షితంగా సఫలంగా సాగాలని ఆకాంక్షించారు. ఆ అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకుంటున్నామని తెలియచేసారు. హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం ప్రభుత్వం ప్రతి ఏటా అన్ని సౌకర్యాలు, సదుపాయాలు కల్పించినట్లుగా ఈ ఏడాది కూడా అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. సౌదీ అరేబియాలోని పవిత్ర నగరమైన మక్కాను సందర్శించడానికి ప్రపంచంలోని నలుమూలల నుండి వెళతారన్నారని అన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్ చంద్ర భావనపై ఆధారపడి ఉంటుందని, అందువల్ల, హజ్ తేదీలు ప్రతి సంవత్సరం భిన్నంగా ఉంటాయన్నారు. విభిన్న సామాజిక ప్రమాణాలు ఉన్నప్పటికీ లక్షలాది మంది ముస్లింలు ఒకే తెల్లటి వస్త్రాన్ని ధరిస్తే, అది యాత్రికులకు సమానత్వం- సంఘీభావాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు అక్తర్, అక్బర్ ఖాన్, ఖలీదు, నమీమ్, షమీ, నాయకులు రఘునాథ్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజద్ పాషా, యూసఫ్ పాషా, అలీ భాయ్, ఖలీద్ పాషా, సాజిద్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## డిఫెన్స్ ఏరియా బస్తీల పేదల భూములకు పట్టాలు

- భూ బదలాయింపు ప్రక్రియకు సంబంధించి డిఫెన్స్, బోర్డు అధికారులతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి,మే16,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ పరిధిలోని డిఫెన్స్ సివిల్ ఏవియేషన్ లాండ్స్ లో నివాసం ఉంటున్న దాదాపు పదివేల కుటుంబాలకు పట్టాల మంజూరుకు సంబంధించి బోర్డు సీఈవో మధుకర్ నాయక్ డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ దినేష్ కుమార్ రెడ్డి లతో ఎమ్మెల్యే గణేష్ సమావేశమై చర్చించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం భూ బదలాయింపు విషయంలో సానుకూలంగా ఉందని బోర్డు పరిధిలో ఎంత విస్తీరణలో పేదల బస్తీలు ఉన్నాయి. మొత్తం ఎంత మంది ఉంటున్నారు అన్న వివరాలు సమర్పిస్తే రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకొని భూ బదలాయింపు ప్రక్రియను ముందుకు తీసుకువెళుతుందని ఎమ్మెల్యే వివరించారు. డిఫెన్స్ సివిల్ ఏవియేషన్ లాండ్స్ పేదలకు పట్టాల మంజూరు పట్ల ఎమ్మెల్యే శ్రీగణేష్ ఇటీవలే సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడంతో పాటు జిల్లా కలెక్టర్ తో కూడా చర్చలు జరిపారు. ఇప్పుడు తాజాగా బోర్డు సిఈవో డిఈవో తో కూడా చర్చలు జరిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదన పట్ల వారు సానుకూలంగా స్పందించారని, దీంతో భూ బదలాయింపు ప్రక్రియ త్వరలోనే ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

## పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం సహాయ నిధి

- జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి (నినాదం న్యూస్) :** పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును ఇస్తున్నదని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పేదల ప్రయోజనం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ నివాసి అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. మంజూరు అయిన రూ. 1,50,000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితుడుకి అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది నిలుస్తుందన్నారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న పేదలకు వైద్య సహాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ కింద ఆర్థిక సహాయం అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు నాయకత్వంలో పేదల ప్రయోజనం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు సయ్యన్న, బిసి నాయకులు రాంచందర్ యాదవ్, మల్లేష్, రెహ్మాన్, సుధాకర్, యాదయ్య, కోటేశ్వర రావు, లక్ష్మణ్, రామ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశంలో హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్



**మహేశ్వరం, మే 16 (నినాదం న్యూస్) :** నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచనకు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవరచుకొని భగవంతుని చేరువ కావాలని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని పద్మశ్రీ వెంచర్ ప్లాట్ నెంబర్ లో సభావట్ శారద యాదగిరి నూతన గృహం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, మైసిగండి పూజా రామావత్ భీచ్య నాయక్, రామావత్ పంథాయా నాయక్, రామావత్ లక్ష్మణ్ నాయక్, రామావత్ అమృ నాయక్, రామావత్ దశరథ్ నాయక్, రామావత్ పాండు నాయక్, రామావత్ గోపీనాయక్, సభావట్ శ్రీనివాస్, రాష్ట్ర జనసేన నాయకులు సభావట్ రవి నాయక్, కృష్ణ నాయక్ భారతీయ జనతా పార్టీ మాజీ వార్డ్ సభ్యులు రాందాస్ నాయక్, తుల్జా భవాని భకత్ సభావట్ దేనా నాయక్, రాజు నాయక్, రామావత్ రాజు నాయక్, సభావట్ సోమ్లా నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్, కాలనీ పెద్దలు నాయకుల అధికారులు సిబ్బంది కలిసి ప్రారంభో త్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆధ్యాత్మికతను చేరువ కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కష్టపడే తత్వం ఉండి మంచి మనసుతో ముందుకు రావాలని అన్నారు. స్థానిక సమస్యలు ఏమన్న ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు, స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు కాలనీ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్‌కు పరిమితం కావడం లేదు

- నిత్యం 18 గంటలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నాడు
- కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ మే 16 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ మాదిరిగా ఫామ్ హౌస్ కే పరిమితం కావడం లేదని, అనునిత్యం రాష్ట్ర అభివృద్ధి కోసం 18 గంటల పాటు పాటుపడుతున్నాడని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన విమర్శలు చేసిన బిఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద పై నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ మెప్పు పొందడానికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎవరు ఊరుకోరని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ను హెచ్చరించారు. 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసిఆర్ కు దక్కిందని విమర్శించారు. ఈ విషయం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కు కూడా తెలుసని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పలు ఆదేశాలు ఇచ్చిన సందర్భంగా వాటిని గుర్తు చేస్తూ వివేకానంద మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇదే అత్యున్నత న్యాయస్థానం కాలేశ్వరం సంబంధించి భూముల విషయం తో పాటు ధర్నా చౌక్ ఎత్తివేయడంలో అలానే విషయాల్లో ప్రభుత్వానికి మొట్టికాయలు వేసిందని వాటి మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్న సీఎంని కొందరు కావా లని కోర్టు మెట్లు ఎక్కి అభివృద్ధిని అడ్డుకునే దిశగా కృషి చేస్తున్నా రని, ప్రజలందరూ వాటిని గమనిస్తున్నారని త్వరలోనే వారందరికీ కూడా తగిన బుద్ధి చెప్పే రోజు వస్తున్నది ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఒక ఎమ్మెల్యేగా చదువుకున్న వ్యక్తిగా ఇలాంటి అసత్యపు ప్రచారాలు మానుకొని అభివృద్ధి పైన దృష్టి పెట్టాలని ఆయనకు హితవుపలికారు. డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## కల్తీ నూనె, కల్తీ అల్లం పట్టివేత



**కొడంగల్, మే 16 (నినాదం న్యూస్) :** భారీగా కల్తీ నూనె, కల్తీ అల్లంతో వెళ్తున్న బొలీరో వాహనం ను కొడంగల్ పోలీసులు పోలీసు స్టేషన్ కి తీసుకెళ్ళారు. ఈనెల 14న హైదరాబాద్ లోని కాటేదాన్ నుంచి కల్తీ నూనె-కల్తీ అల్లం లోడ్ చేసుకుని బయలదేరిన బొలీరో వాహనం కొడంగల్ మీదుగా కర్ణాటక వైపు వెళ్తుండగా,అనుమానాస్పదంగా పోలీసులు తనిఖీ చేయగా, కల్తీ వస్తువుల సరఫరా ఉందని గమనించినట్లు పేర్కొన్నారు. 1600 కిలోల అల్లంపేస్ట్ ప్యాక్ చేసిన ప్లాస్టిక్ డబ్బాలు,1500 లీటర్ల నూనె బాటిల్స్ వాహనంలో ఉన్నట్లు పేర్కొన్నారు. కల్తీ పదార్థాల అక్రమ రవాణా కు పాల్పడిన హైమద్, షాబాద్ లపై కేసునమోదు చేసినట్లు పరిగి డిఎస్పీ ఎన్.శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జివి.సత్యనారాయణ లు తెలిపారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన



**అల్వాల్ మే 16 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధి, సాయి సూర్య ఎంక్లేవ్ ఫేస్ 2, వాసవి టెంపుల్ రోడ్ (ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు) లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత, నగరేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం స్థానిక ఆర్యవైశ్యమహిళలు అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్రనామాల పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాదం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధిలో రాజీ పడేది లేదు

- కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



**అల్వాల్, మే 16 (నినాదం న్యూస్) :** డివిజన్లోని అన్ని ప్రాంతాల రోడ్లను విస్తరింప చేయడం ద్వారా ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అన్నారు. ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్ 30 లక్స్ తో కొనసాగుతూన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసిపరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీ ఈ లౌక్యా ,ఏ ఈ శ్రీకాంత్, బాబు, కిషోర్, సత్యనారాయణ, కాలని వాసులు రంజిత్ కుమార్,మురళీ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి




**చేవెళ్ల, మే16 (నినాదం న్యూస్) :** చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య జన్మదిన వేడుకలను, శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్ లో కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు. కాలే యాదయ్య తన కుటుం సభ్యులతో ఉదయంచేవెళ్లలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం చేవెళ్ల లోని మహనీయుల పూలమాలలు వేశారు. అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్లో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. 211మంది మంది అభిమానులు యువకులు రక్తదానం చేశారు.,అనంతరం అభిమానులు గజమాలను వేసి సంబరాలు చేశారు.నాయకులు టపాసులు పేల్చి కేజీఆర్ గార్డెన్ లోని ప్రజాప్రతినిధులు తెచ్చిన కేక్‌ను ఎమ్మెల్యే కట్ చేశారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్రెడ్డి, మాజీ రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ అనీత హరినాథ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డిపాల్గొన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజల చల్లని ఆశీస్సులతో, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు, కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు కార్యకర్తలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, కృష్ణారెడ్డి సున్నపు వసంతం పి ఎస్ ఎస్ చైర్మన్లు, దేవర వెంకటరెడ్డి గోనె ప్రతాపరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు ఆగి రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పడాల ప్రభాకర్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, కేసారం శ్రీనివాస్, గిరిధర్ రెడ్డి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కార్తీక్ రెడ్డి,గుండాల రాములు చేవెళ్ల నియోజకవర్గం మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, జడ్పిటిసిలు ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రౌడీషీటర్ల కదలికలపై నిరంతరం నిఘా

- రౌడీషీటర్లు పరివర్తన చెందకపోతే పీడీ యాక్ట్ లను అమలు చేస్తాం
- కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి



**కరీంనగర్, మే 16(నినాదం న్యూస్):** గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడి పోలీసు రికార్డుల్లో హిస్టరీ షీటర్లుగా కొనసాగుతున్న నేరచరితులు సత్ప్రవర్తనతో మెదలాలని కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి అన్నారు. పరివర్తన చెందకుండా అదే పాత పద్ధతులను అనుసరిస్తూ వివిధ రకాల నేరాల్లో భాగస్వాములు అయినట్లయితే పిడి యాక్ట్ లను కూడా అమలు చేసి సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ నగ్రాలా ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లకు శుక్రవారం నాడు సిఐ ఏ నిరంజన్ రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షణికావేశాలకు లోనై అనాలోచిత విధానంతో గతంలో వివిధ రకాల నేరాలకు పాల్పడిన హిస్టరీ షీటర్లు సత్ప్రవర్తనతో మెదిలినట్లయితే వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. రౌడీషీటర్లు ఇప్పటికైనా పద్ధతులు మార్చుకుని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తెలిపారు. నేరస్తులు సత్ప్రవర్తన చెందకపోయినట్లయితే వారితో స్నేహం చేసేందుకు ఎవరు కూడా ముందుకు రాకపోవడమే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు వారిని అసహ్యించుకుంటూ బహిష్కృతులను చేస్తారని పేర్కొన్నారు.

గతంలో నేరాలకు పాల్పడి గత ఐదు సంవత్సరాల నుండి ఏలాంటి నేరాల్లో భాగస్వాములు కాకుండా ఉండటమే కాకుండా అనారోగ్యం, సత్ప్రవర్తనతో ఉన్న వారి పేర్లను పోలీసు రికార్డుల నుండి తొలగించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరచరితులు మారాలని సూచించారు. పాత నేరస్తులు మారక పోయినట్లయితే వారి ప్రభావం వారి పిల్లలపై పడుతుందనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. హిస్టరీ సీటర్లు మారకపోయినట్లేయితే తమ పిల్లలతో స్నేహం చేసేందుకు తోటి పిల్లలు ముందుకు రాకపోవడమే కాకుండా వివాహాది శుభకార్యాలకు కూడా ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని తెలిపారు. రౌడీ షీటర్ల పై నిరంతరం నిఘా కొనసాగుతోందని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం రేయింబవళ్ళు శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందించేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని, ప్రజలు ఇదేవిధంగా తమ వంతు సహకారాన్ని కొనసాగిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి తో పాటు హిస్టరీ షీటర్లు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవగాహన ర్యాలీ

### -డెంగ్యూ నివారణ అందరి బాధ్యత : డాక్టర్ రాజేష్



**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్):** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పట్టణంలోని పురవీధుల గుండా తిరుగుతూ డెంగ్యూ వ్యాధిపై అవగాహన పెంచుతూ డ్రై డే ఫ్రైడే, డ్రై డే ట్యూస్ డే,డెంగ్యూ అంతం మనందరి పంతం, డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత, పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత వంటి నినాదాలతో ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన ర్యాలీ తీయడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ భారతదేశంలో మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం జరుపుకుంటారు అని ఏడిస్ దోమ కాటు వల్ల డెంగ్యూ వస్తుంది. జ్వరాలు ఎక్కువగా దోమల వల్ల వస్తుంటుంది. కాబట్టి ముందు వాటిని తరిమేయాలి.ఇంట్లోకి రాకుండా దోమ తెరలు వాడాలి, చిన్న చిన్న జాగ్రత్తలతో డెంగీ, మలేరియా, చికన్ గున్యా లాంటి జ్వరాలు రాకుండా ఉండాలంటే తొలుత దోమలను పూర్తిగా నియంత్రించాలి. దోమలను పారదోలే మందులను ఉపయోగించాలి. సాయంత్రం వేళల్లో ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి.ఇంటి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడూ క్లీన్ చేసుకోవాలి. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలి. పాత సామాన్లు ఎప్పటికప్పుడు క్లీన్ చేసుకోవాలి.పూలకుండీలు, డ్రమ్ములు, డబ్బాల్లో నీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. తాజానీటిని కూడా కాచి చల్లార్చి తాగాలి. నీటి ద్వారే ఎక్కువ సమస్యలు వస్తుంటాయి. కాబట్టి శుద్ధమైన నీటినే తాగాలి అని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.ఈ అవగాహన ర్యాలీలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్స్ డాక్టర్ ఫర్హానుద్దీన్, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ చందన, డాక్టర్ మహెూన్నత పటేల్,డాక్టర్ హిమబిందు,డాక్టర్ విజయ్ కుమార్,మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్స్ రత్నకుమారి,అరుణ,కుసుమ కుమారి,సదానందం ఆరోగ్య శాఖ సిబ్బంది నరేందర్,సరళ, వనజ,మంజుల,సాజిదా పర్వీన్,వాణి,రజిత,రాధ మరియు ఆశాలు పాల్గొన్నారు

## సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించిన జిల్లా కలెక్టర్



**కరీంనగర్,మే 16(నినాదం న్యూస్):** సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మతు పనులను పరిశీలించారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత పెయింటింగ్ వేయించాలని అన్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటాలని, పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలని సూచించారు.అనంతరం ఇక్కడి ఓపి రికార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్ లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన మాత్రలు నిరంతరం అందుబాటులో ఉంచాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల బోర్డును కేంద్రంలో ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ కృష్ణారావు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యం వీడాలి

- మొత్తం లక్షల రూపాయల బకాయిలు చెల్లించాలి
- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్




**కరీంనగర్, మే 16(నినాదం న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఐఏఎస్ నిర్లక్ష్యం వల్ల నగరంలో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు.అతిమ యాత్ర ఒక్క రూపాయి పథకం ద్వారా నగర ప్రజలకు న్యాయం జరుగుతుంది. స్థానికులై ఉండి ఎవరైనా మరణిస్తే ఒక రూపాయి పథకం ద్వారా మున్సిపల్ ద్వారా అతిమయాత్ర శవ దహనం చేయడం జరుగుతుంది. గత ప్రభుత్వంలో మాజీ మేయర్ రవీందర్ సింగ్ నిరుపేదలకు మంచి ప్రాధాన్యత పథకాన్ని తీసుకొచ్చిన పథకం నగరంలో నిరుపేదలకు ఈ పథకం అందుతుంది కావాలని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ గారు ఈ పథకానికి డబ్బులు ఇవ్వకుండా ఈ పథకం ద్వారా పనిచేస్తున్న ఎస్సీ కులాస్తులను అవమాన పరుస్తూ విచారణ పేరుతో గత రెండు సంవత్సరాలు నుండి లక్షల రూపాయలను నిలిపి వేయడాన్ని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండిస్తుంది వెంటనే అతిమయాత్ర నిర్వహిస్తున్న కార్మికులకు బకాయిలను చెల్లించి వారిని ఆదుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. లేకుంటే కమిషనర్ పైన మున్సిపల్ శాఖపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని.మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని శివరాజ్ ఈ ఒక ప్రకటన లో తెలిపారు..

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి

### - గ్రామస్థులతో కలిసి రథాన్ని లాగిన పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, మే 16(నినాదం న్యూస్):** చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ అనంతరం వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొని గ్రామస్థులతో కలిసి రథాన్ని లాగిన మంత్రి పొన్నం ప్రభాకర్, మీసాల వెంకటేశ్వర స్వామి ప్రత్యేకమైన దేవాలయం బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి దేవాలయా నికి కమిటీ హాల్ కావాలని అడిగారు.కొండపైకి దారి ఏర్పాటు చేయాలని అడిగారు.. వర్షం వచ్చినప్పుడు దేవాలయానికి నీళ్లు వస్తున్నాయి ఆ సమస్య పరిష్కారం చేస్తాన్నారు.తెలంగాణ ప్రభుత్వం దేవాలయాలకు సంబంధించి నిత్య పూజలు జరిగే విధంగా చర్యలు తీసుకొంటాం.కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు ప్రారంభం అయ్యాయి ప్రజలంతా పుష్కరాల్లో పాల్గొనండి అన్ని ఏర్పాట్లు చేశాం అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంది..పుష్కరాల్లో పాల్గొని విజయవంతం చేయండన్నారు.సరస్వతి పుష్కరాలు మన ఉమ్మడి జిల్లాలో ఉన్నాయి కాళేశ్వరం వద్ద ప్రాణహిత గోదావరి,సరస్వతి కలిసే త్రివేణి సంగమం వద్ద ముఖ్యమంత్రి తో కలిసి పుష్కర స్నానం ఆచరించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని కార్యక్రమాలు సజావుగా జరిగేలా దేవుడి ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నారు.

## సంతోషిమాత ఆలయంలో మహా అన్నదానం




**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో సంతోషి మాత ఆలయాన్ని నిర్మించి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా గత మూడు రోజుల గా ఆల యంలో మహా కుంభాభిషేక ప్రత్యేక పూజలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం వేలాదిమంది భక్తులు పాల్గొనగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సుమారు వెయ్యి మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శుక్రవారం సంతోషిమాత ఆలయ ప్రాంగణం తోపాటు బస్టాండ్ సమీపాన మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చందా రాజు కమిటీ సభ్యులు అయిత మహేష్ యాదవ్ సతీష్ వోల్లాల మల్లికార్జున్ ఆకినపల్లి మురళి తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు కమిటీ సభ్యులు ఉన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

- శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే సహించేది లేదు
- మాదకద్రవ్యాల పై ప్రత్యేక నిఘా
- ట్రాఫిక్ నియంత్రణ పై ఫోకస్
- నినాదంతో పట్టణ నూతన సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్



**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని మానేరు పరివాహక ప్రాంతం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొని వారిపై ఉక్కు పాదం మోపుతామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ నినాదంతో తెలిపారు. సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంటకు వచ్చిన సిఐ రామకృష్ణ గౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన నినాదంతో మాట్లాడుతూ, పట్టణ మండల ప్రజలకు సమస్యలు ఉంటే నేరుగా స్టేషన్ కు వచ్చి తనను కలవాలని మీ సమస్యల పరిష్కారం కోసం సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా పోలీసులు పనిచేస్తారని అక్రమ దందాలను ప్రోత్సహించేది లేదని సిఐ స్పష్టం చేశారు. పట్టణ ప్రజల సహకారంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ప్రత్యేక డ్రైవ్ చేపడతామని ముఖ్యంగా మైనర్లకు వాహ నాలు ఇస్తే వారి పేరెంట్స్ పైన కేసులు నమోదు చేస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా బాధితులు పోలీస్ స్టేషన్కు వచ్చి తమ సమస్యను నేరుగా మా దృష్టికి తీసుకురావాలని దళారులను నమ్మి మోసపోవద్దని సీఐ స్పష్టం చేశారు. జమ్మికుంటలో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అక్రమ దందాలను చేసేవారిని ఉపేక్షించేది లేదని గతంలో ఎవరైనా అక్రమ దందాలు చేస్తే ఇప్పటికైనా వారు పద్ధతి మార్చుకొని నిజాయితీగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పైరవీలకు తావు లేదని బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని సిఐ తెలిపారు. గ్రామాలలో మత్తు పదార్థాలను విక్రయించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

- ఆధ్యాత్మిక కేంద్రాలకు నిలయాలుగా జమ్మికుంట
- భక్తితో పూజిస్తే .. సర్వం శుభం
- మఠ పీఠాధిశ్వరులైన సచ్చిదానంద సరస్వతి మహాస్వామి



**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్):** దైవచింతలతో మానసిక ప్రశాంతత కలగడంతో పాటు దేవునిపై అత్యంత ప్రగాఢ విశ్వాసం కలుగుతుందని, పూజలతో సకల పాపాలు తొలగిపోతాయని శ్రీశ్రీశ్రీ మఠ పీఠాధిశ్వరులైన సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అన్నారు.జమ్మికుంట పట్టణంలోని సంతోషిమాత మహా కుంభాభిషేక మహెూత్సవానికి హాజరైన శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కోసం గత 30 సంవత్సరాల క్రితం ఇక్కడికి రావడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు భక్తులు అత్యంత విశ్వాసంతో దేవుడిని ఆరాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణం సకల దేవతలకు నిలయాలుగా మారిందని ఆధ్యాత్మిక భావాలు తన భక్తులు ఈ ప్రాంతంలో ఉండి సనాతన ధర్మాలను పాటిస్తూ భక్తుల విశ్వాసాన్ని కాపాడుతూ కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంటలో ఆధ్యాత్మిక కేంద్రాలకు ఇక్కడి దాతలు సహకరించి దేవాలయాలను నిర్మించడం ఆ దేవాలయాలలో పుష్కర మహెూత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సకల మానవాళి సైతం దైవచింతలతో భక్తి భావంతో ఉన్నట్లయితే మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఉల్లాసం కలుగుతుందని దానికి నిదర్శనమే ఈ కుంభాభిషేక మహెూత్సవమని వెల్లడించారు.

## మరికొన్ని గంటల్లో పెళ్లి.. పారిపోయిన పెళ్ళికొడుకు

### పోలీసులను ఆశ్రయించిన పెళ్లికూతురు బంధువులు



**జమ్మికుంట, మే 16 ( నినాదం న్యూస్ ):** పెళ్ళి ఏర్పాట్లు పూర్తయ్యాయి... మరి కొన్ని గంటల్లో వివాహం బంధు మిత్రుల మధ్య కళ్యాణ జరగాల్సిన సమయంలోనే పెళ్లి కొడుకు జంప్ అయ్యాడన్న వార్త ఒక్కసారి అందరినీ షాక్ కు గురి చేసింది. పెళ్లి కూతురు అత్త మామ బంధువులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.. దీంతో చేసేదేం లేక పెళ్లికూతురు వైపు బంధువులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కి వెళ్లి పెళ్లి కూతురికి న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు.. వివరాల్లోకి వెళితే హుజూరాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన మధుకర్ రెడ్డి హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇదే మండలానికి చెందిన ఓ యువతి తో శుక్రవారం వివాహం చేయడానికి ముహూర్తాలు నిర్ణయించి ఏర్పాట్లు అంగరంగ వైభవంగా చేశారు. వివాహ సమయం లో ఇరవై గుంటల భూమి, పది లక్షల బంగారం ఆరు లక్షల నగదు కట్నం కింద ముట్టజెప్పారు.అయితే పెళ్లి జరిగే ఒక రోజు ముందు పెళ్ళి కొడుకు వేరే అమ్మాయిని వివాహం చేసుకొని చేసుకున్న పెళ్లి ఫొటోలు వీడియో లు పెళ్లి కూతురు తరపు వాళ్ళకు పంపాడు.దీంతో పెళ్లికూతురు కి అన్యాయం జరిగిందని గుర్తించిన పెళ్లికూతురు వైపు బంధువులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు.. పెళ్ళికొడుకు ఇంటికి వెళ్లి చూడగా పెళ్లికొడుకు తల్లిదండ్రులు ఇంటికి తాళం వేసుకొని పరారీలో ఉన్నారు.

## సంతోషిమాత ఆలయంలో మహా కుంభాభిషేక మహెూత్సవం

**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో శ్రీశ్రీశ్రీ శ్రీమఠ పీఠాధిశ్వరులైన శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి మహాస్వామి ఆధ్వర్యంలో మహాకుంభాభిషేక మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు పట్టణంలో సంతోషిమాత దేవాలయాన్ని ఏర్పాటు చేసి 12 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మహా కుంభాభిషేక మహెూత్సవాన్ని స్వామీజీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు కలశాలతో అమ్మవారి దేవాలయం పై ఉన్న గోపురాలను అభిషేకించారు. వేద పండితులు కపర్తి శర్మ ,ఎలబాక వరప్రసాద్ శర్మ, దుర్గాప్రసాద్ శర్మ ,వసంత్ శర్మ రతన్ శర్మ, ఆధ్వర్యంలో ఉత్సవాలలో భాగంగా మూడవరోజు స్థాపిత దేవత పూజలు, మూల మంత్ర హెూమములు, జయాధులు, బలి ప్రధానం, మహా పూర్ణాహుతి, మహాకుంభాభిషేకములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సచ్చిదానంద సరస్వతి మహాస్వామి అనుగ్రహ భాషనము చేశారు. అనంతరం




ఆలయ కమిటీ సభ్యులు మహా అన్నదానం చేశారు.

## మండల మహిళా అధ్యక్షురాలిని పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, మే 16 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయం కాగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ శుక్రవారం ఇల్లందకుంట మండలంలోని పాతర్లపల్లి గ్రామములోని రజిత నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వారి ఇంటికి వెళ్లి రజిత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాధానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పెద్ది కుమార్, సుంకరి రమేష్, గూడెపు సారంగపాణి,తోట స్వప్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రను విజయవంతం చేయండి

- భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర జవానులకు వందనాలు
- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి




**కరీంనగర్, మే 16(నినాదం న్యూస్):** ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన సందర్భంగా వీర జవాన్లకు వందనాలు తెలుపుతూ, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన అన్ని రక్షణ వ్యవస్థలను అభినందిస్తూ దేశ వ్యాప్తంగా తిరంగా యాత్రలు నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించిందని, ఈ మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 19వ తేదీ సోమవారం రోజున కరీంనగర్ లోని తెలంగాణచౌక్ చౌరస్తా నుండి టవర్ సర్కిల్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొంటారని , ప్రోగ్రాంను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు.మే 19 సాయంత్రం 5 గంటలకు తెలంగాణ చౌక్ నుంచి తిరంగా యాత్ర ప్రారంభమవుతుందనీ, బిజెపి శ్రేణులు అందరూ ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయడానికి తగిన కృషి చేయాలన్నారు.మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం విశ్వగురు స్థాయికి ఎదిగిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే ధైర్యం భారతదేశానికి ఉందనే విషయం ప్రపంచానికి మొత్తం అర్థమైంద న్నారు. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైన్యం చేపట్టిన చర్యలకు దేశ ప్రజలు పూర్తిస్థాయి మద్దతు తెలిపారని, .26 నిమిషాల్లో పాకిస్థాన్ లోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిన ఘనత భారత సైన్యానికి దక్కుతుందన్నారు.పాకిస్థాన్ తుప్పు పట్టిన చైనా ఆయుధాలు, పనికిరాని టర్కీ డ్రోన్లతోఅల్లకల్లోలం సృష్టించాలనుకుందనీ, అయితే భారత సైన్యం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలతో అద్భుతమైన విజయం సాధించిందని తెలిపారు.అమరులైన వీర జవాన్లకు, వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వందనాలు తెలియజేస్తు న్నామన్నారు. జిల్లా , మండల, అసెంబ్లీ కేంద్రాల్లో తిరంగా యాత్ర కార్యక్రమాలు పార్టీ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. ప్రజలందరూ తిరంగా యాత్రలో పాల్గొని, భారత సైనికులకు వందనాలు తెలియ జేయాలని, మోదీ నాయకత్వాన్ని బలోపేతం చేయాలని, ఉగ్రవాద నిర్మూలనకు సంకల్పబద్ధంగా శపథం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 16(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ –రాళ్లపేట రైల్వే స్టేషన్ల మధ్య వన్జిరి రైల్వే గేటు సమీపంలో, ఒక గుర్తు తెలియని వ్యక్తి శుక్రవారం సాయంత్రం రైలు ఢీకొని మృతి చెందాడు. మగ మనిషి, వయసు అందాజా 50 నుండి 55 సంవత్సరాలు గల వ్యక్తి, పట్టాలు దాటుతుండగా బల్లర్ష నుండి మంచిర్యాల వైపు వెళ్లే రైలు బండి తగిలి అక్కడికక్కడే మరణించినాడు. ఇట్టి వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. బ్రౌన్ వైట్ లైనింగ్ కలర్ ఫుల్ షర్టు, సిమెంట్ కలర్ నైట్ ప్యాంటు ధరించి ఉన్నాడు. బంధువుల సమాచారం కొరకు ప్రభుత్వ ఆసుపత్రి సిర్పూర్ కాగజ్నగర్ మార్చురి గదిలో భద్రపరిచామని, ఈ వ్యక్తి సమాచారం తెలిసినవారు కే.సురేష్ గౌడ్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కాగజ్నగర్ ఫోన్ నెంబర్ 9948481902,8712658605 లకు సమాచారము ఇవ్వాల్సిందిగా రైల్వే పోలీసులు తెలిపారు.

# ఇవి తింటే ఎన్ని లాభాలో తెలుసా..?




ప్రస్తుత రోజుల్లో చాలా మందికి జీవన విధానంలో మార్పుల వల్ల కొలెస్ట్రాల్ సమస్యలు వస్తున్నాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (LDL) పెరగడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. అలాంటి సమయంలో విటమిన్ B ఎక్కువగా ఉండే కొన్ని ఆహారాలు తినడం వల్ల మన శరీరానికి సహాయం అందుతుంది.

పప్పుల్లో విటమిన్ B9 (ఫోలేట్) చాలా ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు ఉడికించిన పప్పు తింటే మన శరీరానికి కావలసిన శక్తి వస్తుంది. రోజూ వీటిని తింటే కొలెస్ట్రాల్ స్థాయి తగ్గే అవకాశం ఉంది. కివీ పండులో విటమిన్ B12, C, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు చాలా ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తినిస్తాయి. మనం తిన్నది బాగా జీర్ణం కావడానికి.. చెడు కొలెస్ట్రాల్ తగ్గడానికి సహాయపడతాయి. పుట్టగొడుగుల్లో B2, B3, B5 తో పాటు బయోటిన్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇవి కొవ్వును కరిగించి మన శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతాయి. వీటిని తరచుగా తినడం వల్ల మన శరీరం శుభ్రంగా ఉంటుంది. యాపిల్ లో ఫైబర్ చాలా ఎక్కువగా ఉం టుంది. అలాగే B13 అనే విటమిన్ కూడా సహజంగా లభి స్తుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువును అదుపులో ఉంచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయి క్రమంగా తగ్గుతుంది.

రోజూ ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో పెరుగు తింటే మన శరీరానికి B2, B12 విటమిన్లు అందుతాయి. పెరుగులో కాల్షియం కూడా ఎక్కువగా ఉంటుంది.. కాబట్టి ఎముకలు బలంగా ఉంటాయి. దీనివల్ల జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. మనం వైట్ రైస్ కి బదులుగా బ్రౌన్ రైస్ తింటే అందులో ఫైబర్‌తో పాటు B1, B3, B5, B6 అనే పోషకాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గించడానికి సహాయపడతాయి. బరువును అదుపులో ఉంచుకోవడానికి కూడా ఇది ఉపయో గపడుతుంది. న్యూట్రిషనల్ ఈస్ట్ అనే పొడిలో విటమిన్ B12 బాగా ఉంటుంది. ఇందులో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని సూప్ లలో, శాకాహార వంటకాల్లో వేసుకుంటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. పాలకూరలో ఫోలే ట్ ఎక్కువగా ఉంటుంది. అలాగే B1, B2 లాంటి విటమిన్లు కూడా సహజంగా లభిస్తాయి. ఇందులో కేలరీలు తక్కువగా.. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల శరీరం శుభ్రంగా ఉంటుంది. వారంలో కనీసం మూడు సార్లు పాలకూర తినడం వల్ల మంచి ప్రయోజనం ఉంటుంది. వేరుశనగల్లో చాలా రకాల విటమిన్ Bలు ఉంటాయి. వాటిలో ఉండే మంచి కొవ్వులు మన గుండెకు చాలా మేలు చేస్తాయి. నూనె లేకుండా వేయించిన వేరుశనగలు తింటే మనకు శక్తి వస్తుంది. చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఈ ఆహారాలను మన రోజువారీ ఫుడ్ డైట్ లో చేర్చుకుంటే చెడు కొలెస్ట్రాల్ సమస్యను అదుపులో ఉంచుకోవచ్చు.

# ఈ ఫుడ్స్ తింటే జబ్బులన్నీ పారిపోతాయి..!



**పచ్చని ఆకుకూరల్లో పాలకూర చాలా మంచిది. ఇందులో విటమిన్ సి, బీటా కెరోటిన్, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉండటం వల్ల మన శరీరం రోగాల నుంచి తనను తాను కాపాడుకుంటుంది. పాలకూరను తరచుగా మన భోజనంలో చేర్చుకుంటే మన శక్తి పెరుగుతుంది. సూప్‌లో, కూరలో లేదా పరాఠాలో వేసుకొని తింటే చాలా బాగుంటుంది.**



మన ఇంట్లో ఎప్పుడూ ఉండే వెల్లుల్లి మన శరీరానికి చాలా మేలు చేస్తుంది. ఇందులో ఆలిసిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది సహజంగానే వైరస్ లు, బ్యాక్టీరియాలను ఎదుర్కొనే శక్తిని మనకు ఇస్తుంది. జలుబు, దగ్గు వంటి ఇబ్బందుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అల్లం మన శరీరాన్ని వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. దీనిలో యాంటీ ఇంఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉండటం వల్ల మన శరీరం లోపల చల్లగా ఉంటుంది. రోజూ కొద్దిగా అల్లం తినడం వల్ల మన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. నిమ్మ, నారింజ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరంలో తెల్ల రక్త కణాలను పెంచడానికి సహాయపడతాయి. దీనివల్ల మన రక్షణ శక్తి పెరుగుతుంది. రోజూ ఒక పండు తీసుకోవడం వల్ల మన శరీరం శక్తివంతంగా ఉంటుంది.

పెరుగు తినడం వల్ల మన జీర్ణ వ్యవస్థ బలంగా మారుతుంది. ఇందులో మంచి బ్యాక్టీరియా (ప్రోబయోటిక్స్) ఉండటం వల్ల పేగుల్లో మంచి, చెడు బ్యాక్టీరియా సమతుల్యంగా ఉంటాయి. ఇది మన శరీరానికి కావలసిన సహజ రక్షణను పెంచుతుంది. మనం ప్రతిరోజు వంటల్లో వాడే పసుపులో చాలా ఔషధ గుణాలు ఉన్నాయి. ఇందులో కర్క్యుమిన్ అనే శక్తివంతమైన పదార్థం మన చర్మం నుండి లోపలి వరకు రక్షణ ఇస్తుంది. వేడి పాలలో కలిపి తాగితే జలుబు, దగ్గు వంటి ఇబ్బందులు త్వరగా తగ్గుతాయి. బాదం పప్పులో విటమిన్ ఇ ఎక్కువగా ఉంటుంది. ఇది మన చర్మాన్ని మెరుగుపరచడమే కాకుండా మన శరీరాన్ని రోగాల నుంచి కాపాడే శక్తిని కూడా ఇస్తుంది. ప్రతిరోజూ నాలుగు నుండి ఆరు బాదం పప్పులు తినడం చాలా మంచిది. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన శరీరానికి కావలసిన శక్తిని ఇస్తాయి. రోజూ ఒకటి లేదా రెండు కప్పులు తాగడం వల్ల మన శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. దీనివల్ల మన ఇమ్యూనిటీ స్థాయి పెరుగుతుంది.

మన శరీరానికి కావలసిన రక్షణ శక్తిని పెంచుకోవడానికి సహజంగా వచ్చే పోషకాలపై ఆధారపడటం చాలా మంచిది. పైన చెప్పిన పదార్థాలను కొద్ది మొత్తంలో అయినా ప్రతిరోజు మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల జబ్బులను తట్టుకునే శక్తి మనకు సహజంగానే వస్తుంది.




## ఓట్స్ ఆరోగ్యానికి మంచివని

# తెగ తినేస్తున్నారా..?

**నిజానికి ఓట్స్ ఒక సంపూర్ణమైన పౌష్టికాహారం. కానీ, ఏ ఆహారమైనా మితంగా తీసుకుంటేనే ఆరోగ్యం. ఓట్స్ విషయంలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. అతిగా ఓట్స్ తింటే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఓట్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే నష్టాలు ఏమిటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.**







మొదటగా జీర్ణ వ్యవస్థ గురించి మాట్లాడుకుందాం. ఓట్స్ లో పీచు పదార్థం అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు చాలా మంచిది. కానీ, ఒక్కసారిగా ఎక్కువ మొత్తంలో ఓట్స్ తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా దీనికి అలవాటు లేనివారు ఎక్కువ మోతాదులో తీసుకుంటే ఇబ్బంది పడతారు. ఓట్స్ లో ఫైటిక్ యాసిడ్ అనే ఒక సమ్మేళనం ఉంటుంది. ఇది మన శరీరానికి అవసరమైన కొన్ని ముఖ్యమైన ఖనిజాలైన క్యాల్షియం, ఇనుము, జింక్ వంటి వాటిని గ్రహించకుండా నిరోధిస్తుంది. కాబట్టి, రోజూ అధిక మొత్తంలో ఓట్స్ తీసుకోవడం వల్ల శరీరంలో ఈ ఖనిజాల లోపం ఏర్పడే ప్రమాదం ఉంది. ఇది దీర్ఘకాలంలో అనేక ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు.

మలబద్ధకం కూడా ఓట్స్ ఎక్కువగా తినడం వల్ల వచ్చే ఒక సాధారణ సమస్య. పీచు పదార్థం మితంగా తీసుకుంటే జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది. కానీ, ఎక్కువైతే అది వ్యతిరేక ఫలితాలను ఇస్తుంది. ముఖ్యంగా తగినంత నీరు తీసుకోకుండా అధిక మొత్తంలో ఓట్స్ తింటే మలబద్ధకం వచ్చే అవకాశం ఉంది.

కొంతమందికి ఓట్స్ లో ఉండే ప్రోటీన్ వల్ల అలెర్జీ వచ్చే ప్రమాదం కూడా ఉంది. చర్మంపై దద్దుర్లు, దురద, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపించవచ్చు. కాబట్టి, ఓట్స్ తిన్న తర్వాత ఏమైనా అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

ఓట్స్ ను తయారు చేసేటప్పుడు పరిశుభ్రత పాటించకపోతే బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం కూడా ఉంది. నిల్వ చేసిన ఓట్స్ లేదా సరిగ్గా ఉడకని ఓట్స్ తినడం వల్ల కడుపు నొప్పి, వాంతులు వంటి సమస్యలు రావచ్చు.

చాలామంది ప్రతిరోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా ఓట్స్ మాత్రమే తింటారు. ఇది సరైన ఆహారపు అలవాటు కాదు. మన శరీరానికి అన్ని రకాల పోషకాలు అవసరం. కేవలం ఓట్స్ మాత్రమే తీసుకోవడం వల్ల ఇతర ముఖ్యమైన పోషకాల లోపం ఏర్పడుతుంది. కాబట్టి, మీ ఆహారంలో వివిధ రకాల పోషకాలు ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఓట్స్ ను ఒక భాగంగా మాత్రమే పరిగణించాలి, ప్రధాన ఆహారంగా కాదు.



బరువు తగ్గాలనుకునే వారు ఓట్స్‌ను ఒక మంచి ఎంపికగా భావిస్తారు. కానీ, పోషకాలు బాగా ఉన్నాయని అతిగా తినడం వల్ల బరువు పెరిగే ప్రమాదం ఉంది. ఓట్స్ లో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ, ఎక్కువ మొత్తంలో తీసుకుంటే శరీరానికి ఎక్కువ కేలరీలు అందుతాయి. అంతేకాకుండా, చాలామంది ఓట్స్ ను రుచిగా చేయడానికి చక్కెర లేదా ఇతర తీపి పదార్థాలు కలుపుతారు. ఇది కేలరీల సంఖ్యను మరింత పెంచుతుంది.

# సూపర్ ఫీచర్స్‌తో బుల్లెట్ బండి ఈవీ వెర్షన్..

## విడుదల ఎప్పుడంటే..?

**రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈవీ బైక్ 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో విడుదల చేస్తామని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ సీ-6 పేరుతో పరిచయం చేయనున్నారు.**



కొత్త ఈవీ బ్రాండ్‌కు సంబంధించిన కార్యకలాపాలు, డీలర్‌షిప్ నెట్‌వర్క్‌పై బ్రాండ్ ఇంకా కొంత స్పష్టత ఇవ్వలేదు. ఫ్లయింగ్ ఫ్లీ సీ6 ఈఐసీఎంఏలో మొదటిసారి కనిపించింది. అప్పటి నుంచి ఈ టెస్ట్ మ్యూల్ వివిధ సందర్భాల్లో ట్రయల్స్‌లో కనిపిస్తుంది. ఈ ట్రాయల్స్‌లో బ్రాండ్‌కు సంబంధించిన రెట్రో, లెటెస్ట్ లుక్స్‌ను ప్రతిబింబించేలా ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్ ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ మోటర్ సైకిల్ అల్యూమినియం ఛాసిస్, గిర్డర్ ఫోర్క్‌లతో సన్నని ఫ్రేమ్‌తో ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా ఈ బైక్ వింటేజ్ బైక్‌లను గుర్తుకు తెస్తుంది. అదనంగా స్ప్లిట్ సీట్ కాన్ఫిగరేషన్, బ్లాక్ అల్లాయ్ వీల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

రాయల్ ఎన్‌ఫీల్డ్ ఫ్లయింగ్ సీ-6 స్ట్రీమ్‌లైన్డ్ బాడీ గాలి ప్రవాహాన్ని నియంత్రించే మెగ్నీషియం కేసింగ్‌తో ఉంటుంది. అయితే ఈ బైక్ స్పెసిఫికేషన్లు అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. అయితే ముఖ్యంగా ఈ ఈవీ బైక్ పట్టణ ప్రాంత అవసరాలకు అనుగుణంగా రూపొందించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈవీ సుమారు 100 కి.మీ పరిధిని ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రోజువారీ ప్రయాణాలకు అనుగుణంగా ఈ బైక్‌ను రూపొందించారు. అలాగే బరువు కూడా కేవలం 100 కిలోలు ఉండేలా డిజైన్ చేశారు.

ముఖ్యంగా లుక్స్ పరంగా ఈ బైక్ యువతను అమితంగా ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ ఉత్పత్తి శ్రేణి అధునాతన ఫీచర్లతో కూడిన మొదటి మోటార్‌సైకిల్‌గా దీనిని పరిగణించవచ్చని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అలాగే ఈ బైక్ వాయిస్ కంట్రోల్, కనెక్టివిటీ, వంటి అనేక విధులను సులభతరం చేసే రౌండ్ టచ్‌స్క్రీన్ డిస్‌ప్లేతో వస్తుంది. అలాగే ఈ టచ్ స్క్రీన్ పని చేయడానికి రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్‌తో వస్తుంది. ఈ ఆవిష్కరణ సందర్భంగా రాయల్ ఎన్‌ఫీల్డ్‌లోని ఎలక్ట్రిక్ వాహనాల చీఫ్ గ్రోత్ ఆఫీసర్ మారియో అల్విసి మాట్లాడుతూ ఈ మోటార్‌సైకిల్ అత్యంత అత్యాధునిక లక్షణాలతో యువతను ఆకర్షిస్తుందని స్పష్టం చేశారు.

## ఎస్బీఐ ఖాతాదారులకు అలర్ట్..

# అమల్లోకి వచ్చిన కొత్త వడ్డీ రేట్లు!



ఎస్‌బీఐ తమ కస్టమర్లకు భారీ షాకిచ్చింది. పబ్లిక్ సెక్టార్‌లో అతిపెద్ద బ్యాంక్ అయితే ఎస్‌బీఐలో కోట్లాది మంది ఖాతా కలిగి ఉన్నారు. ఎస్‌బీఐలో కోట్లాది రూపాయల ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్ల రూపంలో వస్తుంటాయి.

అయితే వీటిపై ఇంతకాలం మంచి వడ్డీ రేట్లు కల్పించింది స్టేట్ బ్యాంక్ ఇప్పుడు కస్టమర్లకు ఊహించని షాకిచ్చింది. డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించేసింది. ఆర్బీఐ గత రెండు ద్వైమాసిక సమీక్షా సమావేశాల్లో రెపో రేటును 50 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. దీంతో ఎస్‌బీఐ సైతం వడ్డీ రేట్లను తగ్గించింది అయితే ఈ వడ్డీ రేట్ల తగ్గింపు డిపాజిటర్లకు బ్యాడ్ న్యూస్ అయితే లోన్లు తీసుకునేవారికి మాత్రం గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.

అన్ని రకాల మెచ్యూరిటీ టెన్యూర్ల డిపాజిట్లపై 20 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేటులో తగ్గిస్తున్నట్లు ఎస్‌బీఐ తాజాగా ప్రకటించింది. 444 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్లకూ ఈ వడ్డీ రేటు తగ్గింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. సవరించిన వడ్డీ రేట్లు నేటి (మే 16, 2025 శుక్రవారం) నుంచి అమలులోకి వస్తాయని స్పష్టం చేసింది. వడ్డీ రేట్ల సవరణ తర్వాత 444 రోజుల స్పెషల్ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం వడ్డీ రేటు 7.05 శాతం నుంచి 6.85 శాతానికి తగ్గింది. ఇది 60 ఏళ్లలోపు వయసు గల జనరల్ కస్టమర్లకు వర్తిస్తుంది. అదే సీనియర్ సిటిజన్లకు అయితే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ వడ్డీ లభిస్తుంది. అంటే 444 రోజుల పథకం ద్వారా సీనియర్లకు 7.35 శాతం వడ్డీ లభించనుంది.

సవరించిన కొత్త వడ్డీ రేట్లు రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ డొమెస్టిక్ టర్మ్ డిపాజిట్లకు వర్తిస్తాయి. రూ.3 కోట్ల లోపు ఉండే డిపాజిట్లను బల్క్ డిపాజిట్లుగా పరిగణిస్తారు. వాటికి వడ్డీ రేట్లు వేరుగా ఉంటాయి. మరోవైపు ఎస్‌బీఐ ఉద్యోగులకు మాత్రం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఏకంగా 100 బేసిస్ పాయింట్లు అదనపు వడ్డీ కల్పిస్తోంది. కార్డు రేటుపై 100 బేసిస్ పాయింట్ల వడ్డీ ఎక్కువొస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఆర్బీఐ రెపో రేటును తగ్గించిన తర్వాత డిపాజిట్లపై వడ్డీ రేట్లను ఎస్‌బీఐ తగ్గించడం ఇది రెండోసారి. వరుసగా రెండు సమావేశాల్లో కలిపి 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది ఆర్బీఐ. రానున్న కాలంలో మరో 2-3 సార్లు వడ్డీ రేట్ల తగ్గించే అవకాశం ఉన్నట్లు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రూ.10 వేలకే యాక్టివా ఈ-స్కూటర్.. అదిరే ఆఫర్ ప్రకటించిన హోండా

**యాక్టివా-ఈ ఈవీ స్కూటర్ అధునాతన ఫీచర్లతో రూపొందించారు. పట్టణ ప్రాంత ప్రయాణాలకు మంచి శ్రేణిని అందించే ఈ స్కూటర్ దేశీయ మార్కెట్లో దీని ధర రూ.1.17 లక్షలు (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ)గా ఉంది. అయితే ఈ స్కూటర్‌ను కేవలం రూ.10 వేల డౌన్ పేమెంట్ చెల్లించడం ద్వారా కస్టమర్లు హోండా యాక్టివా-ఈ అఫర్డబుల్ స్కూటర్‌ను పొందవచ్చని హోండా కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.**

హోండా యాక్టివా ఈ ఆన్ రోడ్ ధర ఢిల్లీలో దాదాపు రూ.1.46 లక్షలుగా ఉంది. ఇందులో ఎక్స్-షోరూమ్ ధరతో పాటు ఆర్‌టీఓ ఛార్జీలు, బీమా మొత్తం కూడా ఉన్నాయి. అయితే ఇప్పుడు హోండా యాక్టివా-ఈ కొనడానికి డౌన్ పేమెంట్‌గా రూ. 10,000 డిపాజిట్ చేస్తే మిగిలిన రూ. 1.36 లక్షలను బ్యాంకు నుంచి రుణం మంజూరు చేస్తారు. మీ క్రెడిట్ రికార్డ్‌తో పాటు సిబిల్ స్కోరు బాగుంటే మీరు బ్యాంకు నుండి 9 శాతం వార్షిక వడ్డీ రేటుకు రుణం పొందవచ్చు.



నెలకు రూ.4 వేల ఈఎంఐ పేమెంట్ తో మీరు 36 నెలలు కట్టాల్సి ఉంటుంది. అంటే మీరు దాదాపు రూ. 20 వేలు వడ్డీగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే మీరు ఢిల్లీలో ఈవీ కొనుగోలుపై ప్రభుత్వం అందించే వివిధ సబ్సిడీల కింద డిస్కౌంట్లను కూడా పొందవచ్చు.

హోండా యాక్టివా ఎలక్ట్రిక్ స్కూటర్ 1.5 కేడబ్ల్యూ రెండు రిమూవబుల్ లిథియం-అయాన్ బ్యాటరీలతో వస్తుంది. కాబట్టి మొత్తం 3 కేడబ్ల్యూహెచ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 102 కి.మీ వరకు ప్రయాణించవచ్చని కంపెనీ పేర్కొంది.యాక్టివా-ఈ ప్రామాణిక హోమ్ ఛార్జర్‌తో 4-5 గంటల్లో ఛార్జ్ అవుతుంది. దీంతో పాటు హోండా యాక్టివా ఎలక్ట్రిక్ కోసం ఎక్స్ఛేంజ్ బ్యాటరీ సౌకర్యాన్ని కూడా అందిస్తుంది. హోండా యాక్టివా ఎలక్ట్రిక్ గరిష్ట వేగం గంటకు 80 కి.మీ. ఇందులో ఎకాన్, స్టాండర్డ్, స్పోర్ట్స్ వంటి మూడు రైడింగ్ మోడ్‌లు కూడా ఉన్నాయి. హోండా యాక్టివా ఇ స్మార్ట్‌ఫోన్ కనెక్టివిటీ, నావిగేషన్, కాల్/ఎస్ఎంఎస్ అలెర్ట్స్, మ్యూజిక్ ప్లేబ్యాక్, బ్యాటరీ స్టేటస్ అప్‌డేట్స్‌తో 7-అంగుళాల టీఎఫ్‌టీ డిస్ప్లేతో వస్తుంది. అలాగే స్మార్ట్ కీ, ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, డీఆర్ఎల్, డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్, డిస్క్ బ్రేక్ (ముందు), డ్రమ్ బ్రేక్ (వెనుక) వంటి ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి.

# కాంగ్రెస్ నాయకుడికి దేహశుద్ధి

**-నిమ్మనపల్లిలో ఘటన**



**పెద్దపల్లి రూరల్,మే16(నినాదం న్యూస్):**
రైతులతో దురుసుగా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకున్ని రైతులు చితకొట్టిన ఘటన పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి లో బుధవారం చోటుచేసుకుంది.వడ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించారు.కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వలన నానా ఇబ్బందులు పడుతున్నామని ఆరోపిస్తూ రాస్తారోకో నిర్వహించారు. అదే సమయంలో అటుగా వెళుతున్న కాంగ్రెస్ నాయకుడు కుమార్ రైతులతో దురుసుగా మాట్లాడడంతో ఆగ్రహించిన రైతులు సదరు నాయకుడికి దేహశుద్ధి చేసి బుద్దిచెప్పారు.అధికారపార్టీ నాయకున్ని చితగొట్టారు.ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం మాకు ఏం సంబంధం లేనట్టుగా ఉండడం కోస మెరుపు.

# విద్యుత్ ఘాతంతో పాడి పశువు మృతి

**మంథని మే 16 (నినాదం న్యూస్):**
విద్యుత్ ఘాతంతో పాడిపశువు మృతి చెందిన సంఘటన శుక్రవారం మంథని మండలం నాగెపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బొమ్మ శ్రీనివాస్ ఆవు ఎస్ ఎస్ 29 ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఎర్త్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. పాడి ఆవు విలువ సుమారు రూ. 70 వేలు ఉంటుందని, విద్యుత్ శాఖ వారు స్పందించి నష్టపరిహారం అందించాలని రైతు వేడుకున్నారు.



## వినియోగదారులకు

# మెరుగైన విద్యుత్ అందించడమే లక్ష్యం

- డిఈ పెద్దపల్లి తిరుపతి
- వేసవికాలం విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు



**సుల్తానాబాద్, మే 16 (నినాదం న్యూస్):**
వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించ డమే లక్ష్యమని పెద్దపల్లి డి ఈ తిరుపతి స్పష్టం చేశారు. నిరంతర విద్యుత్ సమస్యలు తలెత్తకుం డా ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు.శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల రోడ్ లో పాత ట్రాన్స్ఫార్మర్ తొలగించి, 160 కె.వి ట్రాన్స్ఫార్మర్ ను బిగించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ, అసలే వేసవికాలం ఎండలు మండుతున్న తరుణంలో మెరుగైన విద్యుత్తును, ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా చేసేందు కు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. లో వోల్టేజీ విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేందు కు ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ శ్రీనివాస్, ఏఈ సుల్తానాబాద్ ఆడిచర్ల కిషోర్,ఫోర్ మెన్ శంకరయ్య, లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ,లైన్ మెన్ లక్ష్మయ్య తో పాటు సిబ్బంది గంగరాజు, దినేష్,ఈదయ్య తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్ట మధు జన్మదిన వేడుకలు



**మంథని మే 16( నినాదం న్యూస్):**
మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు జన్మదిన వేడుకలు శుక్రవారం మంథనిలో ఘనంగా జరిగాయి. మంథని మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి - తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి మాట్లాడుతూ జన నేత పుట్ట మధు ఎమ్మెల్యే గా గెలిచిన రోజునే తన పుట్టిన రోజు జరుపుకోవడం హర్షణీయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందన్నారు. ఇప్పటికీ ఇపుడు ఎన్నికలు పెడితే పుట్ట మధు ఘన విజయం సాధించడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పుట్ట మధు జన్మదిన వేడుకలు



**మంథని మే 16 (నినాదం న్యూస్):**
మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు జన్మదిన వేడుకలు శుక్రవారం బిట్టుపల్లి మాజీ సర్పంచ్ పోగుల సదానందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన నేత పుట్ట మధు ఎమ్మెల్యే గా గెలిచిన రోజునే తన పుట్టిన రోజు జరుపుకోవడం హర్షణీయం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిందన్నారు. ఇప్పటికీ ఇపుడు ఎన్నికలు పెడితే పుట్ట మధు ఘన విజయం సాధించడం తథ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంథని సదయ్య,కాసు ధర్మరాజు,పోగుల సత్తయ్య,సిలివేరి శ్యామ్, కాసు రాజు,పోగుల మల్లయ్య,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- చిన్నారుల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం
- జడ్పీహెచ్ఎస్ లో వేసవి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**పెద్దపల్లి, మే16(నినాదం)**
జిల్లాలలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలురు, బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థ్యం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులంతా చిత్తశుద్ధితో కృషి చేస్తే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పు వస్తుందని,వేసవి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బోధనలో ఉపాధ్యాయులు అమలు చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను పట్టించుకోలేని ప్రభుత్వ యంత్రాంగం

- అకాలవర్షాలతో అన్నదాత ఆగమాగం
- నిండాముంచుతున్న రైసుమిల్లర్లు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురేష్ రెడ్డి



**పెద్దపల్లి, మే16(నినాదం న్యూస్):**
అకాలవర్షాలతో పంటలు నష్టపోయి అల్లాడుతున్న అన్నదాతను ఆదుకోవాల్సిన ప్రభుత్వం,అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు పూర్తిగా విఫలం అయ్యిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గొట్టిముక్కల సురేష్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,మండలంలోని నిమ్మనపల్లి గ్రామంలో రైతులపట్ల కాంగ్రెస్ నేత వ్యవహరించిన తీరును ఖండించారు.కాంగ్రెస్ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్య వైఖరి,అసమర్థత కారణంగా అన్నదాతలు మళ్ళీ రోడ్లపైకి వచ్చారని ఆవేదన చెందారు.కొనుగోలు సెంటర్లలో దాన్యం నింపే సంచుల కొరత, టార్పాలిన్ కవర్ల కొరత, హమాలీల కొరత,తూకం యంత్రాల కొరత తదితర సమస్యలు జిల్లా కలెక్టరు పనితీరుకు అద్దం పడుతున్నాయని విమర్శించారు. మరోవైపు రైసుమిల్లర్లు సన్నవడ్ల కొనుగోలుపై వివక్ష చూపుతున్నారని, క్వింటాలుకు రూ.20మేర కట్టింగ్ చేయడాన్ని తప్పుపట్టారు.మరోవైపు గ్రేడింగ్ పేరుతో అదనంగా డబ్బులు వసూలుచేయడం పట్ల సురేష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం తెలిపారు.

**సెంటరు..పాతదే..కానీ...! ప్రారంభం..రెండు సార్లు**
రైతుల సమస్యలపై గళమెత్తాల్సిన స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు సెటిల్మెంట్లకే పరిమితమయ్యారని సురేష్ రెడ్డి ధ్వజమెత్తారు.టీ హోటల్లు, పాన్ డబ్బాలు,గట్ల పంచాయతిలతో కాలం వెళ్ళదీస్తున్నాడని,బై రోడ్డు నిర్మాణం అనిచెప్పి ఇప్పటికి ఆ ఊసే ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు.ఒకే కొనుగోలు సెంటరును రెండుసార్లు ప్రారంభించి కొత్త చరిత్రను సృష్టించి అభాసుపాలయ్యాడని సురేష్ రెడ్డి సెటైర్లు వేశారు.అందాలపోటీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న శ్రద్ధ అన్నదాతలపై లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.కలెక్టరు స్పందించి సంబందిత అధికారులు,ప్రజాప్రతినిధులతో సమీక్ష చేపట్టి, కొనుగోలు సెంటర్లలో ఉన్న దాన్యాన్ని తూకం వేసి నగదును రైతుల ఖాతాల్లోకి జమచేయాలని సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం

- అవగాహన ర్యాలీని ప్రారంభించిన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి



**పెద్దపల్లి మే 16 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా యందు జాతీయ డెంగ్యూ నివారణ దినం ను పురస్కరించు కొని అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీని డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, పెద్దపల్లి కేంద్రంలోని జండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ జిల్లా ఆసుపత్రి నుండి అయ్యప్ప టెంపుల్ కూడలిలో మానవహారం నిర్వహించి డెంగ్యూ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.అన్నా ప్రసన్న కుమారి,జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ, ఇంకో 15 రోజులలో వర్షా కాలం ప్రారంభం కానుంది అని దోమలు పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు.దోమల ద్వారా డెంగ్యూ,ఇతర కీటక జనిత వ్యాధులు రాకుండా దోమల వృద్ధిని హరికట్టుటకు వివిధ ప్రభుత్వ శాఖలను ముఖ్యంగా మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ సిబ్బందిని, ప్రజలను భాగసామ్యం చేస్తూ వివిధ కార్యాక్రమముల ద్వారా డెంగ్యూ వ్యాధిని ఆరికట్టుటకు,దోమల నిర్మూలనకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమమును ముందుకు తీసుకేళ్తున్నామని అన్నారు.ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,గ్రామ పంచాయితి సిబ్బంది సమిష్టిగా ప్రజలు ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో డ్రైడే పాటించునట్లు చేయాలి అని అన్నారు. దోమలు గుడ్లు పెట్టకుండ ఇంటి పరిసరాలలో నీరు నిల్వకుండా చూడాలని,నీటి పాత్రలు,ట్యాంక్ లను మూసి వుంచాలి అని అన్నారు. వ్యక్తిగతంగా కూడా దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.పగిలిన డ్రమ్ములు, కొబ్బరి చిప్పలు,సీసాలు,కూలర్లలలో నీరు నిల్వ వున్న దోమలు గ్రుడ్లు పెట్టును.కావున వాటిని తొలగించాలని అన్నారు.జ్వరము వచ్చిన యెడల దగ్గరలోనున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,సబ్ సెంటర్ లలో రక్త పరీక్ష చేయించుకోవాలని ప్రజలను కోరారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వ్యక్తిని కుట్టిన దోమ ఆరోగ్య వంతమైన వ్యక్తిని కుట్టినచో ఈ వ్యాధి సోకుతుంది. కావున జ్వరం వచ్చిన వ్యక్తిని దోమలు కుట్ట కుండా జాగ్రత్త పడాలి,అందుకు దోమ తెరలు కట్టిన మంచం లో పడుకోవాలి అని ఇది డెంగ్యూ వ్యాప్తిని అరికట్టడానికి చాలా ముఖ్యం అని అన్నారు. డెంగ్యూ జ్వరం వచ్చినాక ఆసుపత్రులకు ఖర్చు పెట్టడం, వ్యాధి తగ్గుతోందా లేదా అనే వత్తిడికి గురి కావడం,కుటుంబం పై ఆర్థిక భారంకు గురికి అయ్యే బదులు కిటికీలకు దోమ తెరలు (మెష్)లను బిగించు కోవాలి అని అన్నారు. అలా దోమ కాటు నుండి రక్షణ పొందాలి, తద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా చూసు కోవాలి అని ప్రజలను కోరినారు.ఈ కార్యక్రమములో డా.బి. శ్రీరాములు,ప్రోగ్రాం అధికారి,డా.ఆర్. రాజమౌళి ప్రోగ్రాం అధికారి,డా.కె.వి. సుధాకర్ రెడ్డి,ప్రోగ్రాం అధికారి, ఎస్.వేంకటేశ్వర్లు,డిప్యూటీ డెమో,కె. రమేష్,డి.పి.ఎమ్.ఒ.టి.రాజేశం, యం.పి.హెచ్.ఇ.ఒ. పి.రవీందర్, బి. అంజయ్య,సబ్ యూనిట్ అధికారులు, సి.హెచ్. శ్రీనివాస్,ఆరోగ్య పర్యవేక్షకులు,రాఘవాపూర్ మరియు రాగినేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులు, యం.పి.హెచ్.ఎ (ఫిమేల్),(మేల్),ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.


# పుష్కరాల పేరిట ఆర్టీసీ స్పెషల్ బాదుడు

**సుల్తానాబాద్, మే 16 (నినాదం న్యూస్):**
సరస్వతి నది పుష్కరాలు కాళేశ్వరంలో గురువా రం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రయాణికులపై అదనపు చార్జీల భారము మోపింది. మామూలు రోజుల పోలిస్తే 50 శాతం ఎక్కువ వసూలు చేస్తుంది. ఇలాంటి సందర్భాల్లో ప్రజల సౌకర్యార్థం ఆదనపు బస్సులను ఏర్పాటు చేసి నడిపించాలే గాని అదనపు చా ర్జీ వసూలు చేయడంఏంటి అనిపలువురు ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. సా ధారణ రోజుల్లో కరీంనగర్ నుండి సుల్తానాబాద్ ఎక్స్ ప్రెస్ బస్సులో ప్రయాణికుడి నుంచి రూ.40 చార్జీ వసూలు చేస్తారు.సరస్వతినది పుష్కరాల ను పురస్కరించుకొని ప్రయాణికుల రద్దీ ఉందని శుక్రవారం ప్రయాణికుల నుండి కరీంనగర్ నుండి సుల్తానాబాద్ వరకు 60 రూపాయలు (అదనంగా రూ.20) వసూలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రయా ణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేశారు. అ దనపు చార్జి ఎందుకు వసూలు చేస్తున్నారంటూ స్పెషల్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు కండక్టర్లను నిలదీశారు,వాగ్వాదాలు జరిగాయి.




# నిబంధనల మేరకే ఇసుక రవాణా

**మంచిర్యాల ప్రతినిధి, మే 16(నినాదం న్యూస్):**
జిల్లాలో ఇసుక తీసేందుకు నిబంధనల మేరకు అనుమతులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ తో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో ఇసుక తీసేందుకు వచ్చిన ప్రతిపాదనలను పరిశీలించి నిబంధనలకు లోబడి అనుమతులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో అందిన దరఖాస్తులపై జిల్లా రెవెన్యూ, నీటిపారుదల, భూగర్భ జల, గ్రామీణ నీటి సరఫరా, వ్యవసాయ, మైన్స్ జియోలజీ, టి.జి.ఎం.డి.సి. శాఖల సమన్వయంతో సమగ్ర విచారణ జరిపి అనుమతి జారీ చేసేందుకు ప్రతిపాదనలు సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయండి

**-హనుమాన్ భక్తబృందం**



**సుల్తానాబాద్, మే 16 (నినాదం న్యూస్):**
హనుమాన్ శోభయాత్రను విజయవంతం చేయా లని సుల్తానాబాద్ హనుమాన్ భక్త బృందం కోరా రు.శ్రీమహావీర హనుమాన్ పెద్ద జయంతిని పుర స్కరించుకొని ఆదివారం సాయంత్రం 5 గం.లకు హనుమాన్ భక్త బృందం అధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించ బడును అని,భక్తులు అ ధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపను పొం దాలని అన్నారు. ఈ శోభయాత్ర శివాలయం నుం డి ప్రారంభమై,పురవీధుల్లో తిరుగుతూ శోభయా త్ర నిర్వహించబడునని, భక్తులు మంగళ హారతు లతో స్వాగతం పలికి, స్వామివారి దీవెనలు పొం దాలని అని అన్నారు.

# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

**-డిసిపిఓ బుర్ల మహేష్**



**ఆసిఫాబాద్, మే 16(నినాదం న్యూస్):**
బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డీసీపీవో బుర్ల మహేష్ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలం లోని రహపల్లి గ్రామంలో మైనర్ అమ్మాయికి బాల్య వివాహం జరుపుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి బంధువులు. కుటుంబ సభ్యులు. కుల పెద్దలకు బాల్య వివాహం వల్ల ఎదురయ్యే నష్టాలను. వివాహాన్ని ప్రొత్సాహించిన వారిపై కేసులు. ఇతర చట్టపరమైన సమస్యలు ఎదురవుతాయని వివరిస్తూ వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానాతో పాటు నాన్బెయిలబుల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినట్లు సమాచారం ఉంటే 1098 టోల్ ఫ్రీ నెంబర్ లేదా 112 లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ ప్రవీణ్ కుమార్. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ బాల ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వ్యాయామంతో ఆరోగ్యం



**మంచిర్యాల ప్రతినిధి, మే 16(నినాదం న్యూస్):**
ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక వ్యాయామం తప్పనిసరి అని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా జనరల్ మేనేజర్ గారి కార్యాలయంలో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు బిపి, షుగర్ పరీక్షలు చేయడం అవగాహన కల్పించడం మరియు కర పత్రాలను విడుదల చేయడమ జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని, అలాగే ఉద్యోగులు ఎవరికైనా తీవ్రమైన తలనొప్పి, అలసట, ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది గుండె కొట్టుకోవడంలో మార్పు, తల తిరగడం, నీరసం వంటి సమస్యలు ఉన్నట్లయితే తప్పనిసరిగా బీపీ, షుగర్ సంబంధిత పరీక్షలు చేసుకుని, నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 30 నిమిషాలు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, ధూమపానం మరియు మద్యపానం మానివేయడం వంటివి చేయాలని సూచించారు.డివైసీఎంఓ డాక్టర్ పి. రమేష్ బాబు మాట్లాడుతూ అధికారులకు, ఉద్యోగులకు రక్తపోటు రావడానికి గల కారణాలు అలాగే నివారణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జీఎం సత్యనారాయణ, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ శ్రీ బాజీ సైదా , అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు శ్రీ కిరణ్ కుమార్ , ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డీజీఎం (ప) శ్రీ పి అరవింద రావు తదితరులు పాల్గొన్నారు.

# మార్పులకనుగుణంగా అప్ డేట్ కావాలి

• కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ మల్కాజిగిరి,మే16,(నినాదం న్యూస్):** ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ యుగంలో విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు వేసవి సెలవులలో కూడా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నాచారం లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ టెక్నాలజి పరంగా విద్యాబోధన సామర్థ్యాలను పెంపొందించేందుకు విద్యారంగం లో వస్తున్న మార్పులకనుగుణంగా ఉపాధ్యాయులు తమని తాము ఎప్పుడు అప్ డేట్ చేసుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులు అందరు ఒకేలా నేర్చుకోలేరు, వారికి ఎలా అవసరమో ఆవిధా నాన్ని గ్రహించి విద్యనందించడమే ఉపాధ్యాయుల



గొప్పతనమన్నారు. అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఇన్ స్టాల్ చేసుకొని నేర్చుకోవాలని ఉపయోగించుకోవాలన్నారు. ఈ శిక్షణలో భాగంగా ఎన్ని పద్ధతులలో శిక్షణ ఇవ్వగలరో అన్ని పద్ధతులు తెలుసుకొని విద్యార్థులకు అవసరమైన విధంగా భోధించాలన్నారు జిపిటియాప్ వినియోగించుకొని విద్యారంగాన్ని మరింత మెరుగు పరచాలని, అందుకనుగుణంగా ఈ టెక్నాలజీ పై పట్టు సాధించాలన్నారు. టెక్నాలజీ ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలన్నారు. టెక్నాలజీ విషయంలో మనకంటే పిల్లలే ముందున్నా రన్నారు. ఈ యాప్ ద్వారా ప్యానల్ ను ఎలా ఉపయోగించాలి, కంటెంట్ ను స్పష్టంగా ఎలా తెలియజేయాలి అనే అవగాహన పెంచుకోవాల న్నారు. మన పిల్లలకు ఉత్తమ ఫలితాలు ఇవ్వడం మనందరి బాధ్యత అని కలెక్టరు అన్నారు. విద్యార్థుల్లో చదవడం, వ్రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను పెంచడానికి ప్రాధాన్యత ఇవ్వాల న్నారు. అదేవిధంగా విద్యార్థుల పఠణస్థాయి ని పెంచాలన్నారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణ తరగ తులను వినియోగించుకొని, వీటి పై మీ అనుభవాలు, ఆలోచనలు, సలహాలు, సూచనలు తప్పనిసరిగా ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కలెక్టరు కోరారు. అనంతరంఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయుల అనుభవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు మదన్ మోహన్, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మి, ఉప్పల్ తహాసీల్దారు వాణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువిలాసం.. అలరించిన జయశ్రీ నాట్యం





• రవీంద్రభారతిలో నృత్యప్రదర్శన
• హాజరైన గోరెటి వెంకన్న

**హైదరాబాద్ సిటీబ్యూరో,మే 16(నినాదం):** విష్ణువిలాస నృత్య వేదికపై చిన్నారి నైనకంటి జయశ్రీ ప్రతిభ ఆహుతులందరినీ అలరించింది. కూచిపూడి నాట్యగురువు నందిరెడ్డి మాధవరావు ఆధ్వర్యాన హైదరాబాద్ రవీంద్ర భారతిలో శుక్రవారం విష్ణువిలాసము పేరుతో నాట్యప్రదర్శన జరిగింది. ఇందులో బ్యాంకు అధికారి హరికిషన్ శర్మ,గాయత్రి దంపతుల కుమార్తె నైన కంటి జయశ్రీ పాల్గొని అద్భుత మైన ప్రతిభ కనబర్చింది. ముఖ్యాతి ధులుగా తెలంగాణ శాసనమండలి సభ్యులు,బీఆర్ఎస్ నేత గోరెటి వెంకన్న హాజరయ్యారు.

# హిందూ ఏక్తా యాత్ర సంచలనం కాబోతోంది

• యావత్ తెలంగాణకు స్ఫూర్తిగా నిలిచేలా కరీంనగర్‌లో 'ఏక్తా యాత్ర' సక్సెస్ చేస్తాం
• కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, మే16(నినాదంన్యూస్) :** కరీంనగర్ లో ఈనెల 22న నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర తెలంగాణలో ఓ సంచలనం కాబోతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. హిందువుల సంఘటిత శక్తి చాటేలా దేశద్రోహుల వెన్నులో వణుకు పుట్టేలా సంతూష్టీకరణ పేరుతో ఒక వర్గం ఓట్ల కోసం హిందువుల మధ్య విబేధాలు స్రుష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే నాయకుల చెంప చెళ్ళుమనేలా హిందూ ఏక్తా యాత్ర ను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహిస్తామన్నారు. హిందూ ఏక్తా యాత్ర రాజకీయ కార్యక్రమం కానేకాదు. ఇది ఒక పార్టీకి సంబంధించినది కాదు. హిందూ శక్తిని ప్రదర్శించే యాత్ర మాత్రమే. బొట్టు పెట్టుకునే ప్రతి ఒక్కరిదీ"అని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రాలదాకా, మున్సిపాలిటీ నుండి కార్పొరేషన్ దాకా గడప గడప నుండి హిందువులంతా యాత్రకు తరలిరావాలని పిలుపునిచ్చారు. బీజేపీ నాయకులంతా ఇంటింటికీ వెళ్లి ఈనెల 22న కరీంనగర్ లో నిర్వహించబోయే 'హిందూ ఏక్తా యాత్ర'కు తరలిరావాలంటూ ఆహ్వానించాలని కోరారు.కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో ఈరోజు సాయంత్రం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని బీజేపీ మండలాల అధ్యక్షులు, ఇంఛార్జీలు, ముఖ్య నాయకులు, మహిళా మోర్చా నాయకులతో 'హిందూ ఏక్తా యాత్ర' సన్నాహక సమావేశం నిర్వహించారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, చెన్నమనేని వికాస్ రావు, గుగ్గిళ్ల రమేశ్, ఓదేలు, వాసాల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే తెలంగాణ ఉద్యమంతో ప్రత్యేక రాష్ట్రం సిద్దించింది. ఇక మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ తో రాజకీయాలు నడవవు. ఇప్పుడు జాతీయవాదులను, హిందువులందరినీ ఏకం చేయాల్సిన అవసరం వచ్చింది. పెహెల్ గాం ఘటనతో ఏం జరిగిందో అందరం చూసినం. ప్రతి ఒక్క హిందువు ఆ ఘటనను చూసి రగలిపోయారు. ఉగ్రవాదులతోపాటు పాకిస్తాన్ అంతు చూడాలని కోరుకున్నారు. ఆ తరువాత ఏం జరిగిందో మీ అందరికీ తెలుసు. ఇప్పుడు హిందువులందరినీ ఏకం



చేయాల్సిన అవసరం ఏర్పడింది.వరంగల్ లో పుజారిని హత్య చేస్తే హిందువులందరినీ ఏకం చేయడం ద్వారా ఆ తరువాత జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఏకంగా 14 కార్పొరేటర్ స్థానాలను కైవసం చేసుకున్నాం. కరీంనగర్ లోనూ సత్తా చాటాం. మీ అందరికీ ఈ యాత్ర పేరుతో ప్రతి ఒక్కరినీ కలుసుకునే అవకాశం వచ్చింది. మీ నాయకత్వాన్ని ప్రూవ్ చేసుకునే సమయం వచ్చింది.ఇకపై కరీంనగర్ లో ఏ ఒక్క గల్లీ చూసినా కాషాయ జెండాలే కన్పించాలన్నారు.

## సైదాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్



**సైదాపూర్ మే 16 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరమ్మతు పనులను పరిశీలించారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత పెయింటింగ్ వేయించాలని అన్నాను. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటాలని, పచ్చదనం కనిపించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఇక్కడి ఓపి రికార్డును తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల ఆధార్, ఫోన్ నెంబర్ సేకరించి ఆయుష్మాన్ భారత్‌లో రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని అన్నారు. మహిళలకు మల్టీ విటమిన్ టాబ్లెట్లు, క్యాల్షియం ఐరన్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షల బోర్డును కేంద్రంలో ప్రదర్శించాలని సూచించారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ కృష్ణారావు ఉన్నారు.

NINADAM CINEMA

# హరిహరవీరమల్లు.. జూన్ 12న విడుదల




పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ చిత్రం హరి హర వీరమల్లు. ఈ సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఎట్టకేలకు శుభవార్త అందింది. అన్ని అడ్డంకులను దాటుకొని జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతుంది. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకు సంబంధించిన మొత్తం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో విడుదల అవుతుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పెద్దెత్తున విడుదల కానుంది. అమెజాన్ ప్రైమ్ దీని డిజిటల్ రైట్స్‌ను భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ హరి హర వీరమల్లు సినిమా గత కొన్నేళ్లుగా ఆలస్యమవుతూ వచ్చింది. హీరో పవన్ కళ్యాణ్ రాజకీయాల కారణంగా ఈ సినిమా షూటింగ్ నిరవధికంగా ఆగిపోవడంతో ఆలశ్యం అయ్యింది. కానీ ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ లో పాల్గొని పూర్తి చేశారు. మే 6, 2025న సినిమా చిత్రీకరణ ముగిసినట్లు- నిర్మాతలు ప్రకటించారు. గతంలో ఈ సినిమా మార్చి 28, మే 9 తేదీలలో విడుదల అవుతుందని పలు వార్తలు వచ్చినా.. పలు కారణాల వల్ల వాయిదా పడింది.

# రామాయణంలో మండోదరిగా కాజల్



టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వాల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటుకున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణిగా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నం చేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు.

# అమెజాన్ ప్రైమ్‌లో అర్జున్ సన్నాఫ్ వైజయంతి




నటులు కల్యాణ్ రామ్, విజయశాంతి కలిసి నటించిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ సినిమా ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదలైంది. తల్లి కొడుకుల అనుబంధం, యాక్షన్ ప్రధానంగా సాగిన ఈ సినిమాకు థియేటర్లలో మిశ్రమ స్పందన లభించింది. అయితే ఈ సినిమా ఇటీవల రెంటల్ విధానంలో ప్రముఖ ఓటీటీ- వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి వచ్చిన విషయం తెలిసిందే. రెంటల్ రావడంతో సినిమా చూద్దం అనుకున్న ప్రేక్షకులకు నిరాశ ఎదురైంది. అయితే తాజాగా ఈ సినిమాను రెంటల్ నుంచి తొలగించి ఫ్రీగా అందుబాటులోకి తీసుకోచ్చారు. ప్రైమ్ చందదారులు ఈ సినిమాను ఉచితంగా చూడవచ్చు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. వైజయంతి (విజయశాంతి) అనే నిజాయితీగల ఐపీఎస్ అధికారి చుట్టూ తిరుగుతుంది. ఆమెకు అర్జున్ (కళ్యాణ్ రామ్) అనే ఒకే ఒక్క కొడుకు ఉంటాడు. అర్జున్‌ను ఎలాగైనా ఐపీఎస్ అధికారిగా చూడాలనేది వైజయంతి కల. దాని కోసం ఆమె అతన్ని ఐపీఎస్ చదివించి శిక్షణ కోసం ఢిల్లీకి పంపుతుంది. ఏడాది శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాల్సిన అర్జున్, వెళ్లిన ఐదో రోజే తిరిగి వస్తాడు. అందుకు కారణం అతని తండ్రి మరణం. నావికాదళ అధికారి అయిన అతని తండ్రి సముద్రంలో జరిగిన ప్రమాదంలో మరణించాడని పోలీసులు చెబుతారు. అయితే నిజానికి అర్జున్ తండ్రి మరణానికి కారణం ప్రమాదం కాదు, అది ఒక హత్య. ఆ విషయం తెలుసుకున్న అర్జున్, తన తండ్రిని చంపిన వారిపై పగ తీర్చుకోవాలనుకుంటాడు. కానీ వైజయంతి అతన్ని వారించి, చట్ట ప్రకారం దోషులకు శిక్ష పడేలా చూస్తానని చెబుతుంది. అంతేకాకుండా, అర్జున్‌ను ఐపీఎస్ పూర్తి చేయమని చెప్పి మళ్లీ శిక్షణకు పంపిస్తుంది. ఒక సంవత్సరం తర్వాత అర్జున్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి వస్తాడు.

# ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2

### 20న టీఈజర్ విడుదలకు సన్నాహాలు




:బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్ కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం.

## సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఎలెవన్ మూవీ




నవీన్ చంద్ర హీరోగా నటించిన 'ఎలెవన్' చిత్రం విడుదలకు ముందే ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. విడుదలైన ప్రచార చిత్రాలు కూడా ఆసక్తికరంగా ఉండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. తాజాగా, చిత్ర యూనిట్ నిన్న మీడియా కోసం ప్రత్యేకంగా షోను ఏర్పాటు- చేసింది. సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాగా ఇది తెరకెక్కింది. విశాఖపట్నంలో వరుస హత్యలు సంచలనం సృష్టిస్తాయి. బాధితులను గుర్తించలేని స్థితిలో పోలీసులు తలలు పట్టుకుంటారు. ఈ కేసును డీల్ చేస్తున్న పోలీస్ ఆఫీసర్ శశాంక్‌కు ప్రమాదం జరగడంతో, ఏసీపీ అరవింద్ (నవీన్ చంద్ర) రంగంలోకి దిగుతాడు. అరవింద్ రంగంలోకి దిగిన కూడా హత్యలు ఆగవు. హంతకుడితో పాటు హత్యకు గురైన వారి ఆనవాళ్లు కూడా దొరకవు. సవాలుగా మారిన ఈ కేసులో చివరకు ఓ చిన్న ఆధారం లభిస్తుంది. అయితే ఈ క్లూతో నేరస్థుడిని అరవింద్ ఎలా పట్టుకున్నాడు. నేరస్థుడికి ఎవరు సహాయం చేశారు? అసలు ఆ సైకో ఎందుకు హత్యలు చేస్తున్నాడన్నదే అసలు కథ. సినిమా ప్రారంభంలో ఇది ఒక సాధారణమైన ఇన్వెస్టిగేటివ్ డ్రామా అనిపించినా, ఇంటర్వెల్ తర్వాత కథ ఊహించని మలుపు తిరుగుతుంది. ఫస్ట్ హాఫ్‌లో మనం ఊహించిన విధంగానే కథ సాగుతుంది. అయితే, సెకండ్ హాఫ్‌లో దర్శకుడు ఊహకు అందని ట్విస్ట్‌లతో ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాడు. ఇది కొత్త కథ కానప్పటికీ, తెలివైన కథనంతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం అభినందనీయం. రివెంజ్ స్టోరీలు చాలా చూసినప్పటికీ, ఇందులో చూపించిన అంశం లాజికల్‌గా ఉండటం విశేషం. ఒక పోలీస్ ఆఫీసర్ ఆరు హత్యల మిస్టరీని ఛేదించే క్రమంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనూహ్యమైన ట్విస్ట్‌లు ప్రేక్షకులను అలరిస్తాయి. అయితే, సినిమాలో మరికొంత మంది తెలిసిన నటీనటులు ఉంటే సినిమా మరింత మెరుగ్గా ఉండేదని చెప్పవచ్చు. నవీన్ చంద్ర పోలీస్ ఆఫీసర్ పాత్రలో అద్భుతంగా నటించాడు. ముఖ్యంగా కొన్ని ఎక్స్‌ప్రెషన్స్‌తో అతను ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటాడు. నటి తన పరిధి మేరకు బాగానే నటించింది.

s Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741